సాహితీ (graphic)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-8-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 194 పేజీలు : 10+4 వెల : 8.00


**మణిపూర్‌లో ఇంటర్నెట్‌ను పునరుద్ధరించండి: హైకోర్టు**

**పాక్ ఆపద్ధర్మ ప్రధానిగా అన్వర్ ఉల్‌హక్ కాకర్** 5లో



# అవినీతిపై ఉక్కు పాదం

## డిజిటల్ సాంకేతికతతో శక్తిమంతమైన వ్యవస్థ

### జి20 దేశాల ఉమ్మడి కార్యాచరణ

### మంత్రుల స్థాయి సమావేశంలో వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** అవినీతినిఉక్కుపాదంతో అణిచివేసేందుకు భారత ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అవినీతిని ఎట్టిపరిస్థితుల్లోను దేశంలో ఉపేక్షించేదిలేదని ప్రధానిమోడీపేర్కొన్నారు. జి20 అవినీతి వ్యతిరేక మంత్రుల సమావేశంలో ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. కోల్‌కత్తాలోజరిగిన ఈసమావేశంలో భారత్ అవినీతిని అణిచివేసేందుకు శక్తివంతమైన విధానాలు అవలంభిస్తుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ఇగవర్నెన్స్ వంటి వాటి అమలుద్వారా పారదర్శకమైన బాధ్యతాయుతవమైన వాతావరణాన్ని కల్పించామని అన్నారు. ఈసందర్భంగా ఠాగూర్ ప్రవచనాలను ఆయన ప్రస్తావించారు. దురాశపట్ల అప్రమత్తంగా ఉండాలని, నిజాలు రాట్టుకోవాలని భావిస్తే ముందు దురాశ అడ్డుకట్టవేస్తుందనిఅన్నారు. భారత్‌లోని వేదాల్లో ప్రస్తావించిన ఉనిషత్‌లను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. అవినీతిపెచ్చుమీరడం వల్ల నిరుపేదలే ఎక్కువ భారం మోస్తున్నారని, నిరుపేద సామాన్య మధ్యతరగతి వర్గాలకే ఈ అవినీతి బెడద ఎక్కువ ఉందన్నారు. వనరుల వినియోగం, మార్కెట్లలోప్రమేయం వంటివాటిలో పేరుకున్న అవినీతి సేవల్లోను పునాదులు వేసుకుందని, అందువల్ల ప్రజల జీవనశైలిని కూడా దెబ్బతీస్తోందని అన్నారు. అర్థశాస్త్రంలో కౌటిల్యులడు చెప్పిన అంవాలను మోడీప్రస్తావించారు. ఏదేశంలో అయినా తన ప్రభుత్వ వనరులను ప్రజల సంక్షేమం కోసమే ఎక్కువ వినియోగించాల్సి ఉంటుందని, ఈసందర్భంగా లక్ష్యాలసాధనకు ముందు అవినీతిని అరిక ట్టాలని సూచించారు. తనప్రజల సంక్షేమంకోసం ప్రభుత్వాల గురుతర బాధ్యత ≫2

# గ్రూప్-2 పరీక్ష నవంబరుకు వాయిదా

## టిఎస్‌పిఎస్సి కీలక నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు12:** గ్రూప్-2 పరీక్ష అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. గ్రూప్-2 పరీక్షను వాయిద వేయాలనే అభ్యర్థుల విజ్ఞప్తిపై ఎట్టకేలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్లచంద్రశేఖరరావు స్పందించారు. తెలంగాణ ప్రభుత్వం గ్రూప్- 2 పరీక్షను నవంబర్‌కు రీషెడ్యూల్ చేసింది. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు టిఎస్‌పీఎస్సీ చైర్మన్, కార్యదర్శితో ≫2

# రూపాయి జమచేస్తే రెండిస్తాం

## నేతన్నలకు ప్రభుత్వం చేయూత

### చేనేత 'మిత్ర' ద్వారా 50% సబ్సిడి

### బీమా, హెల్త్ కార్డులు వర్తింపు

### ఐటి, పురపాలక మంత్రి కెటిఆర్



శనివారం భూధాన్‌పోచంపల్లి సభలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

**భూధాన్‌పోచంపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని నేతన్నలకు ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించి భరోసానిచ్చింది ముఖ్యమంత్రి కేసిఆర్ అని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శనివారం భూధాన్‌పోచంపల్లిలో నేతన్న విగ్రహం ఆవిష్కరణ, పోచంపల్లి హ్యాండ్లూమ్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అదేవిధంగా వెజిటెబుల్ మార్కెట్, ధోభిఘాట్, సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన చేనేత వారోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ .. నరాలను పాలుగుగా చేసి, రక్తాన్ని రంగుగా మార్చి, గుండెల్ని కండెలుగా చేసి, చెమట చుక్కలను చీరలుగా మార్చి మనకు నాగరికతను అందించిన ఘనత నేతన్న అని ఉద్ఘాటించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ దుబ్బాకలో బస చేసినప్పుడు నేతన్నల కష్టం చూసి గుర్తుంచుకుని భారతదేశంలో ఎక్కడలేని అద్భుతమైన పథకాలు రూపొందించి అమలు పరుస్తున్నారని అన్నారు. నేతన్నలకు చేనేత మిత్ర ద్వారా 50 శాతం సబ్సీడీపై నూలు రసాయనాలు అందించి ఆర్థిక పరిపుష్టి సాధనకు చేనేత మిత్ర తీసుకొచ్చారని, నేతన్నకు చేయూత ద్వారా మీరు ఒక రూపాయి జమ చేస్తే ప్రభుత్వం రెండు రూపాయలు అందించి అభివృద్ధికి సహకారం అందుస్తుందని అన్నారు. అందేవిధంగా నేతన్నకు చేయూత, నేతన్న భీమా పొందడానికి నేతన్నకు గుర్తింపు కార్డులు, హెల్త్‌కార్డులు అందించనున్నామని, నేతన్న భీమా ద్వారా నేతన్న అనుకోని పరిస్థితిలో చనిపోతే వెంటనే తక్షణ సహాయం కింద రూ.5వేల నుండి రూ.25వేలకు పెంచడం జరిగిందని తెలియజేశారు. నేతన్న సంక్షేమం కోసం చేస్తున్న పథకాలు అమలుకు పరిశీలన సమయంలో శాసనమండలి సభ్యులు ఎల్.రమణ సూచనలతో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరిగే క్రమంలో స్థానిక శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి పోచంపల్లిలో హ్యాండ్లూమ్ మార్కెట్ ఉందని, ప్రభుత్వం కొనుగోలు చేసి స్థానికులకు ఉపాధి కల్పించాలని కోరిన వెంటనే అధికారుల పరిశీలన అనంతరం కొనుగోలుచేసి ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. ఈ మార్కెట్ ద్వారా పోచంపల్లి మండలంలో ప్రతి చేనేత కుటుంబానికి నెలనెల ఆదాయంఅందేలా హ్యాండ్లూమ్‌మార్కెట్‌ను రూపొందించుకుందామని ≫2



# 'ఢిల్లీ' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

## మరో రెండు బిల్లులను ఆమోదించిన ముర్ము

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** అత్యంత వివాదాస్పదమైన 'ఢిల్లీ సర్వీసుల బిల్లు' (జాతీయ రాజధాని ప్రాంత సవరణ బిల్లు- 2023) ఇక చట్టంగా మారింది. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన ఈ బిల్లుపై ఇప్పుడు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కూడా ఆమోదముద్ర వేశారు. దీంతో ఇక ఢిల్లీసర్వీసుల చట్టంగా అమల్లోకి వచ్చింది. దేశ రాజధాని ఢిల్లీలో ఐఎఎస్‌ఐ సహా ప్రభుత్వాధికారుల బదిలీలు, నియామకాలపై ఢిల్లీ ప్రభుత్వానికే నియంత్రణ ఉంటుందని ఈ యేడాది మే నెలలో సుప్రీంకోర్టు కీలక తీర్పు ≫2

# తిరగబడదాం.. తరిమికొడదాం..

### కెసిఆర్ అవినీతిపై చార్జిషీటు విడుదల చేస్తాం
### గద్దర్ పేరుతో నంది అవార్డులు, ట్యాంక్‌బండ్‌పై విగ్రహం ఏర్పాటు
### నేను ఉద్యమం చేసే సమయంలో కెటిఆర్ అమెరికాలో ఉన్నాడు: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



హైదరాబాద్‌లో శనివారం ప్రచారసభలో పోస్టర్ విడుదల చేస్తున్న రేవంత్

**హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** తెలంగాణకు బిఆర్ఎస్ అన్యాయం చేసింది తెలంగాణ ద్రోహి కెసిఆర్ నియంతను మించి ప్రజల మీద దాడులు చేస్తున్నారని తిరుగబడుదాం... తరిమి కొడుదాం.. అనే నినాదంతో ప్రజలు ఉద్యమించాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బోయినిపెల్లిలోని గాంధీ ఐడియాలోజి సెంటర్ వద్ద జరిగిన ప్రచారసభలో ఆయన మాట్లాడుతూ ఎపిలో కాంగ్రెస్ చనిపోయినా సోనియా గాంధీ తెలంగాణను ఇచ్చిందని గుర్తుచేశారు. రాజకీయ ప్రయోజనాలు ఏనాడు సోనియాగాంధీ చూడలేదని ప్రజాప్రయోజనాలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని రేవంత్ అన్నారు. ఉద్యోగి, నిరుద్యోగ యువకులకు ఆశలను కలిపించి అధికారంలోకి వచ్చారని ఆయన అన్నారు.తెలంగాణనష్టపోవడానికి కెసిఆర్ మొదటి ముద్దాయని అన్నారు. కెసిఆర్‌పై చార్జీషీటు వేస్తామని ఆయన హెచ్చరించారు.తెలంగాణవాదంకు కెసిఆర్‌కు ఏమాత్రం సంబంధం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ మోసం చేసిందన్నా, తెలుగుదేశం మోసం చేసిందన్నా అందులో కెసిఆర్ కూడా ఉంటారన్నారు. సోనియాగాంధీ సభలో డిక్లరేషన్ ప్రకటిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 17నుంచి మేం ఏం చేస్తామో తెలుపుతామని ఆయన ప్రకటించారు.మంత్రి కెటిఆర్‌పై రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వాడికి వ్యాదులకు తేడా తెలియదని ఎద్దేవా చేశారు. తాను ఉద్యమం చేసే సమయంలో కెటిఆర్ అమెరికాలో వున్నారని అన్నారు. తెలంగాణకు ద్రోహం చేస్తే ఉరితీయడం, పిండం పెట్టడం తెలంగాణ సంస్కృతి అని ఆయన అన్నారు. తెలంగాణ పదమే ఇష్టంలేక పార్టీపేరు మార్చుకున్న కెసిఆర్‌కు తెలంగాణకు ఏం సంబంధమన్నారు. కెసిఆర్ నరేంద్రమోదీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళుతామని చెప్పారు. కిషన్‌రెడ్డి రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు అయ్యాక పార్టీ పరిస్థితి ఏంటో బండి సంజయ్‌ని అడిగితే బాగాచెబుతారు. జహీరాబాద్ పార్లమెంట్ సభలో ఖర్గేపాల్గొంటారని ఆయనతెలిపారు. పొత్తుల అంశం ఎన్నికల సమయంలో చర్చిస్తామని జాతీయ పార్టీలతోనే పొత్తఉలు వుంటాయని ఆయన తెలిపారు.జాతీయస్థాయిలో చర్చలు సాగుతాయని ఆయన చెప్పారు. గదదర్‌పేరుతో కవులకు కళాకారులకు నంది అవార్డులు ఇస్తామని ఆయన తెలిపారు. గద్దర్ పేరుచిరస్థాయిలో నిలిచేలా ట్యాంక్ బండిపై గద్దర్ విగ్రహం పెడుతామని ఆయన తెలిపారు. ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావ్‌ఠాక్రే మాట్లాడుతూ తెలంగాణలో ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా కెసిఆర్ పనిచేస్తున్నారని ఆయన అన్నారు. కర్నాటక హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినవిధంగా తెలంగాణలో అధికారంలోకి వస్తామని ఆయన తెలిపారు. కెసిఆర్ కుటుంబం తెలంగాణను లూటీ చేసిందని ఆరోపించారు. సిఎల్‌సి నేత భట్టీవిక్రమార్క ≫2




శనివారం హైదరాబాద్‌లోని స్వగృహం వద్ద మౌనదీక్ష చేస్తున్న ప్రొ.కోదండరామ్ తదితరులు

# కోదండరామ్ గృహనిర్బంధం

## ఇంటి ఆవరణలోనే మౌన దీక్ష

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 12 ప్రభాతవార్త:** ప్రభుత్వం పట్టింపులకు పోయి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని టీజేఎస్ అధ్యక్షులు ప్రొ.కొదండరాం ఆరోపించారు. ఒకే సారి వివిధ పోటీ పరీక్షలు ఉన్న నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం డిమాండ్ చేశారు.తార్నాకలోని ప్రొ.కోదండరాం ఆయన తన నివాసంలో గ్రూప్ 2 అభ్యర్థులకు మద్దతుగా నిరసన దీక్ష చేపట్టారు. దీంతో అప్రమత్తమైన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు ఆయనను ముందుగానే గృహనిర్భందం చేయడంతో ఆయన ఇంటి ఆవరణంలోనే మౌన దీక్షకు కూర్చున్నారు. ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం మాట్లాడుతూ గ్రూప్ 2 అభ్యర్థులను గందరగోళానికి గురిచేసేలా ప్రభుత్వం పరీక్షలను నిర్వహించేందుకు సిద్ధం అవ్వడం సరైన నిర్ణయం కాదన్నారు. ఇప్పటికే పేపర్ లీకేజీలతో అ యోమయంలో ఉన్న వారిని మరింత ఒత్తిడికి గురిచేసేలా వరుసగా పరీక్షలు నిర్వహిస్తే వారి జీవితాలు నాశనం అవుతాయని ఆరోపించారు. అభ్యర్థులకు ప్రిపరేషన్ వ్యవది ఇస్తామని హామి ఇచ్చిన సీఎం కేసీఆర్ తన హామిని నిలబెట్టుకోవాలన్నారు. స్వయం ప్రతిపత్తిగల టీఎస్‌పీఎస్సీ ప్రభుత్వానికి తొత్తులుగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకొని పరీక్షా తేదిని మూడు ≫2



వాయునాడులో శనివారం వరద బాధితులకు పక్కా ఇళ్ల తాళాలను అందజేస్తున్న రాహుల్ గాంధీ

# రాహుల్ వచ్చేనెల ఐరోపా పర్యటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** కాంగ్రెస్ నాయకుడు, ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ యూరోపియన్ దేశాల్లో పర్యటించనున్నారు. వచ్చేనెల ఏడునుంచి 11వ తేదీవరకూ రాహుల్ యూరోపియన్ పర్యటన ఉంది. యూరోపియన్ దేశాల కూటమి పార్లమెంటుసభ్యులతో ఆయనబ్రస్సెల్స్‌లో సమావేశం అవుతారు. ఫ్రాన్స్, బెల్జియంలలో భారతీయ మూలాలున్న వారినికలుస్తారు. ≫2

# గెలుపు వ్యూహాలపై కాంగ్రెస్ కసరత్తు





## ప్రియాంక, శివకుమార్‌కు తెలంగాణ ఎన్నికల వ్యూహ బాధ్యతలు

### 3 రోజులుగా బెంగళూరులో సమాలోచనలు

**హైదరాబాద్, ఆగస్టు12,ప్రభాతవార్త:** కర్నాటకలో ఘన విజయం సాధించిన స్పూర్తితో తెలంగాణలో పాగావేయాలనే ఆకాంక్షతో కాంగ్రెస్ ముందుకెళ్ళుతుంది.తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో మూడొంతుల సీట్లు సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు సిద్దం చేసుకుంటుంది. పార్టీ అనుబంధ విభాగాలను సైతం పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి ఆయా విభాగాలను సమాయత్తం చేస్తోంది తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారపీఠంవైపు నడిపించే వ్యూహకర్తలుగా ప్రియాంకను, కర్నాటక ఉపముఖ్యమంత్రి డిశివకుమార్‌లను నియమించారు. కాంగ్రెస్ అధిష్ఠానం తరుపున ప్రియాంకగాంధీ, శివకుమార్‌లు రాష్ట్రానికి సంబంధించిన ≫2

# 19,20 తేదీల్లో సిఎం కెసిఆర్ జిల్లాల పర్యటన 2లో

### మెదక్, సూర్యాపేట జిల్లాల్లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

# బిఆర్ఎస్ మళ్లీ వస్తే అరాచకమే

## అర్హులందరికీ డబుల్ బెడ్ ఇళ్లు ఇవ్వాలి

### పేదల ఇళ్ల కోసమే బిజెపి మహాధర్నా: కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 12, ప్రభాతవార్త:** పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వకుండా కల్వకుంట్ల కుటుంబం దగా చేస్తోందని, అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పేద ప్రజల ఇండ్ల కోసం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బీజేపీ మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేసించి ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు క్యాంపు ఆఫీసులు కట్టటానికి డబ్బులు ఉన్నాయి కానీ పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టడానికి డబ్బులు లేవని, ప్రజల డబ్బులతోనే కేసీఆర్ ఫాం హౌస్‌లు కడుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో రజాకార్ల వారసత్వంతో స్నేహం చేసే ప్రభుత్వం, నిజాం ఆలోచనలతో నడిచే ప్రభుత్వం ఉందని, ఇటువంటి పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫాం హౌస్‌లో, ప్రగతి భవన్‌నో నిద్రపోతున్న కేసీఆర్ ప్రభుత్వం వరదలు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా లేవటం లేదని ఎద్దేవా చేశారు. బై ఎలక్షన్స్‌లో ఈటెల ఓడించటం కోసమే దళితబందు పథకం తెచ్చారు తప్ప దళితులపై ప్రేమ కాదని ఆరోపించారు. నిరుద్యోగ భృతి పేరుతో విద్యార్థులను దగా చేస్తున్నారని, పొదుపు సంఘాల ఉసురు పోసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్ డీజిల్‌పై టాక్స్ తగ్గించని ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. రానున్న రోజుల్లో డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం పోరాటం ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పేదల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని, అందులో భాగంగా ఈనెల 16, 17 తేదీలలో బస్తీలసమస్యలపై బస్తీలబాటకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ≫2



శనివారం హైదరాబాద్‌లో బిజెపి మహాధర్నాలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



మధ్యప్రదేశ్‌లోని సాగర్‌లో శనివారం సంత్ రవిదాస్ జీ మెమోరియల్‌కు శంకుస్థాపన సందర్భంగా ఆయన విగ్రహానికి అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

# అవినీతిపై ఉక్కు పాదం

≫ అవినీతిని అరికట్టడ మేనని అన్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టుల్లో ఉన్న లీకేజిలను సమూలంగా అరికట్టామని భారత్‌లోని మిల్లియన్లకొద్దీజనాభా నేరుగా వారి బ్యాంకు ఖాతాలకే జమ అవుతుండటంతో లబ్ధిపొందుతున్నారన్నారు. 360 బిలియన్ డాలర్లు ఇప్పటివరకూ పంపిణీచేసామని, 33 బిలియన్ డాలర్లను ఆదాచేసామని చెప్పారు. మా ప్రభుత్వంలోని ఈమార్కెట్‌ప్లేస్, జిఇఎం పోర్టల్ వంటివి ప్రభుత్వ కొనుగోళ్లలో పారదర్శకతను పెంచాయన్నారు.
2018లో ఆర్థికనేరగాళ్లకోసం ప్రత్యేక చట్టంతెచ్చామని, ఈదిశగా ప్రభుత్వం ఈ నిందితులనుంచి ఇప్పటివరకూ 1.8 బిలియన్ డాలర్లు రికవరీచేసిందని అన్నారు. నేరస్తుల ఆస్తులను అటాచ్‌చేసేందుకు అవినీతిని నిరోధకశాఖ, ఈడిశాఖలు, మనీలాండరింగ్ నిరోధక చట్టాన్ని ప్రయోగిస్తుండటంతో ఎంతో మేలుజరుగుతోందన్నారు. 2014నుంచి ఇప్పటివరకూ 12 బిలియన్ డాలర్లమేర ఆస్తులు జప్తుచేయగలిగామని మోడీ పేర్కొన్నారు.

## తిరగబడదాం.. తరిమికొడదాం..

≫ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో కెసిఆర్ అవినీతిపై ప్రజాకోర్టు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తిరుగబడుదాం తరిమి కొడుదాం అనే నిదనాదంతో శాసనసభ ఎన్నికల్లో కార్యకర్తలను ఉత్తేజపరచాలని ఆయన కోరారు. 12వేల గ్రామాలో 3000డివిజన్లలో ప్రచార కార్యక్రమాలు చేపడుతుందని బట్టి తెలిపారు.
మధుయాష్కీ, ఐటిసెల్ నాయకులు మదన్‌మోహన్‌రావు కంచెఐలయ్య,ఎంఎల్‌ఏ సీతక్క, కాంగ్రెస్ నాయకులు సంపత్‌కుమార్, వంశీచందరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్,పొన్నం ప్రభాకర్, షబ్బీర్ అలీ, అంజన్‌కుమార్ యాదవ్,మల్లురవి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ప్రజాకోర్టు జడ్జీగా ప్రొ. కంచెఐలయ్య**

ప్రభుత్వం ప్రజావ్యతిరేక విదానాలపై టిపిసిసి కార్యచరణ ప్రకటించేందుకు వినూత్న కార్యక్రమానికి కాంగ్రెస్ చేపట్టింది. బోయినపల్లిలో కాంగ్రెస్ ప్రజాకోర్టును నిర్వహించింది. ప్రొఫేసర్ కంచెఐలయ్య ఈ కార్యక్రమానికి జడ్జీగా వ్యవహరించారు.బిఆర్ఎస్ వైఫల్యాలను విచారించారు.

# రూపాయి జమచేస్తే రెండిస్తాం

≫ అన్నారు. నేతన్నలకు అధునాతనమైన మగ్గాలు ఇవ్వడానికి రూ.40వేల కోట్లు అందించడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తే .. రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రైవేటు సంస్థలను ప్రభుత్వంలోకి తీసుకుని ప్రైవేటు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మారుస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ మాట ఇచ్చిండంటే తప్పేది లేదని అన్నారు. రైతు రుణ మాఫీపై కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తే రుణమాఫీ చేసి వారి నోరు మూపించారని అన్నారు. అందరూ బాగుండాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి కేసిఆర్ కష్టసాధ్యంకాని అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి సబ్బండ వర్గాల అబివృద్ధికి బాటలు వేసిన నాయకుడు కేసిఆర్ అని కొనియాడారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ఏది అడిగితే అది ఇస్తామని, ప్రజలందరూ ప్రతిపక్షాలు చెపుతున్న కాకమ్మ కథలు నమ్మవద్దని, మీరు మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని, పైళ్ళ శేఖర్‌రెడ్డి ఎప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం తపిస్తాడని, మళ్ళీ భారీ మెజార్టీతో పైళ్ళ శేఖర్‌రెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.
ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధే కాకుండా మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, రాజ్యసబ సభ్యులు బడుగు లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు గాధరి కిషోర్, సైదిరెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, రవీంద్రకుమార్, టెక్స్‌టైల్స్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ సెక్రటరి హరినాథ్, డైరెక్టర్ హర్మిణి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, చేనేత విగ్రహ దాత సీతారాములు తడక రమేష్, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ వస్తే అరాచకమే

≫18వ తేదీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలనే డిమాండ్‌తో మండల కేంద్రాలలో ధర్నాలు, 23, 24 తేదీలలో జిల్లా కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలు, వచ్చే నెల 4 వ తేదీ కేసీఆర్ కండ్లు తెరిపించే విధంగా భారీ ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఇండ్లు ఇస్తారా గద్దె దిగుతారా అని బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించాలని అన్నారు. పేదలకు నాలుగు నెలల్లో ఇండ్లు కట్టిస్తే కేంద్రం వాటాను తీసుకువచ్చే బాధ్యత నాదని స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు రావాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని, పేద ప్రజలంతా బీజేపీతో కలసి రావాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి, బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పేరుతో కేసీఆర్ పేదల నోట్లో మట్టి కొట్టారంటూ ధ్వజమెత్తారు. అధికారంలోకి రాగానే ధర్నాచౌక్‌ను ఎత్తివేసిన చరిత్ర కేసీఆర్‌దని, ధర్నాచౌక్ కేసీఆర్ సొంత జాగీరు కాదని హెచ్చరించారు. తొమ్మిదేండ్ల కాలంలో 20 లక్షల బడ్జెట్ పెట్టిన తెలంగాణ ప్రభుత్వం పేదల డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కోసం మాత్రం కేవలం 600 కోట్లు మాత్రమే కేటాయించారని, అదికూడా గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో మత్రమే డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టారని గుర్తుచేశారు. డబుల్ బెడ్‌రూం కోసం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న హడ్కో 9 వేల కోట్లు అప్పు ఇచ్చిందని, రూరల్ అర్బన్ మిషన్ కింద 1311 కోట్లు కేంద్రం ఇచ్చిందని తెలిపారు. 600 కోట్లతో మొదలు పెట్టిన సచివాలయంకు 1600 ఖర్చు చేశారు, 60 కోట్లతో మొదలు పెట్టిన ప్రగతి భవన్ 150 కోట్లతో పూర్తి అయిందని, పేదల ఇండ్లకు మాత్రం 2014లో 5 లక్షలు ఇస్తామని చెప్పి 2023 లో మూడు లక్షలు ఇస్తానంటున్నారని, నీకో న్యాయం, పేదలకో న్యాయమా కేసీఆర్ అంటూ ప్రశ్నించారు. మళ్లీ కేసీఆర్‌కు అవకాశం ఇస్తే పేదల బతుకులు ఆగమేనని, బీజేపీకి అవకాశం ఇస్తే పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ అరవింద్ మాట్లాడుతూ తెలంగాణలో పరిపాలన అస్తవ్యస్తంగా సాగుతోందని అన్నారు. వైన్స్ టెండర్లకు మాత్రం తెలంగాణలో ఎటువంటి సమస్య ఉండదని, ఉద్యోగాల కోసం ఏ నోటిఫికేషన్ ఇచ్చినా కోర్టుకు పోవాల్సిన పరిస్థితేనని అన్నారు. తన తండ్రి డి.శ్రీనివాస్ తనకు సంస్కారం నేర్పారని, కేటీఆర్ ముందుగా తన తండ్రి కేసీఆర్‌కు సంస్కారం నేర్పాలని హితవు పలికారు. ఈ మహా ధర్నాకార్యక్రమంలో బీజేపీ నేతలు కొండా విశ్వేశ్వరరెడ్డి, చింతల రాంచంద్రారెడ్డి, రాంచందర్‌రావు, ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, బంగారు సృతి, గౌతంజీ, జితేందర్‌రెడ్డి, శ్రీశైలం గౌడ్, శ్యాం సుందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



76వ పంద్రాగస్టు వేడుకలలో భాగంగా శనివారం గురుగ్రామ్‌లో బిజెపి కార్యకర్తలు నిర్వహించిన 'తిరంగా యాత్ర' దృశ్యం

# 19,20 తేదీల్లో సిఎం కెసిఆర్ జిల్లాల పర్యటన

## మెదక్, సూర్యాపేట జిల్లాల్లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు12:** ఈనెల 19,20 తేదీల్లో రెండు రోజుల పాటు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. ఈనెల 19వ తేదీన(శనివారం) మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్(ఎస్పీ) కార్యాలయాన్ని సిఎం కెసిఆర్ ప్రారంభించనున్నారు. అదే సందర్భంలో... నిర్మాణం పూర్తి చేసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం కెసిఆర్ పాల్గొననున్నారు. ఈనెల 20వ తేదీన (ఆదివారం) ముఖ్యమంత్రి కెసిఆర్ సూర్యాపేట జిల్లా పర్యటన చేపట్టనున్నారు. పర్యటనలో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం సూర్యాపేట జిల్లా పోలీసు (ఎస్పీ) కార్యాలయాన్ని సిఎం కెసిఆర్ ప్రారంభించనున్నారు. అదే సందర్భంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీ ప్రారంభం కానుంది. అనంతరం సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని పార్టీ జాతీయ అధ్యక్షులు సిఎం కెసిఆర్ ప్రారంభిస్తారు. అనంతరం పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు.

## వచ్చేనెల ఐరోపా పర్యటన

≫ అదేవిధంగా ఆయన నార్వేకూడా సందర్శిస్తారు. ఈ ఏడాదిలో ఆయన బ్రిటన్, అమెరికాలలో పర్యటిం చారు. ఈ ఏడాది మార్చిలో బ్రిటన్‌లోను, జూన్‌లో అమెరికాలో నూ ఆయన పర్యటించారు.బ్రిటన్‌లోని కేంబ్రిడ్జ్ వర్సిటీలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలోప్రజాస్వామ్యం దాడికి ఒత్తిళ్లకు గురవుతోందని ఆరోపించారు. దేశంలోని అన్ని వ్యవస్థలు కబ్జాకు గురయ్యాయయని, మీడియా న్యాయవ్యవస్థలను నియంత్రిస్తున్నారని కేంద్ర దర్యాప్తుసంస్థలు బెదిరిస్తున్నాయని, దళితులు గిరిజనులు అల్పసంఖ్యాకులపై దాడులుజరు గుతున్నట్లు ఆరోపించారు. అసమ్మతిని అణిచివేస్తున్నారని ఆరోపించడంతో ఆయనపై బిజెపి తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. విదేశీ గడ్డపైనుంచి భారత్‌ను కించపరిచారని ఆరోపణలు చేసింది.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:12/08/23

DAY - SINGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 745725
2nd Prize Rs.7000/- 48781
3rd Prize Rs.3500/-
05891 17794 18885 41135 61256
81384 85285 88439 90116 91337
4th Prize Rs.200/-
0754 1018 2024 2432 2957 3663 4483
9085 9138 9969
5th Prize Rs.100/-
1489 1498 1902 3607 4039 4492 4888
5898 7349 9954
6th Prize Rs.50/-
0249 2102 3294 4825 5831 6926 8956
0497 2222 3295 4883 5866 6955 9024
0499 2260 3322 4961 6006 7196 9072
0833 2341 3459 5125 6026 7418 9204
0899 2466 3692 5179 6115 7426 9336
0906 2498 3803 5354 6192 7458 9523
1027 2532 3896 5418 6395 7505 9635
1040 2628 4192 5468 6544 7633 9667
1287 2697 4199 5588 6572 7677 9934
1390 2885 4283 5607 6581 7970 9980
1568 2905 4311 5616 6648 7981
1801 2993 4361 5662 6660 8026
1840 3098 4434 5666 6731 8144
2030 3111 4532 5728 6853 8162
2092 3257 4780 5822 6873 8749

DAY - KUIL SERIES Dr No:199
1st Prize Rs.100000/- 228351
2nd Prize Rs.7000/- 53186
3rd Prize Rs.3500/-
20190 22062 22767 32728 50601
51770 53121 71585 74747 80472
4th Prize Rs.200/-
1629 1994 2276 3814 3897 4638 5653
5787 5923 8294
5th Prize Rs.100/-
0559 2569 3830 4326 5052 5090 5553
7780 8091 9030
6th Prize Rs.50/-
0011 1268 2803 4484 5660 7233 9150
0106 1358 2912 4529 5809 7313 9217
0234 1383 3220 4704 5895 7761 9302
0252 1565 3300 4707 5908 7810 9482
0303 1601 3338 4812 5980 7911 9515
0399 1638 3455 4901 6183 8168 9625
0486 1700 3701 4923 6434 8210 9801
0505 1708 3822 5204 6481 8268 9889
0633 2038 3851 5226 6521 8506 9891
0683 2093 4091 5317 6576 8563 9941
0702 2140 4100 5325 6601 8640
0728 2326 4103 5363 6651 8767
0952 2367 4250 5492 7028 8813
0976 2603 4356 5583 7045 8848
1173 2627 4445 5634 7166 8902

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:12/08/23

DAY - ROSA SERIES Dr No:199
1st Prize Rs.100000/- 312418
2nd Prize Rs.7000/- 08066
3rd Prize Rs.3500/-
01792 23376 32479 55038 77369
78619 78961 92945 97046 97826
4th Prize Rs.200/-
0174 0418 0975 1757 2375 3653 5548
6901 7193 8709
5th Prize Rs.100/-
0199 0502 0746 0913 1382 2360 4916
5205 6295 8626
6th Prize Rs.50/-
0045 1368 3209 4280 5960 7352 8791
0087 1420 3233 4484 5968 7437 8831
0134 1438 3243 4527 6030 7666 8835
0149 1445 3272 4760 6119 7697 9472
0302 1452 3322 4789 6268 7746 9766
0314 1573 3783 4827 6385 7758 9767
0416 2006 3794 5045 6414 7828 9786
0442 2199 3823 5080 6438 7948 9803
0550 2348 3855 5136 6589 8309 9840
0708 2397 3990 5320 6613 8346 9975
0786 2539 4013 5465 6773 8678
0918 2591 4093 5471 6844 8692
1022 2669 4145 5510 7017 8713
1062 2745 4149 5597 7104 8762
1320 2861 4246 5686 7226 8773

DAY - DEAR SERIES Dr No:199
1st Prize Rs.100000/- 116894
2nd Prize Rs.7000/- 52813
3rd Prize Rs.3500/-
01310 07515 08088 31371 38608
43470 47287 48500 58356 72349
4th Prize Rs.200/-
1115 1408 3165 3215 5047 5228 5424
6156 8601 8724
5th Prize Rs.100/-
1812 3237 3501 4556 4642 5095 5968
6312 7686 7927
6th Prize Rs.50/-
0035 1316 2624 4319 5894 7655 8773
0038 1527 2757 4483 5906 7733 8807
0041 1542 2962 4735 5919 7914 9056
0058 1656 3089 4947 6101 7930 9062
0332 1695 3205 4959 6225 7953 9085
0481 1837 3437 4981 6373 7983 9146
0539 1932 3510 5000 6518 7984 9277
0854 2057 3512 5098 6587 8025 9725
0862 2280 3694 5292 6720 8147 9735
1063 2285 3831 5477 6766 8157 9934
1101 2310 3865 5619 6827 8276
1261 2321 3889 5759 6923 8295
1266 2447 3939 5780 7110 8542
1295 2531 4077 5835 7354 8614
1312 2565 4227 5852 7628 8650

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:12/08/23

DAY - THANGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 475187
2nd Prize Rs.7000/- 93562
3rd Prize Rs.3500/-
05696 11358 15372 17181 31965
38813 50357 68860 69840 77135
4th Prize Rs.200/-
0489 1190 1716 1933 3084 8002 8072
8993 9122 9945
5th Prize Rs.100/-
0902 4053 4810 5093 5144 5364 5781
6869 8043 8366
6th Prize Rs.50/-
0046 0668 1974 3629 5036 7045 9355
0084 0822 2011 3632 5087 7061 9372
0122 0830 2259 3637 5447 7170 9418
0191 0888 2613 3820 5513 7172 9494
0236 0992 2829 3841 5573 7219 9500
0241 1209 3069 4042 5724 7888 9636
0350 1291 3093 4128 5727 8146 9795
0431 1337 3136 4294 5732 8250 9796
0473 1460 3220 4427 5740 8294 9859
0502 1636 3253 4484 6019 8392 9904
0521 1731 3349 4527 6196 8518
0548 1859 3440 4557 6607 8690
0607 1900 3457 4701 6611 9007
0610 1918 3570 4757 6957 9026
0663 1949 3613 4762 6994 9218

DAY - VAIRAM SERIES Dr No:58
1st Prize Rs.50000/- 725253
2nd Prize Rs.7000/- 59669
3rd Prize Rs.3500/-
04038 06977 11001 35056 47828
64490 75262 83737 86980 95848
4th Prize Rs.200/-
0106 0568 0966 1085 1738 2229 7458
8341 8587 9251
5th Prize Rs.100/-
1261 1442 1926 1930 3897 3955 4503
5120 5274 5728
6th Prize Rs.50/-
0033 0940 2763 4667 6160 8328 9083
0101 1106 3146 4685 6406 8373 9123
0129 1125 3168 4789 6497 8374 9222
0190 1217 3439 4983 6617 8422 9396
0271 1279 3442 5125 6679 8426 9427
0334 1429 3514 5434 6833 8449 9680
0380 1443 3522 5474 7333 8622 9719
0427 1624 3563 5496 7576 8676 9837
0456 1682 3642 5594 7631 8699 9923
0571 2127 3677 5628 7701 8809 9993
0676 2329 3772 5729 7743 8817
0678 2435 3797 5781 8073 8868
0861 2614 3903 6078 8103 8936
0870 2670 4164 6133 8237 8987
0894 2733 4401 6157 8240 9039

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:12/08/23

DAY - NALLANERAM SERIES Dr No:199
1st Prize Rs.50000/- 514620
2nd Prize Rs.7000/- 45907
3rd Prize Rs.3500/-
00319 11528 28141 53281 53980
60980 63381 74201 77123 81371
4th Prize Rs.200/-
1030 2018 2027 2374 2804 3323 5742
5838 6250 8259
5th Prize Rs.100/-
0368 0528 1250 1965 3316 3478 5404
5659 8320 9420
6th Prize Rs.50/-
0001 1715 2930 4418 6091 7196 9302
0058 1788 3051 4614 6117 7203 9410
0096 1862 3127 4818 6148 7254 9462
0461 1936 3160 4897 6231 7262 9634
0600 2049 3195 5142 6268 7489 9693
0606 2075 3328 5445 6304 7548 9709
0640 2136 3550 5571 6407 8040 9819
0717 2306 3645 5657 6446 8403 9907
0813 2480 3668 5702 6474 8511 9925
0877 2606 3725 5800 6618 8534 9928
1038 2713 3955 5817 6651 9000
1041 2744 4133 5823 6681 9035
1245 2781 4202 5869 6742 9166
1302 2800 4217 6042 6894 9178
1693 2814 4360 6076 7152 9237

DAY - MANI SERIES Dr No:58
1st Prize Rs.50000/- 625746
2nd Prize Rs.7000/- 77900
3rd Prize Rs.3500/-
18953 31755 36270 43767 46364
48187 53407 59648 72729 97445
4th Prize Rs.200/-
1096 1706 2334 2986 4144 5650 6183
6609 7980 8158
5th Prize Rs.100/-
0020 1836 3272 3329 3371 4102 7529
8476 9259 9586
6th Prize Rs.50/-
0028 1800 2887 4167 5663 7145 8538
0066 1820 3097 4390 5894 7341 8542
0111 1929 3146 4490 6099 7342 8547
0114 1973 3302 4523 6130 7468 8689
0176 2032 3335 4663 6231 7602 9104
0296 2115 3377 4682 6289 7739 9160
0444 2152 3384 4687 6370 7871 9200
0498 2173 3404 4843 6440 7924 9479
0738 2370 3508 4907 6441 7944 9502
0949 2408 3548 5211 6548 8232 9984
0994 2599 3575 5350 6621 8257
1168 2677 3654 5536 6802 8325
1175 2719 3694 5541 7037 8381
1367 2721 3935 5566 7058 8454
1540 2878 4106 5654 7064 8496

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:12/08/23

DAY - KUMARAN SERIES Dr No:199
1st Prize Rs.50000/- 927278
2nd Prize Rs.7000/- 45430
3rd Prize Rs.3500/-
04891 22226 36980 40899 40910
68731 69923 85265 86117 94370
4th Prize Rs.200/-
0346 2201 4255 6459 6830 7281 7307
7875 9461 9679
5th Prize Rs.100/-
0491 2616 2894 8156 8315 8873 9168
9192 9210 9859
6th Prize Rs.50/-
0033 1515 2846 4572 5663 7409 8712
0073 1649 2991 4671 5841 7498 8972
0241 1693 3073 4692 5905 7549 9125
0258 1756 3265 4725 6015 7760 9368
0269 1863 3556 4770 6369 7935 9448
0424 1964 3585 4811 6372 8106 9661
0522 2112 3596 4836 6550 8123 9672
0562 2203 3653 4874 6802 8239 9881
0633 2263 3702 4972 6896 8382 9944
0729 2278 3889 4979 7011 8414 9972
0773 2474 3897 5076 7013 8435
1080 2641 4308 5169 7077 8547
1334 2669 4325 5283 7104 8641
1365 2687 4343 5602 7262 8648
1506 2709 4517 5634 7319 8691

DAY - VISHNU SERIES Dr No:199
1st Prize Rs.50000/- 442415
2nd Prize Rs.7000/- 64118
3rd Prize Rs.3500/-
08524 08613 21460 59178 60732
67867 81691 90755 96007 96158
4th Prize Rs.200/-
0343 1030 3454 5197 6730 6977 7907
8272 8627 9374
5th Prize Rs.100/-
1355 1762 3324 3729 4942 5718 8417
8795 8803 9220
6th Prize Rs.50/-
0006 1096 2785 4031 6148 7220 8765
0122 1179 2949 4122 6246 7227 8819
0164 1243 3001 4435 6329 7552 9093
0246 1405 3010 4579 6459 7576 9480
0275 1461 3013 4802 6483 7700 9558
0293 1586 3282 4882 6511 7749 9642
0302 1639 3314 4888 6558 7755 9678
0414 1751 3350 5436 6752 7919 9741
0470 2055 3552 5548 6794 7940 9812
0581 2333 3782 5641 6881 7985 9892
0816 2370 3783 5707 6997 8242
0933 2470 3839 5890 7009 8253
0972 2473 3861 6022 7098 8466
1016 2521 3885 6057 7175 8563
1052 2684 4011 6092 7199 8643

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:12/08/23

SWARNALAXMI SERIES Dr No:199
1st Prize Rs.50000/- 859213
2nd Prize Rs.7000/- 61310
3rd Prize Rs.3500/-
15264 15596 26346 37432 48129
59623 61748 72831 83911 94730
4th Prize Rs.200/-
1018 2047 4700 5075 5985 6046 7596
8926 9127 9128
5th Prize Rs.100/-
0465 1770 2906 3948 4108 4563 5969
8161 9041 9866
6th Prize Rs.50/-
0067 1823 3853 4956 7191 8194 9018
0219 1830 3922 5173 7380 8356 9049
0226 1832 4030 5283 7400 8396 9063
0259 2014 4041 5515 7406 8432 9277
0338 2036 4104 5580 7424 8483 9621
0600 2200 4246 5701 7509 8654 9643
0757 2565 4297 5974 7593 8662 9671
0866 2935 4342 6115 7731 8675 9758
0918 3075 4372 6147 7796 8712 9793
1150 3089 4432 6309 7853 8834 9854
1265 3300 4495 6774 7861 8839
1347 3372 4564 6848 7866 8842
1449 3495 4792 6898 8066 8921
1496 3535 4872 7062 8125 8976
1510 3810 4922 7177 8189 8993

DAY - LION SERIES Dr No:58
1st Prize Rs.50000/- 469196
2nd Prize Rs.7000/- 82819
3rd Prize Rs.3500/-
14129 25923 36557 47200 47898
58527 69456 71229 82206 93809
4th Prize Rs.200/-
3362 3658 4550 5490 5715 8819 8820
9042 9208 9839
5th Prize Rs.100/-
0878 0976 1891 2815 2841 3676 4476
5298 9161 9371
6th Prize Rs.50/-
0002 1768 2940 4433 6203 7443 8914
0288 1841 3015 4467 6316 7635 9019
0329 1932 3084 4494 6320 7789 9084
0548 2065 3137 4512 6404 7943 9101
0552 2133 3275 4602 6588 7960 9326
0631 2176 3279 4706 6640 8056 9414
0658 2316 3312 4717 6764 8175 9485
0812 2332 3436 4838 6855 8182 9560
1001 2360 3928 5333 6983 8260 9942
1157 2371 4076 5337 7021 8378 9988
1168 2521 4087 5400 7061 8398
1226 2614 4091 5619 7130 8410
1513 2697 4093 5737 7179 8631
1575 2771 4307 5876 7288 8704
1693 2786 4409 6061 7427 8794

# వ్యూహాలపై కాంగ్రెస్ కసరత్తు

≫ అన్ని విషయాల్లోను నిర్ణయాలు తీసుకోనున్నారు.ప్రియాంక,శివకుమార్ ముందు ప్రసుత్త లక్ష్యం కాంగ్రెస్ నాయకుల మధ్య సమన్వయం ఐక్యత పెంపొందించడం, సమిష్టి బాధ్యతతో వారంతా పనిచేసేలా చూడటం ప్రథమకర్తవ్యంగా వుంది. ఇక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు కాలానుగుణంనగా పరిస్థితులకు అనుగణంగా మార్పులు చేయాల్సిన బాధ్యత కూడా వీరిపై పెట్టారు.సునీల్ కనుగోలు సర్వేరిపోర్టులు కూడా కీలకంగా మారినాయి.
రాష్ట్రంలో సోనియాగాంధీ, రాహుల్, ఖార్గే సభల నిర్వహణ పార్టీకి సంబంధించిన నిర్ణయాలు ప్రియాంకగాంధీ, డికె శివకుమార్ తీసుకోనున్నారు. కర్నాటక ఉపముఖ్యమంత్రికి డికెకు ఈ విషయం రెండు రోజుల క్రితమే తెలంగాణలో ఆయన బాధ్యతలు నిర్వహణకు తగిన ఆదేశాలతో అదిష్ఠానం సమగ్ర సమాచారం పంపినట్లు తెలిసింది. రాష్ట్రంలో వరసగా పార్టీ అగ్రనేతల పర్యటనలు వుండేట్లు, పిసిసి షెడ్యూల్ సిద్ధం చేస్తోంది. ఈనెల 18న ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే రాష్ట్రానికి వస్తున్నారు. భారీ ర్యాలీ బహిరంగసభలో ఆయన పాల్గొంటారు. దళిత గిరిజన డిక్లరేషణ్ ఈ సభలో ప్రకటించాలని టిపిసిసి యోచిస్తున్నది. ఈనెల 13న జాతీయ ఆదివాసి సెల్ చైర్మన్ శివాజీరావ్ మోగే హాజరుకానున్నారు. సోనియా, రాహూల్, ప్రియాంకగాంధీలతో బహిరంగసభల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఆలిండియా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బివి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గజ్వేల్‌లో యువజన కాంగ్రెస్ సమావేశం జరిగింది. మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు నెట్టాడిసౌజా, రాష్ట్రఫిషర్‌మెన్ కాంగ్రెస్ నిర్వహించిన సమావేశానికి ఏఐసిసి ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ ఆమ్‌స్ట్రాంగ్ ఫెర్నండోలు పాల్గొని దిశానిర్ధేశం చేశారు.కిసాన్ కాంగ్రెస్‌జాతీయ అధ్యక్షుడు సుపాల్‌సింగ్ ఖైరా ఇటీవల హైదరాబాద్‌కు వచ్చినారు. కిసాన్ సెల్ ప్రతినిధులతో సమావేశం అయినారు. ఖమ్మం నుంచి పొంగులేటిశ్రీనివాసరెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి జూపల్లి కృష్ణారావు వంటిగుర్తింపు నేతలు బిఆర్ఎస్ నుంచి వలసవచ్చినా ఆ స్థాయిలో ఉన్న నాయకులు రావడంలేదు.
రంగారెడ్డి జిల్లాలో ఓ మాజీ మంత్రి కుటుంబం చేరబోతుందని కాంగ్రెస్ వర్గాలు కొన్నాళ్ళుగా ప్రచారం చేసుకుంటున్నా నేటికి వారి ఆశలు ఫలించలేదు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో బలమైన నాయకుల కోసం కాంగ్రెస్ తీవ్రంగా గాలిస్తోంది. కాంగ్రెస్ అంతర్గత విభేదాలు తీవ్రరూపందాల్చకుండా నాయకులు కలికట్టుగా వుండేలా చూడాలని అధిష్టానం ప్రియాంక డికెకు ప్రాథమిక బాధ్యతగా అప్పగించింది. ముఖ్యనేతలు తమ నియోజకవర్గాలతో పాటు ఇతర నియోజకవర్గాలలో దృష్టిపెట్టడం చేయాలని ఆదేశాలు అదిష్టానం స్థానిక నాయకులకు ఆదేశించారు. టికాంగ్రెస్ ముఖ్యనేతలు బెంగుళూర్‌కు వెళ్ళి శివకుమారును కలిసినారు.
శివకుమార్ కూడా గత మూడు రోజులుగా తెలంగాణ నాయకులతో చర్చిస్తున్నారు. రాజకీయ పరిస్థితి నాయకులబలాబలాలపై మదింపు ఆయనచేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు తెలుపుతున్నాయి. అదే విధంగా కాంగ్రెస్ నాయకులు కార్యనిర్వహక కార్యకర్తలు బూత్ లెవల్ కార్యకర్తలు పనితీరుపై కూడా శివకుమార్ ఆరాతీశారని ఆయనను కలిసిన కాంగ్రెస్ ఔత్సాహిక అభ్యర్థులు తెలిపారు.

# పరీక్ష నవంబరుకు వాయిదా

≫ సిఎస్ శాంతికుమారి పరీక్ష వాయిదాపై చర్చించారు. అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించిన అనంతరం పరీక్షలను నవంబర్‌కు రీషెడ్యూల్ చేస్తూ టిఎస్‌పీఎస్సీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. గ్రూప్-2 పరీక్ష వాయిదా విషయంపై మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు.' గ్రూప్-2 పరీక్ష రీషెడ్యూల్ గురించి సిఎస్‌తో సిఎం కెసిఆర్ చర్చించారు. రీషెడ్యూల్ విషయంపై టిఎస్‌పిఎస్సీతో చర్చించాలని సిఎస్‌ను ఆదేశించారు. లక్షల మంది అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా సిఎస్‌ను ఆదేశించారు. అంతే కాకుండా భవిష్యత్‌లోనూ విడుదల చేయబోయే నోటిఫికేషన్‌ల విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ప్రతి అభ్యర్థికి సన్నద్ధతకు సరిపడా సమయం లభించేలా చర్యలు తీసుకోవాలని సిఎస్‌ను ఆదేశించారు' అని కెటిఆర్ ట్వీట్ చేశారు.

## వారం - వర్జ్యం

13-8-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
ద్వాదశి ఉ.08-30; ఆరుద్ర ఉ.09-43
వర్జ్యం రా.10-41 ల 2-24
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. చర్చలు ఫలిస్తాయి. స్త్రీలకు శుభ యోగం.

**వృషభం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. వృత్తి రంగాల్లోని వారికి లాభాలుంటాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ప్రశాంతత కరువవుతుంది.

**సింహం:** ప్రత్యర్థుల వల్ల స్వల్ప నష్ట సూచనలు. కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి.

**కన్య:** ముఖ్యమైన పనులు పూర్తవుతాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**తుల:** వ్యాపారులకు సామాన్య ధన లాభం. ప్రశాంతత కరువవుతుంది. వాహన యోగం.

**వృశ్చికం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం.

**ధనుస్సు:** వివాదాలకు దూరంగా వుండండి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మకరం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. సామాన్య ధన లాభం.

**కుంభం:** శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు.మిత్రులను కలుసుకుంటారు.

**మీనం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'ఢిల్లీ' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

≫ వెలువరించిన విషయం విదితమే. అయితే ఈ తీర్పు వచ్చిన మరుసటి రోజే ఢిల్లీలో అధికారుల బదిలీలపై కేంద్రం ఓ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. గ్రూప్ ఏ అధికారులు బదిలీలు, నియామకాలు, క్రమశిక్షణ చర్యలపై నిర్ణయాలు తీసుకోవడానికి జాతీయ రాజధాని సివిల్ సర్వీస్ అథారిటీని ఏర్పాటు చేసింది. కమిటీకి ఢిల్లీ ముఖ్యమంత్రి చైర్మన్‌గా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోం శాఖ కార్యదర్శి సభ్యులుగా ఉంటారను. ఇందులో సిఎం మినహా మిగిలిన ఇద్దరు కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటారు. మెజారిటీ సభ్యుల నిర్ణయం ప్రకారం ఉద్యోగుల బదిలీలు, నియామకాలు జరుగుతాయని ఆర్డినెన్స్ స్పష్టం చేసింది. ఒకవేళ వీరి మధ్య ఏకాభిప్రాయ కుదరకపోతే ఎల్జీదే తుది నిర్ణయమని పేర్కొంది. అంటే అధికారమంతా కేంద్రం చేతుల్లోనే ఉంటుంది. దీంతో ఆ ఆర్డినెన్స్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం తీవ్రంగా మండిపడింది. ఈ క్రమంలోనే ఈ ఆర్డినెన్స్ స్థానంలో చట్టం తీసుకొచ్చేలా ఇటీవల జరిగిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఢిల్లీ సర్వీసుల బిల్లు'ను కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ బిల్లును విపక్ష కూటమి ఇండియా తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రతిపక్షాల నిరసనల మధ్య తొలుత లోక్‌సభ, ఆ తర్వాత రాజ్యసభ ఈ బిల్లుకు ఆమోదం తెలిపాయి. తాజాగా రాష్ట్రప తి సంతకంతో చట్టంగా మారింది. ఢిల్లీ సర్వీసుల బిల్లుతో పాటు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, జనన, మరణాల నమోదు బిల్లు, జన్ విశ్వాస్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీంతో ఇవి కూడా చట్టంగా మారాయి. దేశ పౌరుల డిజిటల్ హక్కులను బలోపేతం చేయడంతో పాటు వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి పాల్పనడే కంపెనీలపై కొరడా ఝుళిపించేందుకు డేటా ప్రొటెక్షన్ చట్టాన్ని తీసుకొచ్చారు. దీని ప్రకారం, ఇకపై డిజిటల్ యూజర్ల డేటా గోప్యతను కాపాడలేకపోయినా, సమాచార దుర్వినియోగానికి పాల్పడినా సదరు కంపెనీలపై కనిష్ఠంగా రూ.50 కోట్ల నుంచి గరిష్ఠంగా రూ.250 కోట్ల వరకు జరిమానా విధించాలని నిబంధనలను తీసుకొచ్చారు.

# కోదండరామ్ గృహనిర్బంధం

≫ నెలలు పొడగించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ తక్షణమే నిరుద్యోగులపై దృష్టి సారించి వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

**పలువురి విద్యార్థి నేతల అరెస్టు...**

గ్రూప్..2 వాయిదా వేయాలంటూ నగరంలో కొనసాగుతున్న ఆందోళనల నేపథ్యంలో ముందస్తుగా ఓ.యూలో పలువురి విద్యార్థి సంఘాల నేతలను ఓ.యూ, టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

# అప్పు ఎగవేసేందుకు మహిళ దారుణహత్య

### నగలు ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టుపెట్టిన నిందితురాలు

### 24 గంటల్లో మిస్టరీ ఛేదించిన పోలీసులు : డిసిపి నారాయణరెడ్డి


మృతురాలు మంజుల (ఫైల్),


నిందితురాలు రిజ్వానాబేగం (ఫైల్)

**శంషాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** గురువారం రాత్రి దారుణహత్యకు గురైన మహిళ ఆచూకీతోపాటు ఆమెను హత్యచేసి పెట్రోల్‌పోసి తగలబెట్టిన నిందితురాలిని శంషాబాద్ ఆర్‌జిఐఎ పోలీసులు అరెస్టు చేశారు. ఘటన జరిగిన 24 గంటల్లోనే కేసు మిస్టరీని చేధించి ప్రధాన నిందితురాలని అరెస్టు చేశారు. మృతురాలు షాబాద్ మండలం చిన్న సోలీపేటకు చెందిన వడ్ల మంజులగా గుర్తించారు. ఆమె కొన్నేళ్లుగా శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఇందిరానగర్ దొడ్డి వద్ద నివసిస్తున్నది. అదే బస్తీలో లేడిస్‌కార్నర్ నిర్వహిస్తున్న రిజ్వానా బేగంకు లక్ష రూపాయల అప్పు ఇచ్చి బాండ్ పేపర్‌పై సంతకం చేయించుకోవడానికి ఆమె ఇంటికి వెళ్లి ప్రాణాలు కోల్పోయింది. ఈ కేసు వివరాలను శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి శనివారం మీడియా సమావేశంలో వివరించారు. శంషాబాద్‌లోని శ్రీనివాస్ ఎంక్లేవ్‌లో నివాసం ఉంటున్న రిజ్వానాబేగంకు ఇందిరానగర్ దొడ్డిలో నివాసం ఉంటున్న వడ్ల మంజులకు కొంతకాలంగా పరిచయం ఉన్నది. రిజ్వానా బేగం.. మంజుల దగ్గర లక్షల రూపా యలు అప్పుగా తీసుకున్నది. బాండ్ పేపర్‌పై సంతకం చేయించుకోవడానికి మంజుల బుధవారం రిజ్వానా బేగం ఇంటికి వెళ్లింది. ఆ సమయంలో ఇంట్లో రిజ్వానా బేగం, మంజుల ఇద్దరే ఉన్నారు. భోజనం చేద్దామని ఇద్దరు మాట్లాడుకుంటుండగా బిర్యాని కావాలని మంజుల అడిగింది. దీనితో ఇద్దరు మధ్యా మాటమాట పెరిగింది. కిచెన్ లోకి వెళ్లిన రిజ్వానా బేగం కారంపొడి తీసుకొచ్చి మంజుల కళ్లల్లోపోసి ఆమె చీర కొంగుతో గొంతుకు బిగించి హతమార్చింది. తర్వాత ఆమె ఒంటిపై ఉన్న బంగారు పుస్తెలతాడు, చెవి దుద్దులు మరిన్ని బంగారు ఆభరణాలను తీసుకొని మృతదేహాన్ని మంచం కింద దాచింది. ఆ నగలను తీసుకొని వెళ్లి ముత్తూట్ ఫైనాన్స్ తనఖాపెట్టి డబ్బులు తీసుకుని వచ్చింది. రూ. 50వేలు మరో వ్యక్తికి ఇవ్వాల్సిన అప్పు కింద ఇచ్చింది. మిగతా డబ్బులతో ఆమె భర్త షేక్ మహమ్మద్‌తో కలిసి అజ్మీర్ దర్గాకు వెళ్లడానికి ప్లాన్ చేసుకున్నది. రాత్రి పదకొండు గంటలకు మంజుల మృతదేహాన్ని నిర్మానుష్య ప్రదేశానికి లాక్కెళ్లి మృతదేహంపై పెట్రోల్ పోసి తగలబెట్టింది. ఆ తర్వాత స్కూటీపై కొత్తూరుకు వెళ్లి రాత్రంతా అక్కడగడిపి శుక్రవారం ఉదయం ఇంటికి తిరిగి వచ్చింది. అప్పటివరకు గుర్తుతెలియని శవంగా భావించిన పోలీసులు శుక్రవారం సాయంత్రం వడ్ల లక్ష్మయ్య తన భార్య కనిపించడం లేదని శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు మంజుల మృతదేహాన్ని చూపించారు. ఆ మృతదేహాన్ని తన భార్యదేనని లక్ష్మయ్య గుర్తించాడు. మృతురాలి కుటుంబసభ్యులు రిజ్వానా బేగంపై అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని విచారించగా తనకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, మంజులను హతమారిస్తే లక్ష రూపాయలు మిగలడంతోపాటు ఆమె ఒంటిపై ఉన్న నగలు దక్కుతాయని భావించినట్లు ఆమె పోలీసులు ముందు నేరాన్ని అంగీకరించింది. సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర నేతృత్వంలో కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన అడిషనల్ డిసిపి రామ్‌కుమార్ శంషాబాద్ ఎసిపి రామచంద్రరావు, శంషాబాద్ ఆర్జిఐఎ ఇన్‌స్పెక్టర్ ఆర్ శ్రీనివాస్‌లను డిసిపి అభినందించారు.

# గ్రూప్ -2 వాయిదా దీక్షకు వెళ్లేందుకు యత్నించిన కాంగ్రెస్ నాయకుల అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** గ్రూప్ -2 వాయిదా దీక్షకు వెళ్ళే కాంగ్రెస్ నాయకులను శనివారం అరెస్టు చేయడం, గృహనిర్భంధంలో ఉంచడం ద్వారా పోలీసులు పెద్ద ఎత్తున ఆంక్షలు అమలు చేశారు.గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ టిపిసిసి అధికార ప్రతినిధి టిఎస్‌పిఎస్‌సి కుళ్ళి పోయిందని ఆరోపించారు. పరీక్ష నిర్వహిస్తే బంద్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రెస్‌మీట్ పెట్టినా అరెస్టుచేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు.టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ ప్రతిపక్షనేతలను కలిసేందుకు భయపడుతున్నారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి రియాజ్ మాట్లాడుతూ మఫ్టీలో వచ్చిన పోలీసులు నన్ను అరెస్టుచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు న్యాయం చేయాలని అధికార పార్టీకి లేదని ఆయన ఆరోపించారు.

గ్రూప్-2కు ఆఫ్‌లైన్ ఎగ్జామ్ నిర్వహించాలని 25వేల అప్లికేషన్ దాటితే ఆన్‌లైన్ కుదరదని రియాజ్ అన్నారు. టిపిసిసి అధ్యక్షుడి పిలుపు మేరకు దీక్ష స్థలం గన్‌ఫౌండ్రీకి బయలు దేరితే అరెస్టుచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ రోహిత్‌రెడ్డి ఆరోపించారు. 9 సంవత్సరాలు నిద్రపోయి ఇపుడు పరీక్షలు పెడుతున్నావు నిరుద్యోగ భృతి ఏదీ అని నిలదీశారు.నిరంకుశ కెసిఆర్ పాలన అంతం కోసం పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. గ్రూప్-2 అభ్యర్థులకు బాసటగా ఖైరతాబాద్ ని యోజకవర్గంలోని అన్నిడివిజన్‌లలో నిరసనలు చేశారని ఆయన తెలిపారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న బంగారం

**శంషాబాద్ ఆగస్టు 12, ప్రభాతవార్త :** విదేశాల నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల నుండి శంషాబాద్ కస్టమ్స్ అధికారులు దాదాపు 6 కోట్ల రూపాయల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.దుబాయ్ నుండి వచ్చి నిందితుల వద్ద పెద్ద ఎత్తున బంగార ఉన్నట్లు సమాచారం రావడంతో అధికారులు తనిః నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు.శనివారం ఉదయం అధికారులు తనిఖీలు నిర్వహించగా ఐదు కోట్ల 93 లక్షల రూపాయల విలువైన బంగారం స్వాధీనం చేసుకున్నారు.స్మగ్లర్లు బంగారాన్ని పేస్టు రూపంలోకి మార్చి అక్రమంగా తరలిస్తుండగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు వల పన్ని పట్టుకున్నారు.

### కీలక కేసుల విచారణలో అత్యుత్తమ పనితీరు కనబరచిన

# 140 మంది పోలీసు అధికారులకు హోంశాఖ పతకాలు

### ● తెలుగు రాష్ట్రాల నుంచి పది మంది ఎంపిక


ఏసిపి మూల జితేందర్‌రెడ్డి (ఫైల్)

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** కీలక కేసుల విచారణలో అత్యుత్తమ పని తీరును కనబరచిన పోలీసు అధికారులకు యేటా ఆగస్టు 12న కేంద్ర హోంమంత్రి పేరిట హోంశాఖ ప్రకటించే పతకాలు ఈసారి దేశవ్యాప్తంగా 140 మంది అధికారుల దక్కాయి. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి పదిమంది వున్నారు. సంచలన కేసుల దర్యాప్తులో అనేక చిక్కుముళ్ల వుండి, విచారణ ముందుకు సాగకుండా వున్న తరు ణంలో వాటిని ఓ కొలిక్కితెచ్చి నిందితుల అరెస్టుకు కృషి చేసిన పోలీసు అధికారులకు ప్రతియేటా కేంద్ర హోంశాఖ కేంద్ర హోంమంత్రి పేరిట ఈ పతకాలను ఇస్తుండడం తెలిసిందే. 2012 నుంచి ఈ పతకాలు ఇవ్వడం మొదలు పెట్టారు. ఈ యేడాది ఈ పతకాలకు తెలంగాణ నుంచి ఉమ్మడి మెదక్‌కు చెందిన డిఎస్‌పి రాజుల సత్యనారాయణ రాజు, వరంగల్‌కు చెందిన ఎసిపి మూల జితేందర్‌రెడ్డి, ఉమ్మడి హైదరాబాద్ రేంజికి చెందిన డిఎస్‌పి మల్లికార్జున కిరణ్‌కుమార్, ఎసిపి భూపతి శ్రీనివాసరావు, ఎపిపి తిరుపతన్న వున్నారు. కాగా ఎపి నుంచి ఈ పతకాలకు ఎంపికైన వారిలో అదనపు ఎస్‌పిలు రవిచంద్ర, సుప్రజ, డిఎస్‌పి ధనుంజయుడు, సిఐలు మన్సూర్ అలీఖాన్, అశోక్‌కుమార్ వున్నారు. కాగా ఈ పతకాలకు ఎంపికైన వారిలో అత్య ధికంగా సిబిఐ నుంచి 15 మంది, ఎన్‌ఐఎ నుంచి 12, యుపి నుంచి 10 మంది, కేరళ, రాజస్తాన్‌ల నుంచి తొమ్మిది మంది, తమిళనాడు నుంచ ఏడుగురు, గుజరాత్ నుంచి ఆరుగురు వుండగా మిగతా పతకాలు ఇతర రాష్ట్రాలకు చెందిన వారున్నారు. కాగా ఈ పతకాలకు ఎంపికైన వారిలో 22 మంది మహిళా అధికారులు కూడా వున్నారు.

# పేపర్ల లీకేజి కేసును సిబిఐకి అప్పగించాలి

### ● గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలి
### ● బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్


బండ్లగూడ కార్పొరేషన్‌లోని తన ఇంటి వద్ద మీడియాతో మాట్లాడుతున్న బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (నార్సింగి), ఆగస్టు 12, ప్రభాతవార్త:** గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయించి, లక్షలాది మంది నిరుద్యోగులకు మేలు జరిపించేందుకు బిఎస్‌పి అలుపెరుగని పోరు చేస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్.ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎంపై, సర్కారు తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే నెలలో 10 పోటీ పరీక్షలు నిర్వహించడం, లక్షలాది మంది నిరుద్యోగులపై ఒత్తిడి పెంచడమే అవుతుందన్నారు. సెలబస్‌ను మార్చి, కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయకుండా, మెటీరియల్‌ను అందుబాటులో ఉంచకుండా పరీక్షలు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. సిఎం కొడుకు, మనవడు ఎవరైనా ఈ పోటీ పరీక్షలను రాస్తే నిరుద్యోగుల బాధలు కెసిఆర్‌కు అర్థం అవుతాయన్నారు. నియంతృత్వ, నిరంకుశ, కల్వకుంట్ల కుటుంబపాలనకు చరమగీతం పాడితేనే నిరుద్యోగులకు మేలు జరుగుతుందన్నారు. వచ్చే మూడు నెలల తరువాత ఈ రాక్షస పాలనకు రాష్ట్ర ప్రజలు ఘోరీ కట్టడం ఖాయమన్నారు. నిరుద్యోగులు, రైతులు, ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నించే వారిని పోలీసులతో అణిచివేయిస్తుండడం దారుణమన్నారు. టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన పోటీ పరీక్షల పేపర్ల లీకేజీలపై వేసిన సిట్ నిందితులను పట్టుకోకుండా నిందితులను కాపాడేందుకే యత్నిస్తున్నారని ఆరో పించారు. ఈ స్కాం వెనుక ప్రభుత్వంలోని పెద్ద తలకాయలున్నాయన్నారు. నిజాలు వెలుగు చూడాలంటే ఈ పేపర్ల లీకేజీని సీబిఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. రాజ్‌భవన్ ముట్టడికి బిఆర్‌ఎస్ నాయకులు వెళితే, సిఎం దీక్షలకు దిగితే భద్రతను పర్యవేక్షించే పోలీసులు ప్రతిపక్షాల ధర్నాలు, శాంతియుత నిరసన దీక్షలకు ఎందుకు అనుమతివ్వడం లేదని ప్రశ్నించారు. విద్యాశాఖలో 20 వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీ ఉంటే ఇప్పటి వకు డిఎస్‌సి వేయకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక నాసీరకమైన బోదన సాగుతుందన్నారు. నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయంపై అసెంబ్లీలో ఒక్క ఎమ్మెల్యే కూడా ప్రశ్నించకపోవడం బాధాకరమైన విషయమన్నారు. బిఎస్‌పి చేసిన దీక్షకు రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన వచ్చిందని ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేవారు.

# నాలుగు రాష్ట్రాల్లో గద్దర్‌పై కేసులు మూసివేత

### పోలీసుల కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ప్రజా గాయకుడు గద్దర్‌పై నాలుగు రాష్ట్రాల్లో వున్న కేసులను మూసి వేయాలని ఆయా రాష్ట్రాల పోలీసులు నిర్ణయించారు. తెల ంగాణ, ఎపి, మహారాష్ట్ర, కర్నాటకలలో గద్దర్‌పై సుమారు 40కి పైగా కేసులున్నట్లు పోలీసు అధికారులు చెబుతున్నారు. ఇందులో కొన్ని కేసుల్లో గద్దర్ అరెస్టయి జైలు కు కూడా వెళ్లగా ఇంకొన్నింటిలో బెయిలు తీసుకోగా మరికొన్నింటిలో పోలీసులు విచారణ పేరిట వుంచారు. గద్దర్ మరణించడంతో ఇప్పుడు వీటన్నింటిని యాక్షన్ డ్రాప్ చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. సాధారణంగా పోలీసు కేసుల్లో నిందితులుగా వున్న వ్యక్తి చనిపోతే అతనిపై వున్న కేసులను డెత్ సర్టిఫికేట్ ఆధారంగా నిజా నిజాలు విచారించి మూసివేయడం సహజంగా జరిగేదే. ఎంతటి తీవ్రమైన కేసుల్లో నిందితులుగా వున్న వ్యక్తుల విషయంలోనూ ఇదే సూత్రాన్ని పోలీసులు పాటిస్తుంటా రు. గద్దర్ విషయంలోనూ దీనిని అమలు చేసేందుకు ఉన్నతాధికారులు రెడీ అవుతున్నారు. ఒకప్పుడు కెనరా బ్యాంకులో ఉద్యోగం చేసిన గద్దర్ శ్రీకాకుళం ఉద్యమ నేప థ్యంలో విప్లవ బాటలోకి నడచి తదనంతర పరిణామంలో మొదట పీపుల్స్ వార్ ఆ తరువాత మావోయిస్టు పార్టీలో చురుకుగా వ్యవహరించడం విదితమే. గద్దర్‌పై తె లుగు రాష్ట్రాల్లో 20కి పైగా కేసులుండగా మహారాష్ట్ర, కర్నాటకలలో మరో 20 వరకు కేసులున్నాయని పోలీసులు చెబుతున్నారు. ఇందులో పోలీసు స్టేషన్లను పేలి వే యడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం వంటి తీవ్ర మైన కేసుల్లో కూడా ఆయా ప్రాంతాల పోలీసులు గద్దర్‌ను నిందితుడి జాబితాలో చేర్చారు. కొన్ని కేసుల్లో గ ద్దర్ నిర్దోషిగా తేలగా ఇంకొన్ని కేసుల విచారణ సాగుతోంది. ఈ కేసుల్లో గద్దర్‌తో పాటు ఇంకా చాలా మంది నిందితులు వున్నారు. వీరిలో మావోయిస్టుపార్టీ నాయకులతో పాటు పౌర హక్కుల సంఘాల నేతలు కూడా వున్నారు. గతంలో కేసులో నిందితులుగా వుండి చనిపోయిన మా వోయిస్టు పార్టీ నేతలు, ఇతర విప్లవ పార్టీ నాయకులు, హక్కుల సంఘాల నేతల విషయంలో వారి డెత్ సర్టిఫికేట్లను ఆయా ప్రాంతాల కోర్టు ల్లో సమ ర్పించి ఛార్జిషీట్ల నుంచి వారి పేర్లను తొలగించిన ఉదంతాలు వున్నా యి. గద్దర్ విషయంలోనూ ఇలాగే చేయాలని పోలీసు ఉన్నతాధికారులు నిర్ణయించారు.

# లాట్స్ 11వ వార్షికోత్సవ ఆకర్షణీయ ఆఫర్లు




**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** మొబైల్ రిటైల్ రంగంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత వేగంగా విస్తరిస్తున్న మల్టీ బ్రాండ్ మొబైల్ రిటైల్ చెయిన్ లాట్ 11వ వార్షికోత్సవం సందర్భంగా అద్భుతమైన ఆఫర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా సంస్థ డైరక్టర్ ఎం అఃల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో లాట్ మొబైల్స్ 150కు పైగా స్టోర్స్‌తో ముందంజ వేస్తూ 11 వార్షికోత్సవంగా అతి పెద్ద ఆఫర్లతో ఖాతాదారులకు మరింత చేరువగా వస్తోందన్నారు. ఇందులో భాగంగా 3,999 రూపాయల విలువ గల ఎయిర్ పాడ్స్ లేదా అదే విలువైన వైర్‌లెస్ బ్లూటూత్ హెడ్‌సెట్ కేవలం 11 రూపాయలకే అందిస్తామన్నారు. తమ వద్ద కొనుగోలు చేసిన ప్రతీ స్మార్ట్ ఫోన్, స్మార్ట్ టీవీ, ఎయిర్ కండిషనర్స్, ఇతర ఎలక్ట్రానిక్స్ కొనుగోలుపై 2,500 రూపాయల వరకూ ఇన్‌స్టంట్ డిస్కౌంట్‌తో పాటు, కచ్చితమైన బహుమతి ఇవ్వబడుతుందని చెప్పారు. స్మార్ట్ టీవీల అందుబాటు ధర 8,499 రూపాయల నుండి ప్రారంభమై 15,000 రూపాయల వరకూ డిసౌంట్ క్యాష్ బ్యాక్ ఆఫర్స్‌ను కూడా లాట్ మొబైల్స్ తమ కష్టమర్లకు కల్పిస్తోందని వెల్లడించారు. అదేవిధంగా బ్రాండెడ్ ల్యాప్‌టాప్స్ ధర 16,500 రూపాయల నుండి ప్రారంభమై 7.5 ఇన్‌స్టంట్ క్యాష్ బ్యాక్ సదుపాయం కలదని పేర్కొన్నారు. వాటితో పాటు సామ్‌సంగ్ ఫోల్డ్5, ఫ్లిప్5 మొబైల్స్ కొనుగోలుపై 30 వేల రూపాయల ప్రయోజనాలు, యాపిల్ ఐఫోన్, ఐపాడ్ కొనుగోల్లోపై 7 వేల రూపాయల వరకూ ఇన్‌స్టంట్ క్యాష్ బ్యాక్ డిస్కౌంట్, వన్‌ప్లస్ మి రియల్‌మి మొబైల్స్ కొనుగోలుపై 5 వేల రూపాయలు, పేటీమ్, మోబీవిక్ వ్యాలెట్‌పై 5 శాతం వరకూ ఇన్‌స్టంట్ క్యాష్ బ్యాక్, వివో, ఒప్పో మొబైల్స్ కొనుగోలుపై 10 వేల రూపాయల వరకూ క్యాష్‌బ్యాక్, స్మార్ట్ గాడ్జెట్స్‌పై 80 శాతం తగ్గింపు, ఎటిఎం కార్డుపై 1 రూపాయల డౌన్ పేమెంట్‌తో మొబైల్, ల్యాప్‌ట్యాప్‌లు, స్మార్ట్ టీవీ కొనుగోలు చేసే సదుపాయం కలదని తెలిపారు.

# బస్ ఎక్కితే వాటిర్ బాటిల్ కొనాల్సిందే

### ఆర్టీసిలో టికెట్‌పై రూ.10 పెంపు
### ప్రయాణికుల నుంచి రోజుకు రూ.2.17 లక్షల ఆదాయం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఆర్టీసి సూపర్ లగ్జరీ బస్ ఎక్కితే వాటర్ బాటిల్‌ను విధిగా కొనాల్సిందే. ఇంటి నుండి వాటర్ బాటిల్ తీసుకెళ్లినా, లేక బయట కొనుగోలు చేసి తీసుకెళ్లినా ఆర్టీసీ అందించే వాటర్ బాటిల్‌ను విధిగా కొనాల్సిందే. దూర ప్రాంతాలకు నడిపే సూపర్ లగ్జరీ బస్సుల్లో టికెట్ ధరను 10 రూపాయలకు పెంచుతూ ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇందుకు గాను బస్‌లో ప్రయాణించే వారికి అర లీటర్ జీవా వాటర్ బాటిల్‌ను అందించనుంది. ఇప్పటి వరకూ ఏసీ బస్సుల్లో ప్రయాణీకులకు మంచినీ బాటిల్ అందించే పద్దతిని ఇప్పుడు సూపర్ లగ్జరీ బస్సుల్లో ప్రవేశపెడుతోంది. ఈ నేపథ్యంలో దూరంతో ప్రమేయం లేకుండా టికెట్ ధరపై 10 రూపాయలను అదనంగా వసూలు చేయనున్నారు. అయితే ఈ ఒక్కో వాటర్ బాటిల్‌పై ఆర్టీసీకి 4 రూపాయల చొప్పున ఆదాయం రానుందని అధికారవర్గాల అంచనా. ఈ అర లీటర్ బాటిల్‌పై 5.50 రూపాయల చొప్పున దాన్ని తయారు చేసే ప్రైవేటు సంస్థకు, బస్ డ్రైవర్‌కు 50 పైసలును ఇంటెన్సివ్‌గా చెల్లించనున్నారు. మిగిలిన 4 రూపాయలు ఆర్టీసీకి లాభం రానుంది. ప్రస్తుతం ఆర్టీసీలో దాదాపు 700 సూపర్ లగ్జరీ బస్సులు ఉన్నాయి. ఒక్కో బస్‌లో 31 సీట్లు ఉంటాయి. ఒక్కో సీటుకు ఒక్కో వాటర్ బాటిల్ నిమిత్తం పెంచిన 10 రూపాయలు చొప్పున ఒక బస్సులో 310 రూపాయల భారం ప్రయాణీకులపై పడుతుంది. ఈ లెక్కన రోజుకు 2.17 లక్షల రూపాయల మేర సంస్థకు ఆదాయం సమకూరనుండగా, ఆ మేరకు అదనపు భారాన్ని ప్రయాణీకులు విధిగా మోయాల్సి ఉంటుంది.

# 21వ అంతస్తు నుంచి దూకి మహిళ ఆత్మహత్య

### అనుమానాలు వ్యక్తంచేస్తున్న కుటుంబసభ్యులు


బిందుశ్రీ (ఫైల్)

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 12, ప్రభాతవార్త:** మణికొండలోని ల్యాంకో హిల్స్ 21వ అంతస్థు నుంచి దూకి ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మహిళ మృతిపై ఆమె కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తుండగా, పోస్టుమార్టం నివేదిక, సెల్‌ఫోన్ ఆధారంగా పూర్తి వివరాలు తెలియవస్తాయని పోలీసులు తెలిపారు. రాయదుర్గం పోలీసుల కథనం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జగ్గంపేటకు చెందిన పోలపల్లి క్రిష్ణ తన కుటుంబంతో గతకొన్ని సంవత్సరాల క్రితం నగరానికి వలస వచ్చాడు. బంజారా హిల్స్‌లోని షౌకత్‌నగర్‌లో నివాసం ఉంటున్న క్రిష్ణ హౌజ్‌కీపింగ్ పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాగా కృష్ణ కుమార్తె పోలపల్లి బిందుశ్రీ(28) కొన్ని సంవత్సరాలుగా ల్యాంకోహిల్ స్‌లో చిల్డ్రన్ కేర్ టేకర్‌గా పనిచేస్తుంది. కాకినాడకే చెందిన సినిమా హాళ్ల వ్యాపారంలో ఉన్న పూర్ణచంద్‌కు ల్యాంకోహిల్స్‌లోని 15 ఎల్‌హెచ్‌లో ఫ్లాట్ నెంబరు 2104 ఇళ్లు ఉంది. పూర్ణచంద్ ఇంట్లోనే పనిచేస్తున్న బింధుశ్రీ అక్కడే ఉన్న సర్వెంట్ రూమ్‌లో నివాసం ఉంటుంది. శనివారం తెల్లవారు జామున 3.30 గంటల ప్రాంతంలో ఫోన్ మాట్లాడుకుంటూ వాష్ ఏరియాకు వెళ్లిన బింధుశ్రీ అక్కడి నుంచి భవనం కిందకు దూకింది. 21వ అంతస్థు నుంచి కిందకు దూకడంతో తలకు తీవ్ర గాయాలైన బింధుశ్రీ అక్కడికక్కడే మ ృతిచెందింది. విషయం గమనించిన ల్యాంకోహిల్స్ సెక్యూరిటీ సిబ్బంది ఇంటి యజమాని పూర్ణ చంద్‌కు, రాయదుర్గం పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలికి చేరుకున్న రాయదుర్గం పోలీసులు బింధుశ్రీ మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కాగా తన కుమార్తె మృతిపై అనుమానాలు ఉన్నాయని తండ్రి కృష్ణ రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేశాడు. కృష్ణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రాయదర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బింధుశ్రీ సెల్‌ఫోన్ లాక్ చేసి ఉందని, లాక్ ఓపెన్ చేస్తే, పోస్టుమార్టం నివేదిక వస్తే ఆత్మహత్యకు గల కారణాలు తెలిసే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

# విదేశీయులే లక్ష్యంగా డాలర్లు దోచుకుంటున్న సైబర్ నేరగాళ్లు

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్లు బరితెగించారు. ఇప్పటి వరకు దేశంలోని అనేక ప్రాంతాలను టార్గెట్ చేస్తూ అమాయకులను అనేకరకాల నథ కాల పేరిట నిండా ముంచిన సైబర్ కేటుగాళ్లు ఇప్పుడు విదేశీయులను ముంచడం మొదలు పెట్టారు. మాదాపూర్ కేంద్రంగా రెండేళ్లకు పైగా నడుస్తూ పెద్ద సంఖ్యలో అమెరికన్లతో పాటు విదేశీయులను ముంచి కోట్లాది డాలర్లను దోచుకున్న రెండు గోల్‌మాల్ ముఠాల బండారాన్ని సైబరాబాద్ పోలీసులు రట్టు చేయడం సంచలనం రేపిం ది. విదేశీయులను పథకం ప్రకారం మోసం చేసిన సైబర్ నేరగాళ్లను పట్టుకోవడం ఇదే తొలిసారిగా చెప్పాలి. రెండు ముఠాలకు చెందిన 115 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఇంత పెద్ద సంఖ్యలో సైబర్ నేరగాళ్ల అరెస్టవడం కూడా ఇదే మొదటిసారి.

ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సైబర్ నేరాలనేది తెలిసిందే. ఎక్కడో సుదూరంలో వుండి వేల కిలోమీటర్ల దూరంలో వుండే వారిని టార్గెట్ చేసి వారిని నిండా ముంచడం సైబర్ నేరగాళ్ల ప్రత్యేకత అనేది విదితమే. ఈ క్రమంలోనే ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు సంస్థలు, జాతీయ బ్యాంకులతో పాటు ప్రైవేటు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఇలా అనేక చోట్ల సైబర్ నేరగాళ్ల నేరాలకు పాల్పడుతూనే వున్నారు. ఇదే సమయంలో సామాన్య ప్రజలు సైతం వీరి బారిన పడుతుండడం గమనార్హం. సామాన్య ప్రజలు మోసపోతున్న వైనంలో అనేకరకాలు వున్నాయి. ఇందులో ముఖ్యమైనది బహుమతులు, విదేశీ బహుమతులు, వివాహాలు వంటివి ము ఖ్యమైనవిగా చెప్పాలి. దీంతో పాటు ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను ముంచడం, బ్యాంకుల నుంచి మాట్లాడుతున్నట్లు నమ్మించి అమాయకుల ఖాతాల వివరాలు తెలు సుకుని వారు తెరుకునేలోగానే వారి ఖాతాలను గుల్ల చేయడం మరో రకం మోసం. ఇప్పటి వరకు ఈ రకాల మోసాల ద్వారా దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాల వా రు మోసపోవడం విశేషం. వీరిని మోసం చేసిన వారిలో 90 శాతం స్వదేశీయులే వుండడం మరో విశేషం. మిగతా పది శాతం విదేశీ మోసగాళ్లుగా చెప్పాలి. ఈ తర హా మోసాలకు

### సైబరాబాద్‌కు చిక్కిన రెండు ముఠాలు

పాల్పడే నేరగాళ్లు ఇప్పటి వరకు రాజస్తాన్‌లోని భరత్‌పూర్ యుపిలోని జాంతార, బెంగాల్‌లోని 24 పరగణాల గ్రామాలతో పాటు హరియాణా సహ ఇ ఒకొన్ని ఎంపిక చేసిన జిల్లాలు వున్నాయి. ఈ జాబితాలో ఇటీవలే హైదరాబాద్‌తో పాటు ఎపిలోని పీలేరు కూడా చేరింది. హైదరాబాద్ కేంద్రంగా ఇతర ప్రాంతల వా రిని మోసం చేసే ముఠాలు మూడు పట్టుబడగా విదేశీయులను మోసం చేస్తున్న రెండు ముఠాలను సైబరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఎపిలోని పీలేరు కేంద్రంగా సాగుతున్న మరో సైబర్ కేటుగాళ్ల బండారాన్ని హైదరాబాద్ పోలీసులు రట్టు చేశారు.

**అమెరికన్ల సహా ఇతర దేశాల వారిని వాడలెత్తించిన కేటుగాళ్లు**

ఇదంతా ఒక ఎత్తయితే సైబరాబాద్ పోలీసులు పట్టుకున్న రెండు ముఠాలకు చెందిన 115 మంది కేటుగాళ్లు ఏకంగా అగ్రరాజ్యం అమెరికాకు చెందిన వారిని టార్గెట్ చేసి లక్షలాది డాలర్లను వసూలు చేశారు. మాదాపూర్ కేంద్రంగా సాగిన ఈ ముఠాల కార్యకలాపాలు పథకం ప్రకారం జరిగాయి. ముందుగా విదేశీయుల నంబర్లను తె లుసుకుని వారికి విఓఐపి లేదా వాయిస్స్ ఓవర్ ద్వారా ఫోన్ చేసి మీకు పార్శెల్ వచ్చిందని, ఇందులో అనుమానిత వస్తువులు వున్నాయని భయపెడతారు. దీంతో అ క్కడి ప్రజలు ఇది తమ ది కాదని చెప్పినా సైబర్ నేరగాళ్లు వాదించి అమెజాన్ లేదా మరేదైనా సంస్థకు చెందిన గిఫ్ట్ కూపన్లు కొనమని ఒత్తిడి చేస్తారు. దీంతో వారు త ప్పనిసరి పరిస్థితుల్లో వీటిని కొంటున్నారు. ఈ గిఫ్ట్‌ల తాలూకు రసీదులను ఇక్కడి సైబర్ నేరగాళ్లు తీసుకుని వాటిని క్రిప్టో కరెన్సీ ద్వారా సొమ్ముచేసుకుంటున్నారు. కేవ లం పార్శిల్స్ మాత్రమే కాకుండా మీపై కేసులున్నాయంటూ...అనుమానాస్పద కదికలున్నాయంటూ అమెరికన్లను ఇతర దేశీయులను ఇక్కడి సైబర్ కేటుగాళ్లు హడలెత్తి స్తూ వారి నుంచి అందినంత దండుకుంటున్నారు. సైబర్ నేరగాళ్లు ఇలా విదేశీయులను ముఖ్యంగా అమెరికన్లను టార్గెట్ చేయడం ఇదే తొలిసారిగా పోలీసు అధికారులు చెబుతున్నారు. మాదాపూర్ కేంద్రంగా సాగిన రెండు ముఠాలకు చెందిన వారిలో గుజరాత్‌కు చెందిన నిర్వాహకులే ఎక్కువగా వుండగా వీరికి సహాయకులుగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వారున్నారు. రెండు ముఠాలలో మొత్తం 115 మందిని కటకటాల్లో నెట్టిన పోలీసులు వీరు ఇప్పటి వరకు సాగించిన మోసాల చిట్టాను వెలికితీసేం దుకు రెడీ అవుతున్నారు.

# సముద్రం పాలవుతున్న నీటిని నియంత్రించలేమా?

భాగ్యనగర్ భాస్కర్ కుమార్

వరదలకు దెబ్బతిన్న డయాఫ్రమ్‌వాల్‌ను సరిదిద్దడం, ఈసిఆర్‌ఎఫ్ డ్యామ్‌నిర్మాణం ప్రాంతాన్ని యథాస్థితికితెచ్చే పనులతోపాటు తొలిదశ 41.15 మీటర్ల కాంటూర్ పునరావాసానికి 12,911.15 కోట్లరూపాయలు అదనంగావచ్చేందుకు కేంద్ర ఆర్థికశాఖ జూన్‌5న అంగీకరించింది.41.15 కాంటూర్ పరిధిలోకి అదనంగా 32 గ్రామాలు ఇటీవలే చేర్చినారు.ఆయా గ్రామాలకు పునరావాసం కల్పించడానికి 5,217 కోట్లు మంజూరు చేయాలనే ప్రతిపాదనలపై కేంద్రం సానుకూలంగా స్పందించింది,2019వరకు కాంటూర్ లెవెల్స్‌తో నిమిత్తంలేకుండా పునరావాస విషయంలో అనుసరించిన లోపభూయిష్టమైన విధానం ఇపుడు పోలవరం ప్రాజెక్టుకు, దాని మూలంగా సర్వం కోల్పోతున్నవారికి శాపంగా మారింది. ఏదీ ఏమైనా గోదావరి జలాల వినియోగం అతిలాభదాయకంగా చేసుకోకపోతే వరదలు నియంత్రించలేం. అదే విధంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పంటల దిగుబడి కూడా పెంచాల్సిన పరిస్థితి వస్తుంది. ఇక కృష్ణనదిలో ఈ యేడు వర్షాభావం వల్ల ఆల్మట్టిలో ఇంకా నీరుచేరుకోలేదు. 2015-16 సంవత్సరంలో అత్యల్పంగా కృష్ణానది నుంచి 9.25టిఎంసి నీరు సముద్రంలో కలిసింది. 2022-23 జలసంవత్సరంలో అత్యధికంగా 1331.55టిఎంసి నీరుసముద్రానికిపంపనినుంచి సముద్రంలో కలిసింది.మహారాష్ట్ర,కర్నాటక, తమిళనాడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుంచి 100 కిలోమీటర్లప్రయాణం చేసేదేశంలోనే అతినాల్గవ పొడవైన నదిలో నీటిలభ్యత తక్కువ.అయితే ప్రాజెక్టులు భారీగానీటిని నిలువచేసే సామర్థ్యం వుండటంతో2018- 19వరకుపదులసంఖ్యల్లోనే టిఎంసిల నీరుసముద్రంలో కలిసేది. 2017-18 లో కృష్ణానది నుంచి నీటి చుక్క సముద్రంలో కలవలేదు.2019-20 జలసంవత్సరం నుంచి నీటి లభ్యతలో మార్పు కలిగింది, దీనితో కృష్ణ నది నుంచి సముద్రంలో సగటున వెయ్యి టిఎంసిలు కలుస్తున్నాయి. పాలమూరు రంగారెడ్డి వివాదాలు ముగియడంతో ఇపుడు ఆ ప్రాజెక్టు నిర్మాణంకు వేగంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేయాల్సిన అవసరం వుంది.

'నూటికి డెబ్బైశాతం జనులు భూమినమ్ముకొని బ్రతుకుతున్న దున్నేవాడికి భూమిలేదురా కూలీ జనులకూ కూడు లేదురా' అంటూ వ్యవసాయ రంగంపై భారత పాలకుల పాక్షిక దృష్టిని గద్దర్ దశాబ్దాలుగా 'సకల సందులు గల్ల దేశంలో దరిద్రమెట్లోంచో' నాయనా అని ప్రశ్నించారు. భారత దేశంలో ప్రతి ఎకరా భూమికి నీరందించడానికి తగినంత నీటి లభ్యత ఉన్నప్పటికి రాష్ట్రాల మధ్య నీటి యుద్ధాలు ప్రోత్సాహిస్తూ సాగునీటి రంగాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తూనే వున్నారు. భారత దేశం సాలుసరి సగటు వర్షపాతం 120 సెం.మీ దేశంలో పురోగమన ఋతుపవనాలు (నైరుతి)75శాతం, ఈశాన్య ఋతుపవనాలు ఏర్పాటుకు ముందు కలిగే వాతావరణ మార్పులతో 10శాతం, తిరోగమన ఋతుపవనాల (ఈశాన్య)13శాతం, తుఫాను తదితర వాతావరణ ఒడిదుడుకులతో 2శాతం వర్షాలు పడుతాయి. ఈ వర్షాల వల్ల ఒకట్లా 40వేల టిఎంసిల నీటి లభ్యత కలుగుతుంది. భూగర్భజలాలు రీచార్జ్ అవడం, సూర్యతాపానికి ఆవిరవుతుంది. మిగిలిన నికరంగా 83వేల టిఎంసిల స్వచ్ఛ నీరు నదుల్లోకి వచ్చి చేరుతుంది. స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్ళు గడుస్తున్న నేటికి 21వేల టిఎంసిల నీటిని నిలుపుకొనే సామర్థ్యం వున్న ప్రాజెక్టులు కట్టుకున్నాము. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో వర్షాభావ పరిస్థితి తలెత్తి గరిష్ట సామర్థ్యం కంటే తక్కువ నీటిని మాత్రమే వాడుకుంటున్నాయి. 50వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నదని కేంద్రప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు తెలుపుతున్నాయి. మనదేశంలో ఏ ఇతర దేశాలకు లేనంతగా సాగుభూమి ఉంది. దేశ మొత్తం 83 కోట్ల ఎకరాల భౌగోళిక విస్తీర్ణంలో వుండగా అందులో 41కోట్ల ఎకరాల భూమి సాగుయోగ్యమైనది. మొత్తం భూమిలో 50శాతం సాగుకు అనుకూలమైన సారవంతమైన భూమి మనకు ఉన్నది. అమెరికా మనకంటే రెండున్నర రెట్లు భౌగోళికంగా పెద్దది కానీ మనతో పోల్చుకుంటే వారి సాగు భూమి 29శాతం మాత్రమే, చైనా మనకంటే ఒకటిన్నరశాతం విస్తీర్ణంలో పెద్దది కానీ వారి సాగుభూమి 16శాతం మాత్రమే. చైనా ప్రతినీటి బొట్టును ఒడిసి పట్టడానికి త్రీగోర్జెస్ డ్యామ్ నిర్మించారు. తలాపున గోదావరి పారుతున్నా మంచినీళ్లు, చెన్నూర్లలో తాగడానికి మొన్నటి వరకు కటకటలాడే ఇక సాగునీరు దేవదెరుగు.మేడిగడ్డ బ్యాక్ వాటర్ గోదావరి ధార సజీవంగా మారింది.మనదేశంలో చాలా చోట్ల తాగునీరు కోసం మైళ్ళు నడవాల్సిన పరిస్థితి వుంది.గొంతు తడుపుకోవడానికి ప్రమాదమని తెలిసికూడా మహిళలు లోతైన బావుల్లోకి జరుపైన బిందెలతో దిగడం వంటి దృశ్యాలు మనకుసామాజిక మాధ్యమాల పుణ్యమా అని నిత్యం ఎక్కడో ఒకచోట కనపడుతూనే వుంటాయి. దక్షిణభారత దేశంలో నీటి కోసం రాష్ట్రాల



మధ్య యుద్ధాలు జరగడం సర్వసాధారణంగా మారింది. రాజోలిబండ వద్ద రాయలసీమ, తెలంగాణ ప్రజలు రాళ్ళు రువ్వుకోవడం బాంబులేసుకోవడం జరిగేది. నాగార్జునసాగర్ వద్ద ఏపి తెలంగాణ పోలీసులు పంతానికిపోయి పోట్లాడుకోవడం జరిగిన అంశం మన కళ్ళముందే జరిగింది.కర్నాటక-తమిళనాడు కావేరి జలాల కోసం పోట్లాడుకుంటాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బాబ్లీని బూచిగా చూపి మహారాష్ట్ర కయ్యానికి కాలు దువ్వింది. ఇపుడు కొత్తగా 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడటంతో ఏపికి తెలంగాణకు నీటి పంచాయతీ మొదలైంది. గోదావరి, కృష్ణావంటి నదులు వాటి ఉపనదులు ఇక్కడ నుంచి ప్రవహిస్తున్నాయి.స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో మొదటి, రెండవ పంచవర్షప్రణాళిక కాలంలో కట్టిన నీటి ప్రాజెక్టులు మినహా 2004 వరకు సాగు నీటి రంగాన్ని పూర్తిగా విస్మరించారు.1969 తెలంగాణ ఉద్యమం ఫలితంగా గోదావరిపై అదనంగా శ్రీరామసాగర్ ప్రాజెక్టును 60 ఏళ్ల క్రితం కట్టారు.కానీ ఆయకట్టు విభజించి నీటిని తీసుకెళ్లడానికి కనీసం కాలువలు కూడా తవ్వలేదు. దీనికితోడుఎన్‌టిపిసి లో విద్యుత్ ఉత్పాదన పెంచిన ప్రతిసారీ శ్రీరామసాగర్ ఆయకట్టును కుదించారు. పాలకుల వైఫల్యం కనపడకుండా బాబ్లీ ప్రాజెక్టు కారణంగా ఎస్సారెస్పీలోకి నీరు రావడంలేదని పొరుగువాడిపై ద్వేషం పెంచుతూ వచ్చారు. దక్షిణభారత దేశంలోని జంట నదులనుంచి నీరు దండిగా సముద్రగర్భంలోకి చేరుతోన్నది. గోదావరినది పరిధిలో ప్రాజెక్టుల గేట్లు ఎత్తడంవల్ల గత నెల రోజుల్లోనే 1083 టిఎంసిల నీరు సముద్రంలో కలిసింది. భారతదేశం మొత్తంభౌగోళిక విస్తీర్ణంలో 10శాతం గోదావరి నది ప్రవహిస్తుంది, ఏడు రాష్ట్రాలలో దీని బేసిన్ విస్తరించి ఉంది. ఈ నది దేశంలోనే గంగానది తరువాత అత్యంత పొడవైన రెండవనది. 1465 కిమీపొడవు ప్రవహిస్తుంది. బంగాళాఖాతంకు 80 కిమీ దూరంలో రాజమండ్రి వద్ద నది రెండుపాయలుగా విడిపోతుంది. సారవంతమైన డెల్టా ఏర్పడింది. కృష్ణానదిలో సహజంగానే నీటిలభ్యత గోదావరితో పోల్చితే తక్కువగా వుంటుంది. అయినప్పటికి ఈ సంవత్సరం గేట్లు ఎత్తకపోయినా ఇప్పటి వరకు 9.09 టిఎంసిల నీరు సముద్రుడిని ఆలింగనం చేసుకొంది.గంగా,గోదావరి, బ్రహ్మపుత్ర నదితరువాత నాల్గవ పెద్దనది కృష్ణానది. 1337 మీటర్ల ఎత్తులో మాహారాష్ట్ర సతారా జిల్లాలోని జోర్ గ్రామం సమీపంలోని పశ్చిమ కనుమల్లో పుట్టి 1400 కిమీ ప్రయాణం చేసి బంగాళాఖాతంలో కలిసిపోతుంది. కృష్ణాబేసిన్ 2,58974 చదరపు కి.మీ విస్తరించి వుంది. నైరుతి రుతుపవనాల ద్వారా 85శాతం నీరు పొందుతుంది.దక్షిణ భారత దేశంలోని ఈ రెండు నదులపై వివాదాలు అధికంగా వున్నాయి. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ నీటి కోసంపోట్లాడటంతో రెండు పిల్లులు కొట్లాడుతుంటే కోతిలా కేంద్రం మధ్యలో దూరి ఈ రెండు బేసిన్‌ల పెత్తనం తీసుకొంది. గత సంవత్సరం వర్షాల వల్ల వరదలు రావడంతో నీరు నిలుపుకొనే ప్రాజెక్టులు లేకపోవడంతో గోదావరి నదినుంచి ఇరిగేషన్ అధికారులు గేట్లు ఎత్తి 2022-23లో 6250 టిఎంసిలు సముద్రంలో వదిలినారు.

2013-14 నీటి సంవత్సరంలో 5827.50టిఎంసిల నీరు రికార్డుస్థాయిలో సముద్రంలోకి వదిలినారు . తదనంతరం 2019 -20 నీటి సంవత్సరంలో 3797టిఎంసిల నీటిని సముద్రంపాలు చేశారు.గోదావరి నదికి మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్,ఆంధ్రప్రదేశ్, కర్నాటక, ఒడిశా ఏడు రాష్ట్రాలనుంచి వాగులు, ఉపనదులు వంటి నీటి వనరులు వున్నాయి. గోదావరి నదిపై 350 వరకు డ్యాములు, బ్యారేజ్‌లు ఉన్నాయి. గోదావరి బేసిన్‌లో వాగులు, ఉపనదులపైకూడా 926వరకు ప్రాజెక్టులు వుండగ టిఎంసి నీటిని నిలిపివుంచే ప్రాజెక్టులు ఉన్నప్పటికి గోదావరి నుంచి కనిష్టంగా వెయ్యి టిఎంసిలనీరు సముద్రంలో కలవని సంవత్సరం లేదు. సగటున 2000వేల టిఎంసిలనీరు ప్రతి యేడు గోదావరి నుంచి సముద్రంలో కలుస్తుంటాయి. 2017-18 నీటి సంవత్సరంలో అత్యల్పంగా 1025.66 టి.ఎం.సిల నీరు సముద్రంలో కలిసింది. 2015-16లో 1614.49 టిఎంసిలు గోదావరి నుంచి సముద్రంలో కలిసింది. పోలవరం 2025 వరకు పూర్తి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెబుతోన్నది. పోలవరంలో ప్రస్తుతం నీటిని నిలివుంచలేని పరిస్థితి వుంది.ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపుకు గురయ్యే ప్రాంతాల పునరావాసం నత్తనడకన వుండటంతో నీటిని నిలిపివేయకుండా గోదావరిలో వదులుతున్నారు. పోలవరం వద్ద స్పిల్ వే 48 గేట్లు పూర్తిగా ఎత్తి వరదను దిగువకు వదిలివేస్తున్నారు.భద్రాచలం వద్దమొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినపుడు గతంలో పోలవరం నిర్మాణం చేయక ముందు విలీన మండలాల్లో ముంపుకు గురయ్యే గ్రామాలు నేటికి ముంపుకు గురవుతున్నాయి. ముఖ్యంగా 45.72 మీటర్ల కాంటూర్‌ల వరకూ నిర్వాసితులకు పునరావాసం కల్పించడానికి 2013-14 లెక్కల ప్రకారం 7,279 కోట్ల రూపాయలు వ్యయం అవుతాయని అధికారులు నిర్ణయించారు. కానీ కొత్తభూసేకరణ చట్టం ప్రకారం 23,875 కోట్ల రూపాయలు పునరావాసం కింద ఖర్చు చేయాల్సి వుంటుంది. కేంద్రం ఇచ్చే ఏడు కోట్ల నిధులు పునరావాసం అసాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తేల్చి చెప్పారు. 2017-18 ధరల ప్రకారం రూ.55,656.87 కోట్లు ఇన్వెస్ట్ క్లియరెన్స్‌ను సిడబ్ల్యుసి టిఏసి ఖరారుచేసి సవరించినది. ముఖ్యమంత్రి జగన్ ఈ అంశంను ప్రస్తావించగా దీనిపై సానుకూలంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ సానుకూలంగా స్పందించినా పోలవరం ఇంకా నత్తనడకనే నడుస్తున్నది. ●

# ఇంటిలోని పోరు..

గుజరాత్

ఎ.వి.వి ప్రసాద్

ఏ పార్టీలోనైనా ఇంటిపోరు పెరిగితే, ఆ పార్టీ కృశించిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఎన్నో జాతీయపార్టీలు సైతం ఇందుకు అతీతం కాదనే చెప్పాలి. బిజెపి గుజరాత్ యూనిట్‌లో కూడా ఇప్పుడు అదేపరిస్థితి కనిపిస్తోంది. బిజెపికి గుజరాత్ విభాగం పెద్దకంచు కోట వంటిదే అయినా, అంతటి కోట సైతం బీటలు వారే సూచనలు కనిపిస్తున్నాయి. పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ప్రదీప్‌సింగ్ వఘేలా గతవారం రాజీనామా చేసిన తరువాత నుంచి పార్టీలో అనూహ్యమైన పరిణామాలు చాలా సంభవిస్తున్నాయి. ప్రధానమంత్రి, కేంద్రహోంమంత్రి, మరికొందరు జాతీయస్థాయి సీనియర్ నేతలు గుజరాత్‌కు చెందిన వారే అయినా, ఇక్కడ పార్టీ బలహీనపడడమే అందరికి ఆశ్చర్యం కలిగిస్తోంది. ముఖ్యంగా దక్షిణ గుజరాత్‌లో పార్టీ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లుగా చెబుతున్నారు. 182 మంది సభ్యులుగల అసెంబ్లీలో 156 మంది సభ్యుల బలం బిజెపికి ఉంది. దాదాపు మూడు దశాబ్దాలుగా అధికారంలో కొనసాగుతోంది. అయినా అసమ్మతిని ఎదుర్కొంటోంది. సూరత్‌జిల్లా విభాగం గతవారంలో ముగ్గురు కార్యవర్గసభ్యులను సస్పెండ్ చేసినప్పటి నుంచి అసమ్మతి చాపకింద నీరులా ఎలా పరుచుకొంటున్నదో వెలుగులోకి వచ్చింది. పార్టీ రాష్ట్ర విభాగం అధ్యక్షుడుగా ఉన్న సిఆర్ పాటిల్‌కు వ్యతిరేకంగా కొందరు ఎమ్మెల్యేలు ఒకగ్రూపుగా ఏర్పడ్డారనే వార్తలు ఆ మధ్య గుప్పుమన్నాయి. ఆ తర్వాత వరుసగా అనేక అసమ్మతి కథనాలు వెలుగుచూశాయి. పాటిల్‌ను రాష్ట్ర నాయకత్వం నుంచి తప్పించాలనే డిమాండ్ కూడా అధికమైంది. ఈ దశలో కొందరు నాయకులు పాటిల్‌కు వ్యతిరేకంగా పోస్టర్లు ముద్రించడం, సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో వారిలో కొందరిని గుర్తించి సస్పెండ్ చేశారు. తర్వాత కొద్ది రోజులకే వఘేలా కూడా రాజీనామా చేశారు. మరికొన్ని జిల్లా విభాగాల్లో కూడా ఇదే విధమైన పరిస్థితి నెలకొని ఉంది. పాటిల్‌కు వ్యతిరేకంగా మరికొన్ని రాజీనామాలు కూడా జరగవచ్చని తెలుస్తోంది. రాజీనామాలు ఇలా కొనసాగితే పార్టీ పెను సంక్షోభంలోకి జారిపోవచ్చు. అసెంబ్లీలో అధిక సంఖ్యాబలం ఉన్నా, పార్టీ అంతర్గతంగా సంక్షోభంలో చిక్కుకోవడం పార్టీ అధినాయకత్వాన్ని కలవరపెడుతోంది. ఏడుసంవత్సరాల క్రితం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితుడైన వఘేలా అమిత్ షాకు అత్యంత విధేయుడుగా చెబుతారు. పాటిల్‌కు వ్యతిరేకంగా దక్షిణ గుజరాత్‌లో చాలా మంది నాయకులు అసమ్మతి స్వరం వినిపించినప్పుడు దానివెనుక వఘేలా ఉన్నట్లుగా ప్రచారమైంది. పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని ఆశిస్తున్న వఘేలా అమిత్‌షా అండ చూసుకొని అసమ్మతి గ్రూపును పెంచుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే పాటిల్ కూడా అమిత్‌షాకు దగ్గరివాడే కావడంతో తన పాచిక పారడం లేదనే అభిప్రాయంతో వఘేలా ఉన్నట్లు చెబుతున్నారు.



ప్రదీప్ సింగ్ వఘేలా

పార్టీ నిధుల లెక్కలలో పాటిల్ అవకతవకలకు పాల్పడినట్లుగా అహ్మదాబాద్‌కు చెందిన మరోనేత జినేంద్ర షా భారీ ఆరోపణలు చేయడమేగాక, పాటిల్ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరించడంతో అతడిని గతవారం పోలీసులు అరెస్టు చేశారు. తరువాత మరి కొందరు నేతలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ ప్రారంభించారు. ఇదంతా పార్టీ అధిష్టానానికి పెద్దతలనొప్పిగా మారింది. అమిత్‌షా రెండుసార్లు స్వయంగా రాష్ట్రానికి వచ్చి పరిస్థితిని మెరుగుపరిచే ప్రయత్నం చేశారుగాని వఘేలా రాజీనామా చేయడంతో పార్టీమరింత సంక్షోభంలోకి జారిపోయింది. వఘేలా రాజీనామా ప్రారంభం మాత్రమేననీ,రాబోయే రోజుల్లో మరికొందరు ముఖ్యనాయకులు రాజీనామాలు చేసే అవకాశం లేకపోలేదనీ పరిశీలకులు భావిస్తున్నారు. పటేల్‌కు వ్యతిరేకంగా కరపత్రాలు పంచిన కార్యక్రమం వెనుక వఘేలా హస్తం ఉన్నదని అధిష్టానానికి ఇచ్చిన నివేదికలో ఉన్నదనీ, అందువల్లనే ఆయన చేత రాజీనామా చేయించాలని పార్టీ అధిష్టాన వర్గం రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించిందని కూడా చెబుతున్నారు. గతనాలుగు నెలల్లో మరోనలుగురు ప్రధాన కార్యదర్శులపై కూడా ఇటువంటి ఆరోపణలే వచ్చాయి. వారిలో భార్గవ్ భట్ ఒకరు. వఘేలా కంటె ముందు ఆయన అసమ్మతి రాగమే ఎక్కువగా వినిపించింది. పాటిల్ రాజీనామా చేయాలంటూ కరపత్రాలు పంపిణీ చేశాడనీ, పాటిల్ అవినీతి బాగోతం భట్‌కు బాగా తెలుసుననీ అంటున్నారు. రాకేష్ సింగ్ సోలంకి, దేవేంద్ర సింహ్ చౌహాన్, హరదీప్ సింహ్ అతోదరియా అనే మరో ముగ్గురు నేతలు పాటిల్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రచారం చేయడం పార్టీ ఢిల్లీ పెద్దలను చాలా కలవరపరచిందనీ, దానితో పాటిల్ అవినీతిని పరిశీలించేందుకు సీనియర్ నేతల బృందాన్ని గుజరాత్ పంపాలని అధిష్ఠానం నిర్ణయించిందనీ తెలుస్తోంది. ఏది ఏమైనా అసమ్మతివాదుల వల్ల పార్టీ పరువు బజారున పడుతోంది. అరడజను మంది నాయకులను ఇప్పటికే సస్పెండ్ చేసిన అధిష్టానం మరికొందరిపై కూడా చర్యలు తీసుకోనున్నదనే తెలుస్తోంది. అయితే ఈ చర్యలు ప్రతిచర్యల ప్రభావం పార్టీని ఎటు నడిపిస్తుందో అనే ఆందోళన కూడా పలువురి నుండి వ్యక్తమవుతోంది. ప్రస్తుతం సౌరాష్ట్ర బిజెపిలోనే అసమ్మతి గళం ఎక్కువగా వినిపిస్తున్నా పాటిల్‌కు వ్యతిరేకంగా మరికొందరు ముందుకు వచ్చే సూచనలున్నాయి. అసమ్మతి వాదులను అరెస్టు చేయడంగాక, అసమ్మతికి గల కారణాలను తొలగించే పని అధిష్టానం చేపడితేనే పార్టీలో పరిస్థితి మెరుగుపడుతుంది. లేకుంటే దీనిని ఉపయోగించుకొని కాంగ్రెస్ ముందడుగు వేయడం జరుగుతుంది. మరికొందరు వఘేలాలు తయారవ్వకుండా బిజెపి జాగ్రత్తపడవలసి ఉంది. ●

# డ్రగ్స్‌మాఫియా గుప్పెట్లో..

ఈక్వెడార్

గన్ని మోహన్

దక్షిణ అమెరికా దేశాల్లో అతిచిన్న దేశంగా ఉన్న ఈక్వెడార్‌లో ఇపుడు రాజకీయ సంక్షోభం ముదిరిపోయింది. పదవీచ్యుతి ముప్పును ముందుగానే ఊహించిన ప్రస్తుత అధ్యక్షుడుగ్యులెర్మో లాస్సో చట్టసభలను రద్దుచేసి ముందస్తు ఎన్నికలకు రావడంతో రాజకీయఅస్థిరత మరింతగాపెరిగింది. మొత్తం ఎనిమిది మంది అధ్యక్షఎన్నికల బరిలో ఉన్నప్పటికీ ఈ వారంలో అధ్యక్షబరిలో ఉన్న ఫెర్నాండో విల్లావిసెన్సియోను గుర్తుతెలీని దుండగులు కాల్చి చంపడంతో పరిస్థితి మరింత ముదిరిపోయింది. అప్పటికప్పుడుగా రెండునెలలపాటు అత్యవసర పరిస్థితిని విధించారు.అంతేకాకుండా ఎఫ్‌బిఐని దర్యాప్తులో సహకరించాలనికోరింది. ఒక జర్నలిస్టుగా మారి అవినీతి వ్యతిరేక ఉద్యమకారుడిగా పేరుపొందిన ఫెర్నాండో తాను ఎన్నికల్లోగెలిస్తే అవినీతి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతానని చెప్పినప్పటి నుంచి అతనికి ప్రాణహాని హెచ్చరికలు అందుతూనే ఉన్నాయి. 59ఏళ్ల ఈ జర్నలిస్టు రాజధాని క్విటోలో ప్రచారర్యాలీలో ఉండగానే దుండగులు కాల్పులు జరిపి హతమార్చారు. ఇది బరిలో ఉన్న ప్రత్యర్థుల పనా లేక కొలంబియా దేశస్తులపనా అన్నది దర్యాప్తులో తేలాల్సి ఉంది. హత్యకు సంబంధించి ఆరుగురు కొలంబియా జాతీయులను పోలీసులు అదుపులోకి తీసుకోగా మరొకరు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. దుండగులు వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే గ్రూపులకు చెందినవారేనని ప్రభుత్వం గుర్తించింది. గడచిన రెండేళ్లుగా హింసతో అట్టుడికిపోతున్న ఈ దక్షిణ అమెరికా దేశం ముందస్తుఎన్నికలతో అయినా దారినపడుతుందన్న భావన ఇపుడు పూర్తిగా ప్రజల్లోపోయింది.దేశంలో ఏమూలనైనా సరే ప్రశాంతంగా వెళ్లలేమని, ఎవ్వరికీ భద్రత లేదని,రక్షణ కొరవడిందని ప్రజలు వాపోతున్నారు. ఇపుడు సాక్షాత్తూ అధ్యక్ష అభ్యర్థే హత్యకు గురికావడంతో అధ్యక్షుడు గ్యులెర్మోలాస్సో రెండునెలల అత్యవసరపరిస్థితిని ప్రకటించడంతోపాటు అమెరికా ఎఫ్‌బిఐ దర్యాప్తుసంస్థను ఈహత్యపై దర్యాప్తుచేయాలనికోరారు. దేశంలో అత్యంత శక్తివంతమైన డ్రగ్ మాఫియా గ్యాంగ్ లాస్ చోనెరాస్‌గ్రూప్‌నుంచి తరచూ హెచ్చరికలు అందుకుంటున్నాడు. బుల్లెట్‌ప్రూఫ్‌జాకెట్ వేసుకోమని లేదంటేకాల్చేస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నారని, అయినా తాను ఖాతరుచేయనని చెపుతూ వచ్చిన విల్లావిసెన్సియోతలలోకి మూడు బుల్లెట్లు దూసుకుపోవడంతో ఎన్నికల ప్రచారంలోనేచనిపోయాడు.మరో రెండువారాల్లోనే దేశంలో ఎన్నికలుజరగాల్సి ఉంది.తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపైపదవీచ్యుతి ముప్పు ఉందన్న భావనతోనే ప్రస్తుత అధ్యక్షుడు లాస్సో మొత్తం పార్లమెంటునే రద్దుచేసేసాడు.ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించాలనే ఇలాంటి విద్రోహకచర్యలకు పాల్పడుతున్నారని లాస్సోఆరోపించారు. జర్నలిస్టుగావిల్లావిసెన్సియో వెలికితీసిన పరిశోధనాత్మక కథనాలు డ్రగ్‌మాఫియాకు రుచించలేదని,అందువల్లనే ఆయన్ను దారుణంగా హతమార్చారని చెప్పుకుంటూ వచ్చారు.



విల్లావిసెన్సియో

డ్రగ్‌మాఫియాకు జడిసి కొంత, అవినీతి ఆరోపణలపై కొంత మరో మాజీ అధ్యక్షుడు రాఫెల్ కొర్రీ బెల్జియంలో ఆశ్రయం పొందుతున్నాడు. కాగా ప్రస్తుత అధ్యక్ష అభ్యర్థిహత్య అత్యంత హేయకరమైన చర్య అని ఐక్యరాజ్యసమితినుంచి సభ్యదేశాలన్ని ఖండించాయి.ఈక్వెడార్ ప్రపంచదేశాల్లోనే డ్రగ్స్‌కుహబ్‌గా నిలుస్తోంది. ఇక్కడ మత్తుకలిగించే పంటలసాగు ఎక్కువగా ఉంటుంది. అలాగే ప్రయోగశాలలు కూడా ఎక్కువే. కొలంబియా, పెరూల్లో కొకైన్‌ను అధికంగా సాగుచేసే మాఫియాతోను ఈక్వెడార్‌కు లింకులున్నాయి. వాస్తవానికి ఈక్వెడార్‌లోని డ్రగ్‌మాఫియాలు తమ జోలికి వచ్చిన ఎవ్వరినీవదిలిపెట్టరు. వందలాదిమందిని హతమార్చారు. కొందరిని గుర్తుపట్టకుండా కాల్చివేసారు. గ్యాంగ్‌వార్‌లో ఎంతోమంది హతులయ్యారు. ఎక్కువగా ఈగ్యాంగ్‌వార్‌లు జైళ్లలోనే జరిగాయి. అవి కూడా ఎక్కువగా గుయాక్విల్‌లోనే జరిగాయి.డచ్‌అథారిటీకూడా ఇటీవలే ఎనిమిది టన్నులకొకైన్‌ను ఒక కంటైనర్‌నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. అరటిపళ్ల లోడుతో ఈక్వెడార్‌నుంచి బయలుదేరిన ఈ భారీవాహనాన్ని ఫ్రెంచ్ అధికారులు స్వాధీనం చేసుకోవడంతో ఈక్వెడార్‌లోని డ్రగ్‌మాఫియా ఏ స్థాయిలో ఉందో తెలుస్తోంది. 2022లో ఈక్వెడార్‌లో సగటు హత్యలరేటు రెట్టింపుఅయింది.అంతకుముందు ఏడాది లక్షజనాభాలో 25 మంది హతులవుతుంటే గతఏడాది ఈసంఖ్య 50ని దాటేసింది.ఇపుడు ఈ డ్రగ్స్‌మాఫియా రాజ్యంలోజరుగుతున్న అధ్యక్ష ఎన్నికలు ఇపుడు అశాంతిని రేకెత్తించాయి. అత్యయికస్థితి లో ఎన్నికలు నిర్వహించడంకూడా సందిగ్ధమేనని తెలుస్తోంది. అంతేకాకుండా పెచ్చుమీరిపోయిన డ్రగ్ మాఫియా కన్నుసన్నల్లో లేకపోతే ఎవ్వరికైనా ఇదేగతిపడుతుందన్నట్లుగా ఇపుడు అధ్యక్షరేసులో ఉన్న జర్నలిస్టు అభ్యర్థి హత్య స్పష్టంచేస్తోంది.జర్నలిస్టు విల్లావిసెన్సియో మాజీ అధ్యక్షుడు కొర్రి పాలనతీరును తూర్పారబట్టి అనేక కేసుల్లో చిక్కుకున్న ఈజర్నలిస్టు కొంతకాలం పెరూలోతలదాచుకున్నాడు. ఆ తర్వాత 2017 నుంచి 137సీట్లు ఉన్ననేషనల్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ప్రస్తుతంరేసులో ఉన్న ఎనిమిది మందిలో విల్లావిసెన్సియో టాప్‌రేసులోకి వచ్చారు. అంతేకాకుండా డ్రగ్స్,అవినీతిపై నిరంతరపోరాటం చేస్తామని ముందునుంచీ చెపుతూ వస్తున్నందునే ఆయన్ను డ్రగ్ మాఫియా ప్రత్యేకించి పొరుగుననే ఉన్న కొలంబియా, పెరూదేశాల మాఫియాశక్తులుహతమార్చినట్లు ఇతర అభ్యర్థులుప్రకటించారు.ఈక్వెడార్‌లో హత్యలు కొత్తేమీ కాదు. గతనెలలోనే మాంటా నగర మేయర్ హత్య జరిగింది.గత ఫిబ్రవరిలోనే ప్యూర్టో నగరంలో మేయర్ అభ్యర్థిని కాల్చివేసారు.ఇలా చెప్పు కుంటూపోతే పెద్ద జాబితాయే ఉంది.కానీ మరో రెండువారాల్లో ఎన్నికలు జరుగుతున్న తరుణంలో హటాత్తుగా ఒక జర్నలిస్టు అధ్యక్ష అభ్యర్థిని కాల్చివేయడం చూస్తుంటే డ్రగ్‌మాఫియా ప్రత్యక్ష హస్తం ఉందనే స్పష్టం అవుతోంది.●

# ఆహార భద్రతకు సుస్థిర సేద్యం



పతకమూరు దామోదర్ ప్రసాద్

సంపన్న పారిశ్రామిక దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలతో ఏర్పడిన గ్రూప్ -20 దేశాధినేతలు, ప్రభుత్వాధిపతుల అగ్రనాయక సమావేశం వచ్చే సెప్టెంబర్ 9-10 తేదీలో మనదేశ రాజధాని కొత్త ఢిల్లీలో జరగనున్నది. అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, జపాన్, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా, ఆస్ట్రేలియా వంటి అభివృద్ధి చెందిన సంపన్న పారిశ్రామిక దేశాలతోపాటు భారత్, అర్జెంటీనా, ఇండోనేషియా, దక్షిణాఫ్రికా, కొరియా, సౌదీ అరేబియా, టర్కీ, బ్రెజిల్, మెక్సికో వంటి 19 వర్ధమాన దేశాలతోపాటు యూరోపియన్ యూనియన్ (ఇయు) జి-20 బృందంలో సభ్యదేశాలుగా ఉన్నాయి. ఇన్నేళ్లుగా వేర్వేరు సభ్యదేశాలు యేటేటా జి-20 అధినేతల సమావేశానికి అధ్యక్షత వహించగా ఈ యేడాది భారత్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహించనున్నది. మహా ఉపనిషత్‌లోని 'వసుధైక కుటుంబం' అనే మహావాక్యం స్ఫూర్తితో ప్రపంచ దేశాల మధ్య శాంతి, సుహృద్భావాలను, పరస్పర సహకారాన్ని, సామరస్యాన్ని, ఐక్యతను పెంపొందించే ఉదాత్త లక్ష్యంతో యేడాదిపాటు జి-20 కార్యక్రమాలను నిర్వహించాలని భారత్ సంకల్పించింది. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్ లక్ష్యంగా సభ్యదేశాలు ముందుకు సాగాలని, అధ్యక్ష స్థానం నుండి భారత్ పిలుపు ఇవ్వనుంది. అంతర్జాతీయ ఆర్థిక సమస్యలు, వాతావరణ మార్పుల వల్ల ఉత్పన్నమైన సమస్యల పరిష్కారం, సుస్థిర సాధన అనే జి-20 గ్రూప్ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకుపోనుంది. జి-20 సభ్యదేశాలు ప్రపంచమొత్తం ఉత్పత్తిలో 80 శాతం వాణిజ్యంలో 75 శాతం వాటా కలిగి, 60శాతం భూవిస్తీర్ణంతో ప్రపంచ జనాభాలో మూడింట రెండువంతులు కలిగి ఉంది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో అత్యంత ప్రాముఖ్యం వహిస్తున్నాయి. సుస్థిరసేద్యం ద్వారా ప్రపంచ దేశాలకు ఆహారభద్రత సమకూర్చే లక్ష్యంతో వ్యవసాయ కార్యాచరణ బృందాన్ని ఏర్పాటు చేయాలని 2011లో ఫ్రాన్స్‌లోని కేన్స్‌లో జరిగిన జి-20 అగ్రనాయక సభలో నిర్ణయించారు. ఇటీవలి సంవత్సరాలలో కరోనా మహమ్మారి ప్రబలిన కారణంగా లాక్‌డౌన్‌లు, ప్రయాణ, సరకుల రవాణాపై ఆంక్షలు, ఆరోగ్యసమస్యల కారణంగా వాతావరణంలో సంభవిస్తున్న ఒడిదుడుకుల వల్ల పంట దిగుబడులలో వస్తున్న మార్పుల వల్ల అంతర్జాతీయసరఫరా గొలుసు తెగిపోయి ఆహార ధరల్లో తీవ్ర మార్పులు రావడం తెలిసిందే. అందువల్ల ఈసేద్యపు రంగంలో పంటల ఉత్పత్తిలో సంభవించే ఒడిదుడుకులను ఎదుర్కోవడానికి సమస్యల పరిష్కారానికి తగిన కార్యాచరణ కార్యక్రమాన్ని చేపట్టాలని జి-20 దేశాల బృందం భావిస్తోంది. ధరిత్రిపై మానవ, జంతు, వృక్ష జీవజాలం, సూక్ష్మజీవాళి పరస్పర ఆధారిత మనుగడను, విశాల విశ్వంలో వాటా ప్రాధా న్యాన్ని జి-20 మరింత నొక్కి వక్కాణించనుంది. జి-20 దేశాల అధికారులు, మంత్రులు, వర్కింగ్ గ్రూపులు యేడాదిపాటు వివిధ స్థాయిల్లో విపులంగా చర్చించి ఆమోదించిన అంశాల ఆధారంగా రూపొందించిన ప్రకటనను కొత్త ఢిల్లీలో జరిగే అగ్రనాయక సభ ముగింపు సమావేశంలో ఆమోదించి ప్రకటన విడుదల చేస్తారు. భారత్ 2022 డిసెంబర్1వ తేదీన స్వీకరించిన జి-20 అధ్యక్ష బాధ్యతలు 2023 నవంబర్ 30న ముగుస్తాయి. భారత వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2023 ఫిబ్రవరి 13 నుండి 15 వరకు ఇండోర్‌లో జరిగిన సమావేశంలో మార్చి 20-31 మధ్య ఛండీఘర్‌లో జరిగిన సమావేశంలో, ఏప్రిల్ 17-19 తేదీలలో వారణాసిలో జరిగిన జి-20 వ్యవసాయం ప్రతినిధుల సమావేశం, జూన్ 15-17 వరకు జరిగిన



...వ తేదీన జి-20 విదేశాంగ ...త్రుల సమావేశాన్ని ప్రధాని ...మోడీ ప్రారం భించారు. ...ంచ యుద్ధానంతరం ప్రపంచ ...విఫల మైందని నిర్దేశించుకున్న ... అమలులో వైఫల్యాలవల్ల అభి...ద్ధి చెందుతున్న దేశాలపై తీవ్ర ...భావం పడిందని, సంఘర్షశక్తుల ...ధ్య సమతుల్యత సాధన ద్వారా ...ద్ధాలు సంఘాలను నివారించడం, ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం అనేద్విముఖలక్ష్యాల సాధనలో వైఫల్యముందని ప్రధాని మోడీ అన్నారు. ధరిత్రిపై వాతావరణ వైవిధ్యం, మానవ, జంతు, వృక్ష, సూక్ష్మజీవజాలాల వైవిధ్య పరిరక్షణ ప్రధానాంశాలుగా జి-20 అగ్రనాయక సభ జరగనుంది.

వ్యవసాయ ముఖ్య శాస్త్రవేత్తలు, జూన్ 15-17 వరకు జరిగిన జి-20వ్యవసాయ మంత్రుల సమావేశాలలో ఆహార భద్రత, ప్రపంచ విలువ గొలుసులో అంతరాలు వాతావరణ మార్పుల వల్ల పంటల ఉత్పాదకత పడిపోవడం, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చేపట్టవలసిన చర్యల గురించి, ఆర్థిక స్థిరత్వం, సుస్థిరాభివృద్ధికి చేపట్టవలసిన కార్యాచరణ గురించి చర్చించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల సరఫరాకు అంతరాయం కలగడం వల్ల ఉత్పన్నమైన ఆహార భద్రతా సమస్యలు, పరిష్కారం గురించి ఆహార నష్టాలను, వృధాను అరికట్టడానికి, నేలలు, నీటి సంక్షోభం గురించి జీవవైవిధ్యాన్ని కాపాడటం, సేద్యపు రంగంలో అత్యాధునిక శాస్త్ర, సాంకేతిక ప్రక్రియలను ప్రవేశపెట్టడం ద్వారా సత్ఫలితాలను సాధించాలని ఈ సమావేశాలలో అభిప్రాయపడ్డారు. జి-20 అధ్యక్షస్థానం వహిస్తూ 'వసుధైక కుటుంబం' అనే విశాల భావనను భారత్ పెంపొందిస్తుంది. అంటే ప్రపంచ మానవాళి అంతా ఒకే కుటుంబం వంటిదని సమిష్టి శ్రేయస్సు, సౌభ్రా తృత్వ భావన పెంపొంది, సమస్యల పరిష్కారం జరగాలని భారత్ కోరుకుంటోంది. పచ్చదనాన్ని పెంపొందించడం, మొక్కల పెంపకం, అడవుల అభివృద్ధి, వాతావరణ మార్పుల వల్ల కలిగే ఒడిదుడుకులను ఎదుర్కోవడానికి ఆర్థిక కార్యాచరణ, సత్వర సమ్మిళిత సుస్థిరాభి వృద్ధి సాధన జి-20 ప్రాధాన్య లక్ష్యాలుగా ఉన్నాయి. జి-20 సందేశాన్ని 75 ప్రముఖ విద్యాసంస్థలు, 100 చారిత్రక ప్రాచీన కట్టడాల వద్ద లోగోలు అమర్చడం, జనభాగస్వామ్య కార్యకలాపాలు, నాగాలాండ్ హోంబల్‌ఉత్సవాలలో భారత్ జి-20 అధ్యక్షత ఆరంభమైంది. ప్రముఖ సైకతశిల్పి శ్రీ సుదర్శన్ పట్నాయక్ పుని బీచ్‌లో జి-20 లోగోను ఎప్పటికప్పుడు వివిధ కార్యక్రమాలను ప్రతిబింబించే ఆకర్షణీయ సైకత శిల్పాలను నిర్మించి జి-20 ప్రాముఖ్యతను ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు. ఆసియా ఆర్థిక సంక్షోభం దరిమిలా 1999లో జి-20 దేశాల బృందం ఏర్పడింది. యేడాదికోసారి అగ్రనాయక సమావేశాలు జరుగుతాయి. ప్రపంచంలో యూరోపియన్ యూనియన్ ఆరుశాతం జనాభా 18.5 శాతం జిడిపి కలిగి ఉండగా,అమెరికా ఒక్కటే ప్రపంచ జిడిపిలో 24 శాతం కలిగి ఉంది. జి-20 సమావేశాల సందర్భంగా వివిధ నగరాలలో సాంస్కృతిక ప్రదర్శనలు, యువత కార్యక్రమాలను నిర్వహించారు. జి-20 ప్రతినిధులు వివిధ కేంద్రాలను సందర్శించారు. మార్చి2వ తేదీన జి-20 విదేశాంగ మంత్రుల సమావేశాన్ని ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. రెండోప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ పాలన విఫలమైందని నిర్దేశించుకున్న లక్ష్యాల అమలులో వైఫల్యాలవల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలపై తీవ్ర ప్రభావం పడిందని, సంఘర్షశక్తుల మధ్య సమతుల్యత సాధన ద్వారా యుద్ధాలు సంఘాలను నివారించడం, ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం అనేద్విముఖలక్ష్యాల సాధనలో వైఫల్యముందని ప్రధాని మోడీ అన్నారు. ధరిత్రిపై వాతావరణ వైవిధ్యం, మానవ, జంతు, వృక్ష, సూక్ష్మజీవజాలల వైవిధ్య పరిరక్షణ ప్రధానాంశాలుగా జి-20 అగ్రనాయక సభ జరగనుంది. జాతీయ అభివృద్ధి స్థాయిలో వ్యక్తిగత జీవన స్థాయిలలో సుస్థిరాభివృద్ధి సాధన, స్వచ్ఛమైన పచ్చదనం పరిరక్షణ, సముద్ర సంపద, జీవజాలం పరిరక్షణ గురించి వివిధ నగరాలలో జరిగిన జి-20 అధికారులు శాస్త్రవేత్తలు, మంత్రుల సమావేశాలలో చర్చించారు. అవినీతి నిర్మూలన, సేద్యం, సంస్కృతి పరిరక్షణ, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ నెలకొల్పడం, అభివృద్ధి, విద్య, విపత్తుల నివారణ, ఉద్యోగ ఉపాధికల్పన, పర్యావరణం- వాతావరణ పరిరక్షణ, స్వచ్ఛ ఇంధనం, అభివృద్ధి, ఆరోగ్యం,వాణిజ్యం పెట్టుబడులు, పర్యాటకాభివృద్ధి ప్రధానాంశాలుగా జరుగుతున్న చర్యలపై జి-20 అగ్రనాయక సమావేశం స్పష్టమైన తీర్మానాలు, ప్రకటనలతో దిశానిర్దేశనం చేయనున్నది. ●

# పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధానిగా అన్వర్ ఉల్ హక్ కాకర్



**ఇస్లామాబాద్, ఆగస్టు12:** పాకిస్థాన్ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. పాక్ సెనేటర్ అన్వర్ ఉల్ హక్ కాకర్ ఎన్నికలకు ముందు తాత్కాలిక ప్రధానిగా ఎంపికయ్యారు. పాకిస్థాన్ తాత్కాలిక ప్రధానమంత్రిగా బలూచిస్తాన్ అవామీ పార్టీ సెనేటర్ అన్వర్ ఉల్ హక్ కాకర్ ఎంపికైనట్లు ప్రధానమంత్రి కార్యాలయం శనివారం వెల్లడించింది. పదవీ విరమణ చేసిన ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, నేషనల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు రాజా రియాజ్ ఈ రోజు జరిగిన సమావేశంలో తాత్కాలిక ప్రధాని పదవికి కాకర్ పేరుపై ఏకాభిప్రాయానికి వచ్చిన తర్వాత ఈ ప్రకటన వచ్చింది. ప్రధాని నివాసం వెలుపల జరిగిన పరిణామాన్ని రియాజ్ మీడియాకు తెలియజేశారు. ఆగస్టు 13న తాత్కాలిక ప్రధానిగా కాకర్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా రెండు రోజుల క్రితం పాకిస్థాన్ పార్లమెంట్ అయిన నేషనల్ అసెంబ్లీ రద్దు అయిన విషయం తెలిసిందే. సాధారణ గడువుకు మూడు రోజుల ముందే జాతీయ అసెంబ్లీని రద్దు చేస్తున్నట్లు అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీ ప్రకటించారు. ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సిఫారసు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దాంతో, పాకిస్థాన్‌లో జనరల్ ఎలక్షన్స్‌కు రంగం సిద్ధమైంది. ఒకవేళ గడువు ముగిసిన తరువాత పార్లమెంట్ రద్దు అయితే, రద్దు అయిన 60 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే, గడువు ముగియడానికి ముందే జాతీయ అసెంబ్లీని రద్దు చేసినందువల్ల, నిబంధన ప్రకారం ఎన్నికల నిర్వహణకు మరో నెల అదనంగా సమయం లభిస్తుంది. అంటే సభ రద్దు అయిన నాటి నుంచి 90 రోజుల్లోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. దీంతో నవంబర్‌లో పాక్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. మరోవైపు ఇటీవల పాక్‌లో జనగణన పూర్తయిన నేపథ్యంలో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాల్సి ఉంది. ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయిస్తే ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే అవకాశముంది. ఇక, ఆర్థికంగా కూడా పాకిస్థాన్ అత్యంత కఠిన పరిస్థితులను ఎదుర్కొంటోంది. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయి. మరోవైపు, విపక్ష నేత, పిటిఐ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ అవినీతి కేసులోదోషిగా తేలి జైలు శిక్ష అనుభవిస్తున్నారు.

# సస్పెన్షన్‌పై అధిర్‌రంజన్ కోర్టుకు..



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** లోక్‌సభనుంచి తనను సస్పెండ్‌చేయడంపై కాంగ్రెస్ సభా పక్షనేత అధిర్‌రంజన్‌చౌదరి సుప్రీంకోర్టుకు వెళ్లనున్నారు. ఇందుకు సంబంధించి న్యాయనిపుణులతో చర్చలుజరుపుతున్నారు. ముందురోజే అంటే పార్లమెంటు సమావేశాలు చివరిరోజు అధికారపక్షం ఆయన సస్పెన్షన్‌కు నోటీసు ఇచ్చింది. దీనితో స్పీకర్ వెంటనే సస్పెండ్‌చేస్తున్నట్లుప్రకటించారు. ప్రధానిమోడీని కించ పరిచారని, నీరవ్‌మోడీగా పేర్కొన్నారంటూ అధికారపక్షం మండిపడింది. తనను కుట్రపూరితంగా మాత్రమే సస్పెండ్ చేసారని, మోడీపై తాను చేసిన వ్యాఖ్యల్లో ఎక్కడా కించ పరిచేవిధంగా లేదని స్పష్టంచేసినా అధికారపక్షం తనను సస్పెండ్ చేసిందంటూ విమర్శలతో ధ్వజమెత్తారు. అంతేకాకుండా ఇదే విషయమై తనకు న్యాయంకోసం ఇపుడు ఆయన సుప్రీం తలుపులు తట్టనున్నారు. అధికారపక్షం వ్యవహరించిన తీరునుచూస్తుంటే ముందు నన్ను ఉరితీసి ఆ తర్వాత విచారణచేస్తున్నట్లుగా ఉందన్నారు. ప్రతిపక్ష వాణిని తొక్కిపెట్టేందుకు అధికారపక్షం ఇపుడు కొత్తఎత్తుగడ వేస్తోందని విమర్శించారు. అయితే స్పీకర్‌పట్ల గౌరవం ఉందని, ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకించంలేదన్నారు. ఇలాంటిపరిస్థితిపై కోర్టుకువెళ్లాల్సివస్తే తాను వెళ్లేందుకు సైతం వెనుకాడబోనని అన్నారు. అధిర్‌రంజన్‌చౌదరి బెంగాల్‌లోని బర్హంపూర్ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే సుప్రీంకు వెళ్లాలా లేక ఎక్కడికి వెళ్లాలన్నది న్యాయనిపుణులతో చర్చలుజరుపుతున్నామని సత్వరమే కోర్టుకువెళతానని చెప్పారు. మణిపూర్‌మినహాయిస్తే దేశంలోని అన్ని అంశాలపైనా మాట్లాడతారని, మణిపూర్‌పై మాత్రం ఆయన నీరవ్‌గా కూర్చుంటారని వ్యాఖ్యానించారు. నీరవ్ అంటే మౌనం అని ఆయనకు సైతం తెలిసినదేనని, తాను మోడీని కించపరిచేవిధంగాఏమీ అనలేదని ఆయన వివరించారు. పార్లమెంటరీ భాషను అతిక్రమించినట్లయితే స్పీకర్ ఆ పదాలను రికార్డులనుంచి తొలగిస్తారని అన్నారు. ఒకటి రెండు పదాలే అప్రజాస్వామికమని, అన్‌పార్లమెంటరీ పదాలని భావించి తనను సస్పెండ్ చేసారన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఇపుడు వారే కించపరిచారన్నారు.

# మణిపూర్‌లో ఇంటర్నెట్ పునరుద్ధరించాలని హైకోర్టు సూచన

**ఇంఫాల్, ఆగస్టు 12:** మణిపూర్‌లో నిషేధించిన ఇంటర్నెట్‌ను పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మొబైల్ ఇంటర్నెట్‌ను ప్రారంభించేందుకు కేసులవారీగా గత సంఘటనలను సమీక్షించి చర్యలు తీసుకోవాలని మణిపూర్ హైకోర్టు సూచించింది. మణిపూర్ హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులమేరకు డేటా లీకేజి అనేది లేదని, ఇతర నంబర్లకు వెళ్లిన సంఘటనలు లేవని స్పష్టంచేఇసంది. దీనితో మణిపూర్ హైకోర్టు ప్రభుత్వం తాము గతంలో జారీచేసిన మార్గదదర్శకాలు పాటించిందని, అందువల్ల ఇంటర్నెట్ లీజ్ లైన్‌ను పునరుద్ధరించడం, ఫైబర్ టు హోం కనెక్షన్లపు కూడా కేసుల వారీగా విశ్లేషించి అనుమతించాలని, అయితే ఆంక్షలతోకూడిన అనుమతులు జారీచేయాలని సూచించింది. అంతేకాకుండా ప్రభుత్వం క్రమేపీ మొబైల్ ఇంటర్నెట్‌ను పునరుద్ధరించాలనిసూచించింది. గతనెలలో ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అన్ని డివైస్‌లకు సోషల్ మీడియా అప్లికేషన్‌లను బంద్ చేసింది. అంతేకాకుండా లాగిన్ ఐడి, పాస్‌వర్డ్‌లనుప్రతిరోజూ మార్చేయాలని ఇంటర్నెట్ సేవలందిచే సంస్థలకు ఆదేశాలిచ్చింది. అలాగే వర్చువల్‌ప్రైవేట్ నెట్‌వర్క్‌సేవలను కూడా మొబైళ్లపై లేకుండాచేసింది. ఇక కేబుల్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లను మణిపూర్‌ప్రభుత్వం అనుమతించింది. అందులోనూ ఈ సేవలు స్టాటిక్ ఐపి అడ్రస్‌లకు మాత్రమేనని పరిమితం చేయడంతో విమర్శలు వచ్చాయి. దీనితో ఇపుడు తాజా హైకోర్టు సూచనలతో కేసులవారీగా సమీక్షించి మొబైల్ ఇంటర్నెట్‌ను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తంచేసింది.

# పాక్, చైనాకు కౌంటర్ సరిహద్దులకు మిగ్ 29



**శ్రీనగర్, ఆగస్టు 12:** పాకిస్థాన్, చైనా నుంచి ముప్పును ఎదుర్కొనేందుకు భారత్ సరిహద్దులను మరింత పటిష్టం చేస్తోంది. ఇందులో భాగంగా జమ్మూకశ్మీర్‌లోని వ్యూహాత్మక శ్రీనగర్ ఎయిర్‌బేస్ వద్ద అధునాతన మిగ్ 29 యుద్ధ విమానాలను మోహరించింది. ఇప్పటివరకు ఈ ఎయిర్‌బేస్‌లో మిగ్ 21 స్క్వాడ్రన్ విధులు నిర్వహించగా ఇప్పుడు వాటి స్థానంలో మిగ్ 29 యుద్ధ విమానాలను దింపింది. డిఫెండర్ ఆఫ్ ది నార్త్‌గా పిలిచే మిగ్ 29 స్క్వాడ్రన్ చైనా, పాక్ నుంచి వచ్చే ముప్పును సమర్థంగా అడ్డుకోగలదని వాయుసేన దళాలు చెబుతున్నాయి. కశ్మీర్ లోయ మధ్యలో శ్రీనగర్ ఉంటుంది. మైదానాల కంటే ఎత్తులో ఉంటుంది. సరిహద్దులకు సమీపంలో ఉండే ఎయిర్‌బేస్‌ల్లో వేగంగా స్పందించే విమానాలను మోహరించడం ఉత్తమం. అవి దీర్ఘశ్రేణి క్షిపణులను మోసుకెళ్లేవయితే మరింత వ్యూహాత్మకంగా ఉంటుంది. మిగ్ 29కు ఈ సామర్థ్యాలన్నీ ఉన్నాయి. రెండువైపులా ముప్పులను ఇది ఎదుర్కోగలదు అని భారత వాయుసేన పైలట్ స్క్వాడ్రన్ లీడర్ విపుల్ శర్మ వెల్లడించారు. సాధారణంగా సరిహద్దుల్లో శత్రువుల నుంచి ముప్పు ఎదురైనప్పుడు యుద్ధ క్షేత్రాల్లో ఫస్ట్ రెస్పాండర్స్‌గా మిగ్‌లను వినియోగిస్తారు. ఇందుకోసం కశ్మీర్‌లోయలో గత కొన్నేళ్లుగా మిగ్ 21లు విధులు నిర్వర్తిస్తున్నాయి. 2019లో బాలాకోట్‌లోని పాక్ ఉగ్రవాద శిబిరాలపై భారత్ వైమానిక దాడులు చేపట్టిన తర్వాత పాక్ మనపైకి ఎఫ్16తో దూసుకొచ్చింది. అప్పుడు మిగ్ 21 వేగంగా వెళ్లి దాన్ని కూల్చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం మిగ్21లను దశలవారీగా ఉపసంహరించుకుంటున్న నేపథ్యంలో శ్రీనగర్ ఎయిర్‌బేస్‌లో మిగ్ 29ను మోహరించారు. మిగ్ 21తో పోలిస్తే మిగ్ 29లో అత్యాధునిక ఫీచర్లున్నాయి. ఇవి దీర్ఘ శ్రేణి ఎయిర్‌టు ఎయిర్ క్షిపణులు, ఎయిర్ టు గ్రౌండ్ ఆయుధాలను మోసుకెళ్లగలవు. అంతేగాక వీటిల్లో ఉండే నైట్ విజన్ గాగుల్స్ ఫీచర్‌తో చిమ్మచీకట్లోను వీటిని ఉపయోగించే వీలుంటుంది. ఇక గాల్లోనే ఇంధనం నింపే సామర్థ్యం ఉండటంతో సుదీర్ఘ దూరానికి వీటిని పంపించవచ్చని అధికారులు తెలిపారు. ఈ ఏడాది జనవరిలోనే వీటిని శ్రీనగర్ ఎయిర్‌బేస్‌కు తరలించగా తాజాగా విధుల్లోకి మోహరించారు.

# మంత్రి సెంథిల్ బాలాజీకి 25వరకూ జ్యుడిషియల్ కస్టడీ

**చెన్నై ఆగస్టు 12:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తమిళనాడు మంత్రి సెంథిల్‌బాలాజీపై శనివారం ఛార్జిషీటును దాఖలుచేసింది. మూడువేల పేజీలకుపైబడి ఉన్న ఛార్జిషీటులో సెంథిల్ బాలాజీ మనీలాండరింగ్‌కు పాల్పడ్డారనేందుకు ఆధారాలున్నాయని వాదించింది. 2021లో మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిధిలో మంత్రి బాలాజీపై ఈడీ కేసులునమోదుచేసింది. చెన్నై



నగర పోలీసులు మూడు కేసులు అప్పటికే నమోదుచేసారు. వాటి ఆధారంగానే ఈడీ దర్యాప్తునుప్రారంభించింది. ఎఐఎడిఎంకెప్రభుత్వంలో 2014లో రవాణా మంత్రిగా ఉన్న కాలంలో ఆతనితోపాటు మరికొందరు ఉద్యోగార్దులనుంచి నియామకాలకోసం లంచాలు వసూలుచేసారన్న ఆరోపణలున్నాయి. రవాణా కార్పొరేషన్ ఉద్యోగాల్లో నియామకాలకు లంచాలు భారీగా వసూలుచేసినట్లు ఆయనపై ఆరోపణలు రావడంతో చెన్నై క్రైమ్‌బ్రాంచ్ కేసులునమోదుచేసింది. ఈ కేసుపై సుప్రీంకోర్టు ఈడీని దర్యాప్తుచేయాలని ముందుకు సాగవచ్చని ఆదేశించడంతో కేసు పలుమలుపులు తిరిగింది. బాలాజీ ఇంటి ఆవరణలు, సన్నిహితుల ఇళ్లలోను ఈడీ సోదాలునిర్వహించింది. ఆయన అధికారిక బంగ్లాలోనే గతజూన్ 14వ తేదీన అరెస్టుచేసింది. అయితే అరెస్టుకు ముందు ఇంటరాగేషన్‌కు సుదీర్ఘ న్యాయపోరాటంచేసిన బాలాజీకి సుప్రీంసైతం ఝలక్ ఇచ్చింది. ఆతర్వాతనే బాలాజీని కస్టడీ ఇంటరాగేషన్‌చేసారు. ఇడి అధికారులు సెంట్రల్‌జైలునుంచి బాలాజీని తమ అధీనంలోకి తీసుకుని శాస్త్రిభవన్‌లోని ఈడి కార్యాలయంలో ఇంటరాగేషన్‌చేసారు. ఆ తర్వాత శనివారం మధ్యాహ్నం ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి ఎస్.అల్లి ముందు హాజరుపరిచారు. ఇడి అధికారులు తనపట్ల వ్యవహరించిన తీరుపై జడ్జి ప్రశ్నలువేసారు. ఈడీపై ఏదయినా ఫిర్యాదులుచేయదలిచారా అని ప్రశ్నించారు. ఇడి అధికారులు తనను గౌరవంగానే చూసారని వారిపై ఫిర్యాదులు లేవని బాలాజీ స్పష్టంచేసారు. ఆ తర్వాత ఆయన జ్యుడిషియల్‌కస్టడీని ఈనెల 25వ తేదీవరకూ పొడిగించారు. అయితే ఈకేసులో ఈడీ అధికారులు ఒక ట్రంకుపెట్టెలో ఛార్జిషీటుతోపాటు ఇతర అన్ని ఆధారాలతో ఉన్న పత్రాలను కోర్టుకు తీసుకువచ్చారు. ఆ తర్వాత మళ్లీ సెంట్రల్‌జైలుకు తరలించారు.

# కాలిబూడిదయిన స్వర్గధామం హవాయి



**హవాయి, ఆగస్టు12:** శతాబ్దాల చరిత్ర కలిగిన ఆ పర్యాటక నగరం ఇప్పుడు బూడిద దిబ్బగా మారింది. ఇల్లు,వాకిలి, చెట్టుచేమా, గొడ్డుగోదా సర్వం మాడిమసైపోయాయి. ఎటు చూసినా కాలిన మృతదేహాలు, దగ్ధమైపోయిన భవనాలతో హృదయవిదారక దృశ్యాలే కనిపిస్తున్నాయి. అమెరికాలో హవాయి దీవులకు స్వర్గధామంగా పిలిచే లహైనా రిసార్టు నగరంలో కార్చిచ్చు మిలిగిన పెను విషాదమిది. ఈ ప్రకృతి విపత్తు ఇప్పటివరకు 67 మందిని బలి తీసుకుంది. హవాయి దీవుల సమూహంలో ఒకటైన మౌయి దీవిలో గల లహైనా పట్టణంలో ఈ కార్చిచ్చు భీభత్సం సుదూరంలో ఏర్పడిన హరికేన్ ప్రభావంతో బలమైన ఈదురుగాలులు తోడై క్షణాల్లోనే పట్టణమంతా విస్తరించింది. చూస్తుండగానే మంటలు చుట్టుముట్టాయి. దీంతో స్థానిక ప్రజలు ప్రాణభయంతో పరుగులు పెట్టారు. రంగంలోకి దిగిన సహాయక సిబ్బంది మంటలను అదుపుచేసేందుకు శ్రమించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. కార్చిచ్చు ధాటికి వేల సంఖ్యలో నివాసాలు, ఇతర భవనాలు కాలిబూడిదయ్యాయి. రోడ్డు మీద నలిపి ఉంచిన వాహనాలు నామరూపాల్లేకుండా దగ్ధమయ్యాయి. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మంటలు చెలరేగుతూనే ఉన్నాయి. వందల సంఖ్యలో పక్షులు, ఇతర జంతువులు మంటల్లో కాలిపోయాయి. ఈ విపత్తులో ఇప్పటివరకు 67 మంది ప్రాణాలు కోల్పోగా శిథిలాల కింద మరింత మంది చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. కార్చిచ్చు కారణంగా వేల మంది నిరాశ్రయులయ్యారు. సర్వం కోల్పోయి తమ భవిష్యత్తు ఏంటో తెలియక అంధకారంలో కూరుకుపోయారు. కార్చిచ్చు గురించి ప్రజలను అప్రమత్తం చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. మంటలు నివాసాల సమీపానికి చేరేముందు హవాయి ఎమర్జెన్సీ మేనేజ్ మెంట్ ఎలాంటి వార్నింగ్ సైరన్లు మోగించ లేదని రికార్డుల్లో తెలిసింది. అందుకు బదులుగా మొబైల్ ఫోన్లు, టివిలు, రేడియో స్టేషన్ల ద్వారా అలర్ట్ సందేశాలు పంపించారట. అయితే అప్పటికే కార్చిచ్చు కారణంగా చాలా చోట్ల విద్యుత్, మొబైల్ సిగ్నల్లు లేకపోవడంతో ప్రజలకు ఈ సందేశాలు చేరలేదని తెలుస్తోంది. దీని వల్లే అధిక ప్రాణ నష్టం వాటిల్లిందని భావిస్తున్నారు.

ఆస్థిపరంగా హవాయి చరిత్రలోనే రెండో అతిపెద్ద విపత్తని అధికారులు పేర్కొన్నారు. మౌయి దీవిలో ఉండే ఈ పట్టణానికి శతాబ్దాల చరిత్ర ఉంది. ఒకప్పుడు హవాయిన్ రాజ కుటుంబం ఇక్కడ నివసించింది. ప్రస్తుతం ఇక్కడే 12 వేల మంది నివాసముంటున్నారు. పర్యాటకంగా ఈ నగరం ప్రత్యేకమైంది.

# పుల్వామాలో జవాన్ ఆత్మహత్య

**శ్రీనగర్, ఆగస్టు 12:** జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాలో ఓ జవాను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విధి నిర్వహణలో శుక్రవారం అర్ధరాత్రి తనను తాను కాల్చుకున్నారు. ప్రాథమిక విచారణలో డిప్రెషన్ వల్లే జవాన్ ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తేలిందని సిఆర్‌పిఎఫ్ అధికారులు తెలిపారు. సిఆర్‌పిఎఫ్ జవాన్ అజయ్ కుమార్ దక్షిణ కశ్మీర్ జిల్లా అవంతిపోరలోని సెయిల్ ఏరియాలోని చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా అజయ్ డిప్రెషన్‌తో బాధపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఎప్పటిలాగే శుక్రవారం విధులు నిర్వహిస్తున్న అజయ్, అర్ధరాత్రి తర్వాత సుమారు 1:55 గంటల ప్రాంతంలో తుపాకీతో తనను తాను కాల్చుకున్నాడు. కాల్పుల శబ్దం విని అక్కడికి చేరుకున్న మిగతా జవాలన్లకు రక్తపుమడుగులో పడి ఉన్న అజయ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని చెప్పారు. అజయ్ మృతిపై విచారణ జరిపిస్తామని సిఆర్‌పిఎఫ్ ఉన్నతాధికారులు తెలిపారు.

# కొత్తబిల్లుల పేర్లను ఇంగ్లీషులోకి మార్చండి

## తమిళనాడు సిఎం స్టాలిన్, ఎంపిల డిమాండ్



**చెన్నై, ఆగస్టు 12:** పార్లమెంటులో ప్రవేశపెట్టిన కొత్త బిల్లులకు హిందీలో పేర్లు పెట్టడంపై తమిళనాడు అధికార డిఎంకె తీవ్ర అభ్యంతరం తెలిపింది. బ్రిటిష్ కాలం నాటి బిల్లుల స్థానంలో కొత్త బిల్లులను ప్రవేశపెట్టిన కేంద్రం వాటికి హిందీపేర్లు పెట్టడంపై డిఎంకె ఎంపి విల్సన్ మాట్లాడుతూ కేంద్రం హిందీని దేశవ్యాప్తంగా నిర్బంధంగా అమలు చేయాలని చూస్తోందని, ఇందుకు నిదర్శనం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మూడు బిల్లులేనని తెలిపింది. ఈ మూడు బిల్లులపేర్లను వెంటనే ఇంగ్లీషులోకి మార్చాలని నిర్బంధ హిందీ అమలు నిలిపివేయాలని ఆయనడిమాండ్‌చేసారు. బలవంతంగా అమలుచేయడం అనేది రాజ్యాంగ విరుద్ధమని విల్సన్ అన్నారు. చెన్నై ఎయిర్‌పోర్టులోనే మీడియాతో మాట్లాడుతూ ఇంగ్లీష్ సార్వజనీనభాషగా కొనసాగుతోందని, అయితేభారత్‌లో విభిన్న సంస్కృతులు విభిన్న భాషలున్నాయని ఈ మూడు బిల్లులు ఇపుడు హిందీలో ఉన్నాయని, ప్రజలకు అర్థంకాని పరిస్థితి నెలకొందని అన్నారు. వాటని ఉచ్చరించడం కూడా కష్టంగానే ఉందని, దీన్నిబట్టిచూస్తే హిందీని బలవంతంగా రుద్దాలనిచూస్తున్నారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా ఈచర్యలు రాజ్యాంగ విరుద్ధమాన్నరు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌కూడా కేంద్ర చర్యలను వ్యతిరేకించారు. విభిన్నభాషలున్న భారత్‌లో భాషా సామ్యవాదాన్ని అనుసరిస్తోందని మండిపడ్డారు. మళ్లీ సామ్రాజ్యవాదానే అనుసరిస్తోందని విమర్శించారు. ఇలా బలవంతంగా హిందీ రుద్దడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని ఆయన అన్నారు.

# ప్రముఖ టివి ఛానల్ ఎడిటర్ అరెస్టు



**ఛండీగఢ్, ఆగస్టు 12:** నూహ్ అల్లర్లలో అసత్యాలను ప్రచారం చేశారనే ఆరోపణలపై హిందీ ఛానల్ సుదర్శన్ టివి ఎడిటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్లను మరింత పెంచేంతగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని పోలీసులు ఆరోపించారు. సుదర్శన్ టివి ఛానల్ ఎడిటర్ ముఖేష్ కుమార్‌ను గురుగావ్‌లో పోలీసులు అరెస్టు చేశారు. అయితే కొంత మంది గుండాలు అతన్ని అరెస్టు చేసినట్లు సుదర్శన్ ఛానల్ పేర్కొంది. దీనిపై వివరణ ఇచ్చిన పోలీసులు, సైబర్ క్రైం విభాగం అరెస్టు చేసినట్లు చెప్పారు. ఆల్ జజీరా ఛానల్ ఒత్తిడి మేరకు గురుగావ్ పోలీసులు హిందు కార్యకర్తల మీద చర్యలు తీసుకుంటున్నారని ట్విట్టర్‌లో ముఖేష్ కుమార్ పోస్టు చేశారు. గురుగావ్ పోలీసులు విదేశీ మీడియా కాల్ చేసిందని ఈ మేరకు హిందువులపై చర్యలు తీసుకుంటున్నారని ఎడిటర్ ఆరోపణలు చేస్తూ పోస్టులు చేశారు. దీనిపై స్పందించిన పోలీసులు, కుమార్ పోస్టులు నిరాధారమైవని కొట్టిపడేశారు. తప్పుదోవ పట్టించే విగా ఉన్నాయని అన్నారు. ఐటి చట్టం కింద అతనిపై చర్యలకు ఉపక్రమించినట్లు చెప్పారు. అయితే విధుల్లో భాగంగా కుమార్ మేవాత్ ప్రాంతానికి వెళ్లినట్లు సుదర్శన్ టివి తెలిపింది. కొందరు దుండగులు ఆయన్ను అరెస్టు చేసినట్లు వెల్లడించింది. పోలీసుల చర్యలను తప్పుబడుతూ సుదర్శన్ టివి ఛానల్ చీఫ్ ఎడిటర్ సురేష్ వాంఖడే ట్వీట్ చేశారు. అయితే కొన్ని గంటల తర్వాత ముఖేష్ కుమార్‌ను విడుదల చేసినట్లు తెలిసింది. హర్యానాలోని నూహ్‌లో జులై 31న అల్లర్లు చెలరేగాయి.


# యాంటీ నీట్ బిల్లును ఎప్పటికీ ఆమోదించలేను

## తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్‌రవి

**చెన్నై, ఆగస్టు 12:** తమిళనాడు ప్రభుత్వం ఏకగ్రీవంగా తీర్మానించి పంపించిన యాంటి నీట్ బిల్లును ఎప్పటికీ ఆమోదించేది లేదని తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి స్పష్టంచేసారు. జాతీయస్థాయిలో ప్రవేశ, అర్హత పరీక్ష భవిష్యత్తుకు ఎంతో మంచిదని గవర్నర్ రవి చెప్పారు. బిల్లుకు క్లియరెన్స్ ఇచ్చేందుకు తానే చివరి వ్యక్తిని అని ఎప్పటికీ క్లియర్‌చేయనని ఆయన అన్నారు. మేధోసంపత్తిపరంగా మన పిల్లలు వెనుకబడినవారన్న మచ్చ రావడం తనకు ఇష్టంలేదన్నారు. పోటీల్లో మన పిల్లలే బెస్ట్ అనిపించేందుకు నీట్ వంటి పరీక్షలు అవసరమన్నారు. ఇప్పటికే మన విద్యార్థులు రుజువుచేసుకున్నారన్నారు. నీట్‌పరీక్షల్లో ఉన్నతస్థాయిలో ఉత్తీర్ణులయినవారితో రాజ్‌భవన్‌లో ముచ్చటించారు. వారిలో ఒక విద్యార్థితండ్రి నీట్ నిషేదించాలనన బిల్లుకు క్లియరెన్స్‌ను ప్రస్తావించారు. దీనిపై గవర్నర్ స్పందిస్తూ ఈ బిల్లుకుఎప్పటికీ క్లితయరెన్స్ ఇవ్వబోనన్నారు. అయినాకానీ ఆ బిల్లు రాష్ట్రపతికి వెళ్లిందని, కేవలం రాష్ట్రపతి మాత్రమే ఈ బిల్లుకు క్లియరెన్స్ ఇచ్చే అధికారాలున్నాయని రవి చెప్పారు. సిబిఎస్‌సి సిలబస్‌తోనే నీట్‌లో ఉత్తీర్ణులవుతున్నారని మన విద్యార్థులు ప్రతిభా వంతులేనన్నారు.

# బిజెపి సనాఖాన్ హత్య

## భర్త అమిత్‌సాహుయే నిందితుడు



**ముంబయి, ఆగస్టు 12:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్ బిజెపి నాయకురాలు సనాఖాన్ పదిరోజులుగా ఆచూకీ గల్లంతయిన కేసులో ఆమె భర్త అమిత్‌సాహును పోలీసులు అరెస్టుచేసారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ఆమెను హత్యచేసినట్లు పోలీసులు నిర్ధారించారు. విచారణలో అమిత్‌సాహు నేరాన్ని అంగీకరించాడని, మరో వ్యక్తిని కూడా సాహుతోపాటే జబల్‌పూర్‌లోనిఘోరా బజార్‌ప్రాంతంనుంచి అరెసుచేసినట్లు నాగ్‌పూర్ పోలీసులు వివరించారు. సాహు మరో వ్యక్తికలిసి సనాఖాన్ మృతదేహాన్ని నదిలోకి విసిరేసారని, దానివల్ల మృతురాలి శరీరాన్ని ఇప్పటికీ రికవరీ చేయలేకపోయినట్లు పోలీసులు తెలిపారు. నాగ్‌పూర్ బిజెపి మైనార్టీసెల్ సభ్యురాలయిన సనాఖాన్ నాగ్‌పూర్‌నివాసి ఆమె జబల్‌పూర్ వెళ్లినతర్వాత పదిరోజులుగా ఆచూకీ లేదని ఆమె కుటుంబసభ్యులు ఫిర్యాదుచేసారు. ఈనెల ఒకటవ తేదీనే సనాఖాన్ జబల్‌పూర్‌లో కనిపించిందని, అక్కడే ఆమె సాహును కలిసేందుకువెళ్లిందని తేలింది. ఖాన్ నాగ్‌పూర్‌కు ఒకప్రైవేటు బస్సులో వెళ్లిందని, తనతల్లికి ఫోన్‌చేసి ఆమె నగరానికి వచ్చినట్లు తెలిపిందని తేలింది. ఆ తర్వాత వెనువెంటనే ఆమె ఆచూకీ గడల్లంతయింది. నాగ్‌పూర్‌పోలీస్ బృందం ఇద్దరు నిందితులను అరెస్టుచేసారు.

# కొండచరియల కింద నలిగిన కారు..ఐదుగురు మృతి

**డెహ్రాడూన్, ఆగస్టు 12:** ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. దాంతో కొండచరియలు విరిగిపడుతున్నాయి. కేదార్‌నాథ్ మార్గంలో ప్రయాణిస్తోన్న కారుపై కొండచరియలు విరిగిపడడంతో ఐదుగురు యాత్రికులు దుర్మరణం చెందారు. రుద్రప్రయాగ జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుల్లో ముగ్గురు గుజరాత్ వాసులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.



అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, తర్సాలి ప్రాంతంలోని గుప్తకశి-గౌరీకుండ్ జాతీయ రహదారి సమీపంలో కొండచరియలు విరిగిపడడంతో 60 మీటర్ల మేర రోడ్డు కొట్టుకుపోయింది. ఆ సమయంలో కేదార్‌నాథ్ వెళ్తున్న యాత్రికుల కారుపై అవి విరిగిపడ్డాయి. దీనిపై సమాచారం అందుకున్న రాష్ట్ర విపత్తు నిర్వహణ సిబ్బంది సహాయ చర్యలు చేట్టారు. తీవ్రంగా ధ్వంసమైన కారు నుంచి ఐదు మృతదేహాలను వెలికితీశారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. భారత వాతావరణ సంస్థ రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు రానున్న మూడు రోజులకు రెడ్ అలర్ట్ జారీచేసింది. ఇక ఈ వర్షాకాలం ప్రారంభమైన దగ్గరి నుంచి వేర్వేరు ఘటనల్లో 58మంది ప్రాణాలు కోల్పోయారని, 37 మంది గాయపడ్డారని, 19 మంది అదృశ్యమయ్యారని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. అలాగే ఆదివారం వరకు హిమాచల్ ప్రదేశ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# ఈఫిల్ టవర్‌కు బాంబు బెదిరింపు



**పారిస్, ఆగస్టు 12:** ప్రఖ్యాత పర్యాటక ప్రదేశంగా ఉన్న ఫ్రాన్స్ ఈఫిల్ టవర్‌కు బాంబు బెదిరింపు రావడంతో ముందస్తు జాగ్రత్తలుగా అధికారులు మొదటి మూడు అంతస్తులనుంచి పర్యాటకులను ఖాళీచేయించారు. ఫ్రాన్స్ లో అత్యంతప్రముఖ పర్యాటక కేంద్రం అయిన పారిస్ ఈఫిల్ టవర్‌కు గత ఏడాది 6.2 మిలియన్ల పర్యాటకులు వచ్చారని సమాచారం. బాంబు ఉందన్న హెచ్చరి కలతో బాంబు డిస్పోజల్ సిబ్బంది వెనువెంటనే ఆప్రాంతాన్ని చుట్టుముట్టి తనఃఈలుచేసారు. సమీపంలోనే ఉన్న రెస్టారెంట్‌లోకూడా తనిఖీలుచేసారు. ఈఫిల్ టవర్ కింది భాగం, మొదటి మూడు అంతస్తుల నుంచి సందర్శకులను తరలించామని అధికారులు చెప్పారు. ఈ టవర్‌పై నిర్మాణ పనులు 1887 జనవరిలో ప్రారంభించారు. 1889 మార్చి 31వ తేదీకల్లా పూర్తిచేసారు. 18890లో నిర్వమించిన ప్రపంచ జాతాలో సుమా20 లక్షలమంది సందర్శకులు ఈఫిల్ టవర్ చూసేందుకు వచ్చినట్లు సమాచారం.

# 28న ఎన్టీఆర్ చిత్రంతో రూ.100నాణెం ఆవిష్కరణ

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రంతో రూపొందించిన రూ.100 నాణెంను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆవిష్కరిస్తారు. ఈ నాణెం ముద్రణకు గతంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హైదారాబాద్‌లో మింట్‌కు ఆదేశాలు జారీ చేసారు. 50శాతం వెండి. 40శాతం రాగి. 5శాతం నికెల్, 5శాతం రాగితో ఈ నాణెం రూపొందింది.

అధికారికంగా ఈ నాణెంను రాష్ట్రపతి భవన్‌లో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ద్రౌపది ముర్మ ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ కుటుంబ సభ్యులను రాష్ట్రపతి ఆహ్వానించినట్లు సమాచారం. మొత్తంగా 100మంది ఈ కార్యక్రమానికి హాజరవుతారని ఏపీ బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంద్రేశ్వరి తెలిపారు. ఇది ఎన్టీఆర్‌కు లభించిన విశేషగౌరవం అన్నారు. తమ విజ్ఞప్తిని మన్నించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఎన్టీఆర్ కుమార్తెగా తన తండ్రికి దక్కిన అరుదైన గౌరవంగా తాను భావిస్తున్నట్లు తెలిపారు.

# ఎన్‌సిఇఆర్‌టి కొత్త సిలబస్ కమిటీలో సుధామూర్తి



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** జాతీయ స్థాయిలో మూడో తరగతి నుంచి 12వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు, ప్రణాళికలను ఖరారు చేసేందుకు ది నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ది నేషనల్ సిలబస్ అండ్ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కమిటీ పేరుతో 19 మంది సభ్యులను నియమించింది. దీనికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఛాన్సరల్ మహేశ్ చంద్ర పంత్ నేతృత్వం వహించనున్నారు. ఈ కమిటీలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుధామూర్తి, ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ బిబేక్ దేబ్‌రాయ్, ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడు సభ్యుడు సంజీవ్ సన్యాల్, ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంత కర్త చాము కృష్ణశాస్త్రి, సంగీత దర్శకుడు శంకర్ మహదేవన్ తదితరులకు ఎన్‌సిఇఆర్‌టి స్థానం కల్పించింది. పాఠశాల సిలబస్‌ని రూపొందించడంతో పాటు, 3 నుంచి 12వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అభివృద్ధి చేసే అధికారం ఎన్‌ఎస్‌టిసికి ఉంటుంది. అంతేకాకుండా 1,2 తరగతుల ప్రస్తుత పాఠ్యపుస్తకాలను సవరించేందుకు కూడా తగిన సూచనలు సలహాలు ఇవ్వవచ్చు.

ఎన్‌ఎస్‌టిసి అభివృద్ధి చేసిన పాఠ్యపుస్తకాలు, పాఠ్యప్రణాళికలను ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించి పంపిణీ చేస్తుంది. జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా పాఠశాలల్లో పాఠ్యాంశాల సవరణకు సంబంధించిన వివరాలను ది నేషనల్ కర్కిలమ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు జులై 28న పంపించింది. ఈ నేపథ్యంలోనే ఎన్‌సిఇఆర్‌టి ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఎన్‌ఎస్‌టిసిలో కమిటీలో సభ్యుడైన చాము కృష్ణశాస్త్రి భారతీయ భాషా సమితి అధిపతిగా కూడా సేవలందిస్తున్నారు. భారతీయ భాషలను ప్రమోట్ చేయడంలో ఈ సమితి కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఎన్‌ఎస్‌టిసి కార్యనిర్వహణలో సాయం చేసేందుకు వీలుగా నేషనల్ ఓవర్‌సైట్ కమిటీ పేరుతో ఎన్‌సిఈఆర్‌టి మరో కమిటీని కూడా ఏర్పాటు చేసింది. దీనికి సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ పంజాబ్ ఛాన్సరల్ జగ్‌బిర్ సింగ్ నేతృత్వం వహిస్తారు.

# పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాల్సిందే

## కుటుంబసభ్యులతో పాతపెన్షన్ సాధన సాకార సభకు హాజరు

## పాల్గొన్న 54 సంఘాల ప్రతినిధులు

## చలో హైదరాబాద్‌ను నిర్వహించిన సిపిఎస్ ఎంప్లాయీస్ యూనియన్




**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంట్రీబ్యూటరీ పెన్షనన స్కీమ్(సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌నే అమలు చేయాలని సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. పాత పెన్షన్‌ను స్కీమ్‌ను రద్దు చేస్తే తాము మీతోపాటే ఉంటామని సీపీఎస్ ఉద్యోగులు స్పష్టం చేశారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ శనివారం ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్‌తోపాటు 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెద్ద సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాతపెన్షన్ అమలు చేసే సత్తా ఉన్న సీఎం కేసీఆర్‌కు మాత్రమే ఉందని సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి తెలంగాణ రాష్ట్రం మరోసారి దేశానికి దిక్సూచి కావాలని అన్నారు. సీపీఎస్ చేపట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సీపీఎస్ ఉద్యోగులు. వారి సంఘాలు సంపూర్ణ మద్ధతు ప్రకటించాయని తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 16 రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల గుండా పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను నిర్వహించారు. అనంతరం శనివారం ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగులు ఏకమై .. సీపీఎస్‌ను రద్దు.. పాత పెన్షన్ పునరుద్ధరణ కల్పించాలని, అభీ నహితో కభీ నహి నినాదంతో ఏకమయ్యారని తెలిపారు. అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సంపూర్ణ మద్ధతుతో ముక్తకంఠంతో సీపీఎస్ రద్దు చేయాలని కోరారు. రాష్ట్రంలో 1.72 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల జనగళం ప్రభుత్వానికి తెలిసేలా ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టుఉ స్థితప్రజ్ఞ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రద్దు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ కావాలని ఆయన అన్నారు. ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రద్దు పరచి పాత పెన్షన్ అమలు చేసేలా ఉత్తర్వులు ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్ఎస్‌డీఎల్‌తో ఒప్పందాన్ని ధిక్కరించి నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి తమ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని సీపీఎస్‌ను రద్దు చేసిన ప్రభుత్వాలు ప్రకటించాయని స్థితప్రజ్ఞ తెలిపారు.

## ఫాక్స్‌కాన్ మరో 400 మిలియన్ డాలర్ల పెట్టుబడి

### మంత్రి కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 12:** గతంలో కుదుర్చుకున్న 150 మిలియన్ డాలర్ల ఒప్పందానికి మరొక 400 మిలియన్ డాలర్లు జోడిస్తూ మొత్తం 550 మిలియన్ డాలర్లు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నట్లు ఫ్యాక్స్‌కాన్ సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రపంచ ప్రముఖ సర్వీస్ ప్రొవైడర్ సంస్థ ఫ్యాక్స్‌కాన్‌తో తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న స్నేహాన్ని గురించి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. ఫాక్స్‌కాన్ గ్రూప్‌తో తమ స్నేహం స్థిరంగా ఉందంటూ మంత్రి కెటిఆర్ ట్విట్టర్ (ప్రస్తుతం ఎక్స్) వేదికగా వెల్లడించారు. ఇరువురు పరస్పర కట్టుబాట్లను అందజేస్తూ ఉంటారని స్పష్టం చేశారు. గతంలో ఉన్న 150 మిలియన్ డాలర్ల పెట్టుబడితో సహా ఇప్పుడు మొత్తం 550 మిలియన్ డాలర్ల పెట్టుబడితో తెలంగాణలోకి ఫాక్స్‌కాన్ సంస్థ అడుగుపెడుతోందని మంత్రి కెటిఆర్ ఎక్స్(ట్విట్టర్)లో ట్వీట్ చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో తమ వాగ్దానాలను నెరవేర్చడానికి ఫాక్స్‌కాన్ సంస్థ సిద్ధంగా ఉందని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. ఫాక్స్‌కాన్ గ్రూప్‌తో తమ స్నేహం స్థిరంగా ఉంటుందని, ఇరువురు పరస్పర కట్టుబాట్లను అందజేస్తూ ఉంటామని మంత్రి కెటిఆర్ ట్విట్టర్ ద్వారా తెలిపారు. గతంలో ఉన్న 150 మిలియన్ డాలర్ల పెట్టుబడితో సహా ఇప్పుడు మొత్తం 550 మిలియన్ డాలర్ల పెట్టుబడితో తెలంగాణలోకి ఫాక్స్‌కాన్ సంస్థ అడుగుపెడుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమ వాగ్దానాలను నెరవేర్చడానికి ఫాక్స్‌కాన్ సంస్థ సిద్ధంగా ఉందన్నారు.

## టెట్‌కు 1,95,568 మంది దరఖాస్తు

### 16 వరకు స్వీకరణ

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)కి దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. ఇప్పటి వరకు 1,95,568 దరఖాసులు వచ్చాయి. వాటిలో పేపర్-1కి 60,645 రాగా.. పేపర్-2కి 10,007 వచ్చాయి. రెండు పేపర్లకు 1,24,916 దరఖాస్తులు వచ్చాయి. టెట్‌కి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 16 వరకు స్వీకరించనున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 1న టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 2 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. టెట్ పరీక్షను సెప్టెంబరన 15న నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 15న పేపర్-1 పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇక పేపర్-2ను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే.

## గ్రూప్-2 పరీక్షను 3 నెలలు వాయిదా వేయాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఎం నేత తమ్మినేని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులు వివిధ పోటీ పరీక్షలను రాస్తున్న నేపథ్యంలో ఈ నెల 29,30 తేదిల్లో నిర్వహించాలని నిర్ణయించిన గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకి ఆయన శనివారం లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక ఉద్యోగాల భర్తీ కోసం వరుసగా నోటిఫికేషన్లను ఇచ్చిందని.. రాష్ట్రంలోని నిరుద్యోగులు ఆయా పరీక్షలకు సిద్ధమవుతున్నారని తమ్మినేని గుర్తు చేశారు. గ్రూప్-1 పరీక్ష పేపర్ లీక్ కావడం వలన మళ్లీ పరీక్షను నిర్వహించారని గుర్తు చేశారు. దాంతోపాటుగా ఇతర పోటీ పరీక్షలకు కూడా ప్రిపేర్ అవుతున్నందున సమయం దొరకక అభ్యర్థులు తీవ్ర ఖందోళనలో ఉన్నారని తమ్మినేని సీఎంకి రాసిన లేఖలో పేర్కొన్నారు.

ఇప్పటికే నిర్ణయించిన విధంగా గ్రూప్-2, గురుకుల పోస్టుల భర్తీ, జేఎల్, డీఎల్, పాలిటెక్నిక్ లెక్చరర్స్, హాస్టల్ వార్డెన్స్ పరీక్షలు ఆగస్టు 3 నుంచి 30 వరకు జరుగుతున్నాయని చెప్పారు. వాటిలో ఒక్కో సిలబసన వేర్వేరుగా ఉండటంతో ఏదో ఒక పరీక్షకు మాత్రమే అభ్యర్థులు సన్నద్ధం కావాల్సిన పరిస్థితి ఉందన్నారు. గ్రూప్-2 పరీక్షలోని మూడో పేపర్(ఎకానమీ)లో గతంలోని సిలబస్‌కు అదనంగా 70 శాతం కలిపారని.. ఇది ప్రిపేర్ కావడానికి కూడా కొంత సమయం కావాలని లేఖలో తమ్మినేని సీఎంని కోరారు. పేపర్ లీకేజీ ఘటనతో మూడు నెలలు మానసిక ఆవేదనతో ఉన్న నిరుద్యోగులు సరిగా చదవలేకపోయారని అన్నారు. వయస్సు రీత్యా కొంత మంది అభ్యర్థులకు ఇదే చివరి నోటిఫికేషన్ అని.. దీనికితోడు వచ్చే నెలలో టెట్ పరీక్ష కూడా ఉందని తమ్మినేని గుర్తు చేశారు. ఇన్నీ పరీక్షలు ఒకేసారి నిర్వహించడం వల్ల తమకు అర్హతలున్నప్పటికీ ఉద్యోగ అవకాశాన్ని కోల్పోతున్నామని అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారని.. వారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని గ్రూప్-2 పరీక్షను కనీసం 3 నెలల పాటు వాయిదా వేసి.. నిరుద్యోగులు బాగా సిద్ధం కావడానికి అవకాశం కల్పించాలని సీఎం కేసీఆర్‌కి రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, కల్లెపల్లి సుందర్ తదితరులు

## బిసి డిమాండ్లే లక్ష్యంగా 2024 ఎన్నికలు : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీలు బిసిలకు 50శాతం సీట్లు కేటాయించాలని 2024 ఎన్నికలు బిసిడిమాండ్లే లక్ష్యంగా సాగుతాయని, బిసిడిమాండ్లకు మద్దతివ్వని పార్టీలను ఓడిస్తామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు,ఎంపి ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు శనివారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధక్షతన జరిగిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 24రోజులుగా బిసిడిమాండ్లపై ఢిల్లీలో ఆందోళన చేపట్టి ..ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి వివిధ బిసిడిమాండ్లపై విధాన ప్రకటన చేయాలని కోరినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పాలకులు బిసిలకు విద్యా, ఉద్యోగ ,ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో అన్యాయం చేస్తున్నారని దేశజనాభాలో 56శాతం ఉన్న బిసిలకు 75సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో ఇంకా వివక్షకు గురికావడం దౌర్భాగ్యమన్నారు. ఢిల్లీలో ప్రధాని మోదీ, ఉపారాష్ట్రపతి జగదీష్‌దన్‌కర్, కేంద్రమంత్రులు, ప్రతిపక్షనేతలు, 94మంది ఎంపిలను కలిసి చర్చలు జరిపిపామని వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలపాత్రకీలకం కాబోతుందని కృష్ణయ్య పేర్కొన్నారు. ఈసందర్భంగా బిసి సంక్షేమసంఘం నేషనల్ సెక్రటరీగా కల్లెపల్లి సుందర్‌ను నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బిసి నాయకులు కోట్ల శ్రీనివాస్, వేముల రామకృష్ణ, అంగిరేకుల వరప్రసాద్, డా.కె శ్రీనివాస్, శ్రీనివాస్‌యాదవ్, పగిళ్ల సతీష్, లింగయ్య, రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.



మాజీమంత్రి గీతారెడ్డిని కలిసిన పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

## మాజీమంత్రి గీతారెడ్డిని పరామర్శించిన పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ (అడ్డగుట్ట), ఆగస్టు 12, ప్రభాతవార్త :** పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాజీమంత్రి గీతారెడ్డిని శనివారం ఆమె నివాసంలో కలిశారు. కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న గీతారెడ్డిని కలిసి పరామర్శించారు. త్వరగా ఆమె ఆరోగ్యం కుదుట పడాలని ఆకాంక్షించారు. పార్టీకి సంబంధించిన విషయాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

## నేడు కాంగ్రెస్ ఆదివాసీ గిరిజన మహాసభ

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజన మహాసభ ఆదివారం జరుగనున్నదని టిపిసిసి ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ తెలిపారు. గాంధీభవన్ లో ఉదయం 11 గంటలకు ప్రకాశం హాల్ వేదికగా ఈ సమావేవం జరగుతుంది. ఏఐసిసి ఆదివాసి చైర్మన్ శివాజీరావ్ మోగే తెలంగాణ ఏఐసిసి ఇంచార్జీ మాణిక్యంఠాక్రే, టిపిసిసి ప్రసిడెంట్ రేవంత్‌రెడ్డి,సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క, ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్,ఎమ్మెల్యే పోడెం వీరయ్య, దనసరి అనసూయ(సీతక్క), మాజీ మంత్రి పోరిక బలరామ్‌నాయక్, గతంలో వివిధ హోదాల్లో ప్రజాప్రతినిధులుగా పనిచేసిన నాయకులు పాల్గొంటారు.

### 25న యాదవ యుద్ధభేరి

రాజకీయాల్లో యాదవులకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్‌తో సమావేశం నిర్వహిస్తున్నట్లు యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్ తెలిపారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ఈ సభకు ఆహ్వానించామని టిపిసిసి ఉపాధ్యక్షుడు సీతారాములు యాదవ్ తెలిపారు. తెలంగాణలో యాదవులకు 22 ఎమ్మెల్యే పదవులు,7 ఎమ్మెల్సీ 3లోకసభ, 2 రాజ్యసభ స్థానాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.బడ్జెట్‌లో 18శాతం నిధులు యాదవులకు కేటాయంచాలని కోరారు. ఆర్ లక్ష్మన్‌యాదవ్, తోటకూర జంగయ్య, బీర్లఐలయ్య, గజ్జిభాస్కర్, తాంద్ర శ్రీనివాస, రఘురాం, మంజూలత, లలిత తదితరులు రేవంత్‌ను కలిసిన బృందంలో వున్నారు.

## బస్ ట్రాకింగ్ యాప్ గమ్యం ప్రారంభం

### మహిళల భద్రతకు ఫ్లాగ్ ఏ బస్ ఫీచర్ : ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** బస్ ట్రాకింగ్ యాప్ గమ్యం ప్రారంభమైంది. ప్రయాణికులు ఎలాంటి ఇబ్బంది పడకుండా బస్ ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు ఈ యాప్‌ను ఆర్టీసీ యాజమాన్యం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు దీనికి సంబంధించి శనివారం హైదరాబాద్‌లో సంస్థ ఎండి సజ్జనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రెండేళ్లుగా ప్రయాణీకులకు ప్రజా రవాణా వ్యవస్థను దగ్గర చేసేందుకు పలు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. స్మార్ట్ ఫోన్ ద్వారా బస్సు ఎక్కడ ఉందో, ఎప్పుడు వచ్చిందో ఈ గమ్యం యాప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు.




ప్రస్తుతం ఆర్టీసీకి చెందిన 4,170 బస్సులకు ట్రాకింగ్ సదుపాయం కల్పించామని చెప్పారు. పల్లె వెలుగు మినహా అన్ని బస్సులకు ఈ సదుపాయం అందు బాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. కాగా మహిళా ప్రయాణికుల భద్రతలో భాగంగా గమ్యం యాప్‌లో ఫ్లాగ్ ఏ బస్ అనే సరికొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకవచ్చినట్లు వెల్లడించారు. రాత్రి 7 నుండి తెల్లవారు జాము 6 గంటల వరకూ ఫ్లాగ్ ఏ బస్ ఫీచర్ అందుబాటులో ఉంటుందన్నారు. యాప్‌లో వివరాలు నమోదు చేయగానే తమ స్మార్ట్ ఫోన్‌లో గ్రీన్ లైట్ వెలుగుతుందని, దీన్ని డ్రైవరు వైపునకు చూపగానే బస్‌ను ఆపుతారని పేర్కొన్నారు, అత్యవసర పరిస్థితుల్లో ఎస్ఓఎస్ బటన్ ద్వారా సంస్థ కాల్ సెంటర్‌ను సంప్రదించే సదుపాయం ఉందని, డయల్ 100, 108కు కూడా అనుసంధానం చేసినట్లు చెప్పారు. బస్ బ్రేక్ డౌన్, వైద్య సహాయం, రోడ్డు ప్రమాదం తదితర వివరాలు ఈ యాప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చన్నారు.

## ఎంసెట్ ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌కు నేడు తుదిగడువు

- మొత్తం 84.31 శాతం సీట్ల కేటాయింపు
- 13,139 సీట్లు ఖాళీ

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో చేరడం కోసం నిర్వహించిన ఎంసెట్ కౌన్సెలింగ్ ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయింది. సీటు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరడానికి నేటి(ఆదివారం) వరకు అవకాశం కల్పించారు. సీట్ల కేటాయింపు ఈ నెల 9న చేపట్టారు. సీట్ల కేటాయింపు సందర్భంలో ఈనెల 12 వరకు కాలేజీల్లో చేరడానికి అవకాశం కల్పించినప్పటికీ.. మరో రోజు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో మొత్తం ఎంసెట్ కౌన్సెలింగ్‌లో 82,976 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో పాల్గొన్నారు. రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో 83,766 సీట్లు అందుబాటులో ఉన్నాయి. సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ వరకు 62,738 మంది కాలేజీల్లో చేరారు. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌కు 35,757 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఫైనల్ ఫేజ్ ముగిసే సరికి రాష్ట్రంలో 83,766 సీట్లకు గానూ 70,627 సీట్ల కేటాయింపు చేశారు. మొత్తం కన్వీనర్ సీట్లలో 84.31 శాతం సీట్లు కేటాయింపు చేశారు. మరో 13,139 సీట్లు ఖాళీగా ఉన్నాయి. యూనివర్సిటీ కాలేజీల్లో 1012, ప్రైవేటు యూనివర్సిటీల్లో 254, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 11,873 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఆప్షన్లు ఇచ్చినప్పటికీ 2575 మంది సీట్ల కేటాయింపు చేయలేదు. రాష్ట్రంలో 3 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు 27 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. 5480 సీట్లు ఈ డబ్ల్యూఎస్ కోటాలో భర్తీ కాలేదు.

## మళ్లీ కిలో రూ.25కు పడిపోయిన టమాటా

### కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ నుండి భారీగా దిగుమతి

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** తెలంగాణలో టమాటా ధరలు మరింత పడిపోయాయి. ఇప్పటి వరకూ కిలో 50 నుండి 63 రూపాయలు ఉన్న టమాటా ధర తాజాగా 25 రూపాయలకు తగ్గిపోయింది. ప్రస్తుతం హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కిలో టమాటా 25 రూపాయల నుండి 30 రూపాయల వరకూ ధర పలుకుతోంది. రానున్న రోజుల్లో ఇది మరింత దిగజారే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కర్నాటక, బెంగుళూరు, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, అనంతపురం తదితర ప్రాంతాల నుండి రాష్టానికి భారీగా టామాటా రావడంతో వాటి ధర తగ్గిందని వ్యాపారులు చెబుతున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాలైన రంగారెడ్డి, వికారాబాద్, మెదక్ నుండి కూడా టమాటా అధికంగా వస్తోంది.

కాగా తెలంగాణలో మొన్నటి వరకూ బహిరంగ మార్కెట్‌లో కిలో 200 రూపాయలు పలికిన టమాటా గత నాలుగు రోజులు నుండి 150 రూపాయల నుండి 120 రూపాయలకు తగ్గింది. బుధవారం గుడిమల్కాపూర్ మార్కెట్ రోడ్లులో కిలో టమాటా 50 రూపాయలకు విక్రయించారు. ఇక్కడ రెండు రోజుల క్రితం మొదటి రకం టమాటా కిలో 90 రూపాయలు అంటూ బోర్డు పెట్టి మరీ వ్యాపారులు విక్రయించారు. అది మరో 40 రూపాయలు తగ్గి ఇప్పుడు 50 రూపాయలకు పడిపోయింది. ఇక హైదరాబాద్ మెహిదీపట్నం రైతు బజార్‌లో సోమ, మంగళవారాల్లో కిలో టమాటా 63 రూపాయలుగా ధర ఉంది. ఈ నేపథ్యంలో మరోసారి ఇప్పుడు 25 రూపాయల నుండి 30 రూపాయలకు తగ్గిపోవడంతో సామాన్యులు ఊపిరి పీల్చుకుందున్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న పోకల శేఖర్, ఎం.సక్కుబాయి తదితరులు

## స్పౌజ్ -నాన్‌స్పౌజ్ బదలీలు ఒకే విధానంలో చేపట్టాలి

### తెలంగాణ నాన్‌స్పౌజ్ టీచర్స్ అసోసియేషన్

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** స్పౌజ్, నాన్‌స్పౌజ్ బదిలీలు ఒకే విధానంలో చేపట్టాలని తెలంగాణ నాన్‌స్పౌజ్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోకల శేఖర్, ఎం.సక్కుబాయిలు కోరారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్పౌజ్ బదలీల్లో పాయింట్ల విధానం వల్ల తాము నష్టపోతున్నామన్నారు. దంపతులుగా ఉన్న ఉపాధ్యాయులకు పాయింట్లు కేటాయించడంతో వారు పట్టణ, మున్సిపల్, మండల హెడ్‌క్వార్టర్లను ఎంచుకుని విధులు నిర్వహిస్తున్నారని దీంతో మిగిలిపోయిన గ్రామీణ ప్రాంతాలను నాన్‌స్పౌజ్‌కు కేటాయిస్తున్నారన్నారు. అందిరికీ ఒకే విధానం చేపట్టడం ద్వారా ఉపాధ్యాయులందరికీ న్యాయం జరుగుతుందని ఈదిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కోశాధికారి మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు, బధిరుల సమస్యలను పరిష్కరించాలి

### 21న చలో సెక్రటేరియట్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు, బధిరుల సమస్యలను వెంటనే చర్యలు తీసుకోవాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లభనేని ప్రసాద్, వి.భారతి, ఉపాధ్యక్షుడు కాటమోని వెంకటేశ్ డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో 21న నిర్వహించతలపెట్టిన చలో సెక్రటేరియట్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగిందంది. దివ్యాగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించడానికి రాష్ట్ర స్థాయిలో ఉన్న వివిధ సంఘాలతో కలిసి రౌండ్‌టేబుల్ సమావేశాన్ని 12న బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో దివ్యాంగులు ఈ సమావేశానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులకు దివ్యాంగుల బంధ్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, నిరుద్యోగ దివ్యాంగులకు, నిరుద్యోగ భృతి కింద రూ.4వేల ఇవ్వాలని, స్వయం ఉపాధి కోసం రూ.5లక్షల ఆర్థిక సహాయం చేయాలని, 4 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని, అన్ని శాఖలలో 4శాతం రిజర్వేషన్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దివ్యాంగులకు సంబంధించిన సమస్యలను చర్చించి ప్రభుత్వం దృష్టికి ఆయా సమస్యలను తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ మహాధర్నా ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.



చలో సెక్రటేరియట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన దృశ్యం

## కాంగ్రెస్‌కు దూరమైన బిసిలు

### ఢిల్లీలో మీడియాతో పొన్నాల లక్ష్మయ్య

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** తెలంగాణలో 1983 నుంచి వెనుక బడిన తరగతుల కులాలకు చెందినవారు కాంగ్రెస్‌కు దూరమైనారని అందుకే సగం స్థానాలు కూడా గెలవలేకపోయిందని మాజీ టిపిసిసి అధ్యక్షుడు పొన్నల లక్ష్మయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఆయన మీడియా మాట్లాడుతూ కాంగ్రెస్ సగం స్థానాలు కూడా గెలవలేకపోవడానికి కారణం లోతుగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల సమయంలో సీట్లు ఇచ్చామంటే సరిపోతుందా పార్టీలో ముందు నుంచి భాగస్వామ్యం చేయాలని ఆయన అన్నారు. ఎన్నికలు జరిగే 40 రోజుల ముందు టిపిసిసి అధ్యక్ష పదవి ఇచ్చారని కొద్ది రోజుల్లోనే ఎన్నికలు ఎదుర్కొనాల్సి వచ్చిందని ఆయన గుర్తుచేసుకున్నారు. సిఎం కెసిఆర్ తెలివిగా దళిత ముఖ్యమంత్రి, గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ దళితులకు మూడెకరాలు భూమి అనే హామితో నమ్మించారు. తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అనే ఆలోచనలు తీసేయడానికి ఆయన ఇప్పటికి సంక్షేమ పథకాలతో జనాన్ని మభ్యపెడుతున్నారని తప్పుడు వాగ్ధానాలతో కెసిఆర్ అధికారం సాధిస్తున్నారని పొన్నాల ఆరోపించారు. ఎన్నికల ఫలితాలు బిసిలు కాంగ్రెస్‌కు దూరమైనారని తెలపడానికి ఒక తూనికరాయిగా ఆయన వర్ణించారు.




# టి20 సిరీస్ సమంచేసిన టీమిండియా

## తొమ్మిది వికెట్ల తేడాతో భారత్ జట్టు గెలుపు

**లాడర్‌హిల్(ఫ్లోరిడా), ఆగస్టు 12 :** వెస్టిండీస్ వర్సెస్‌భారత్ జట్లమధ్య జరిగిన నాలుగో టి20 మ్యాచ్‌లో విండీస్‌జట్టు భారీ స్కోరుచేసింది. తొలుత బ్యాటింగ్‌చేసి 178 పరుగులుచేసిన విండీస్‌లో బ్యాటర్లు మెరుపులు మెరిపించారు. షిమ్రాన్ హెట్మెయిర్ 39 బంతుల్లో 61 పరుగులుచేసి భారీ స్కోరుకు బాటలువేసాడు. ఈమ్యాచ్‌లో గెలవాలన్నా, సిరీస్‌ను సమంచేయాలన్నా 179 పరుగులు టీమిండియా చేయాల్సి ఉంది. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన టీమిండియా జట్టు వ్యూహాత్మకంగా ఆడి గెలుపును సాధించింది. ఓపెనర్‌గా వచ్చిన యశస్విజైస్వాల్ 48 బంతుల్లో 83 పరుగులుచేసాడు. మూడు సిక్స్‌లు 11 ఫోర్లతో సెంచరీకి చేరువగా వచ్చాడు. ఇక శుభ్‌మన్‌గిల్ 15.3వ ఓవర్‌లో ఔట్ అయ్యాడు. అప్పటికి 77 పరుగులుచేసాడు. షైహోప్‌కు క్యాచౌట్ అయ్యాడు. మరో యువ బ్యాటర్ తిలక్‌వర్మ రెండు బంతులకుగాను మూడు పరుగులేచేసాడు. నువ్వానేనా అనట్లు సాగిన ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్ ఇద్దరూ కూడా అర్ధశతకాలు బాది స్కోరును వంద దాటించేసారు. కేవలం ఒకే ఒక్క వికెట్ నష్టానికిగాను 17 ఓవర్లలోనే నిర్ణీత లక్ష్యాన్ని ఛేదించేసారు. టీమిండియా మొత్తం 179 పరుగులుచేయడంతో తొమ్మిది వికెట్లు తేడాతో 18 బంతులు మిగిలి ఉండగానే గెలుపు సాధించింది. దీనితో ఐదు టి20ల సిరీస్‌ను 2-2 స్కోరుతో సమంచేసింది. ఇపుడు ఇక చావోరేవో అన్నట్లు సాగే చివరి టి20పై ఇపుడు రెండు టీమ్‌లు దృష్టిసారించాల్సి ఉంటుంది.

భారత బౌలర్లలో అర్షదీప్‌సింగ్ మూడు కుల్దీప్‌యాదవ్ రెండు వికెట్లుతీసారు. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లనష్టానికి 178 పరుగులుచేసింది. విండీస్ టీమ్‌లో షైహోప్ 29 బంతుల్లో 45 పరుగులు స్కోర్‌చేయడం కలిసొచ్చింది. పిచ్‌పరిస్థితులను ఎంచుకుని తొలుత బ్యాటింగ్ తీసుకుంది. ఆదినుంచే వ్యూహాత్మక దాడిచేసింది. అక్షర్‌పటేల్‌వేసిన తొలి ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో సిక్స్ ఫోర్ సాయంతో 14 పరుగులురాగా కైల్‌మేయర్స్‌నుఅర్షదీప్ రెండో ఓవర్‌లోనే వెనక్కిపంపించాడు. ఆరవ ఓవర్‌లోబ్రాండన్‌కింగ్ వికెట్ కోల్పోయిన విండీస్ పవర్‌ప్లేను 55/2తో ముగించింది. అదే ఓవర్‌లో పూరన్; కెప్టెన్ పోవెల్‌ను కూడా పెవిలియన్‌కు పంపించాడు. ఏడు ఓవర్లకు నాలుగు వికెట్లునష్టపోయి 57 పరుగులుమాత్రమేచేసింది. 19 ఓవర్లవరకూ నెట్టుకొచ్చిన విండీస్ 161 పరుగులుచేయగా చివరి ఓవర్‌వేసిన అర్షదీప్ 17 పరుగులిచ్చాడు. దీనితో విండీస్ 178 పరుగులు భారీ స్కోరుచేసింది.

# ఆర్టీసి ఉద్యోగుల వివరాల సేకరణ

## 16 నుండి ప్రమోషన్లు, బదలీలు బంద్

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేసే ప్రక్రియలో భాగంగా సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను అందివ్వాలని రాష్ట్ర సర్కార్ సంస్థ యాజమాన్యాన్ని ఆదేశించింది. యూనిట్ల వారీగా ఉద్యోగుల వివరాలను సమగ్రంగా పంపాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 16వ తేదీ నాటికి ఎవరు ఎక్కడ, ఎంత మంది పని చేస్తున్నారన్న వివరాలు పంపాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం రాష్ట్రంలోని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లు, రీజనల్ మేనేజర్లకు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తూ త్వరిత గతిన వివరాలు సేకరించి పంపాలని పేర్కొంది. ఇదే సమయంలో ఈ నెల 16వ తేదీ నుండి ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతుల ఉండవని స్పష్టం చేసింది.

# రెస్క్యూ టీంకు చిక్కిన ఎలుగుబంటి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** శుక్రవారం రాత్రి 11 గంటల నుండి శనివారం మధ్యాహ్నం 12 గంటల వరకు కరీంనగర్ వాసుల కంటిమీద కునుకు లేకుండా చేసిన ఎలుగుబంటి ఎట్టకేలకు చిక్కింది. శనివారం రేకుర్తిలో సంచరిస్తున్న ఎలుగుబంటిని పట్టుకునేందుకు ప్రత్యేకంగా యానిమల్ రెస్క్యూ వ్యాన్‌తో వచ్చిన టీం దానిని పట్టుకునేందుకు శతవిధాల ప్రయత్నించింది. చివరకు రేకుర్తి పాత గ్రామ పంచాయితీ గుట్ట పొదల్లోకి చేరిన ఎలుగుబంటికి రెస్క్యూ టీం గన్ సాయంతో మత్తు ఇంజక్షన్ ఇచ్చారు. దీంతో కొద్దిసేపటి తరువాత ఎలుగుబంటి మత్తులోకి చేరుకున్నదని నిర్ధారించుకున్న తరువాత రెస్క్యూ టీం దానిని బయటికి తీసుకొచ్చి వ్యాన్‌లో సురక్షిత ప్రాంతానికి తరలించారు.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

## రాష్ట్రంలో మూడు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** పెరిగిన ఉష్ణోగ్రతలతో వేడి వాతావరణం నెలకొన్న ప్రస్తుత తరుణంలో రాష్ట్ర ప్రజలకు చల్లటి కబురుని అందించి వాతావరణ శాఖ. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ తీరంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టం నుండి 4.5 కిలోమీటర్ల నుండి 5.8 కిలో మీటర్ల మధ్యలో ఉపరితల ఆవర్తనం కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆంధ్రప్రదేశ్ తీరానికి ఆనుకుని ఉంది. దీనికి అదనంగా సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి అంతర్గత కర్నాకట నుండి తమిళనాడు మీదుగా కొమరిన్ ప్రాంతం వరకూ విస్తరించి ఉంది. ఇందువల్ల దిగువ స్థాయిలోని గాలులు తెలంగాణ వైపునకు వీస్తున్నాయి. దీంతో దీని ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు తేకపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని వాతావారణ శాఖ వెల్లడించింది.

# పరిస్థితులకు అనుగుణంగా కొత్త కోర్సులు: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 12, ప్రభాతవార్త:** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సిఎం కెసిఆర్ కొత్త కోర్సులు ప్రవేశపెడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేందుకు కృషి చేస్తున్నారని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖల మంత్రి కెటిఆర్ చెప్పారు. శనివారం నిజాం కళాశాలలో క్లాస్ రూమ్ కాంప్లెక్స్-బాయ్స్ హాస్టల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసి మంత్రి మాట్లాడారు. హెచ్‌ఎండిఎ, పట్టణాభివృద్ధి శాఖల నుంచి నిజాం కళాశాలలో క్లాస్ రూమ్స్ కాంప్లెక్స్, బాయ్స్ హాస్టల్‌ల నిర్మాణానికి 18.75 కోట్లను మంజూరు చేశామని మ ంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, హోం శాఖ మంత్రి మహమూద్‌ఆలీ, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ వాణిదేవి, ఓయూ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ డి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ ఓయూ క్యాంపెస్‌లో అడిక్‌మెట్ లింకు రోడ్డుకు 16 కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. విద్యార్థుల అవసరాల మేరకు మరిన్ని అంతస్తులు నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తామని, కేవలం భవన నిర్మాణాలే కాకుండా విద్యార్థులు ఆడుకోవడానికి క్రీడా స్థలాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందువల్ల జి ప్లస్ 15 అంతస్తుల నిర్మాణాలు కూడా నిజాం కళాశాలలో చేసుకోవడానికి అనుమతులు ఇస్తామని కెటిఆర్ చెప్పారు. చారిత్రాత్మకమైన నిజాం కళాశాలను అభివృద్ధి చేస్తూ విద్యా పురోగతికి, విద్యార్థుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. తాను నిజాం కళాశాలలోనే చదువుకున్నానని, తనకు కళాశాలపై ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు.

ఓయూలో మౌలిక వసతుల కల్పనకు 140 కోట్లు ఇప్పటికే కేటాయించామన్నారు. ఒక పత్రిక నిర్వహించిన సర్వేలో ఓయూకు జాతీయ స్థాయిలో 4వ స్థానం రావడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.బీమా తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కెటిఆర్

# ఏఐసిసి అంటేనే అఖిల భారత కరప్షన్ కమిటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 12:** ఏఐసిసి అంటేనే అఖిల భారత కరప్షన్ కమిటీ అని, బిజెపి అంటేనే భ్రష్టాచార్ జనతా పార్టీ అని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ-పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారాక రామారావు విమర్శించారు. 75 సంవత్సరాల భారత చరిత్రలో దేశాన్ని దోచుకున్న తోడు దొంగలే కాంగ్రెస్,బిజెపి పార్టీలు అంటూ ధ్వజమెత్తారు. రెండు పార్టీలే అసమర్థ పాలనకు,అవినీతి ప్రభుత్వాలకు చిరునామా అంటూ మండిపడ్డారు. దశాబ్దాల పాలనా వైఫల్యాల పాపమే దేశానికి, రాష్ట్రానికి శాపమైందని, ఇంకా వెంటాడుతూనే ఉందని ఆరోపించారు.

**బిజెపి అంటేనే భ్రష్టాచార్ జనతా పార్టీ: మంత్రి కెటిఆర్**

మమ్మల్ని నేరుగా ఢీకొనే దమ్ములేక... ఎంఐఎం భుజంపై తుపాకీ పెట్టి బిఆర్‌ఎస్‌ను కాల్చే కుట్ర బిజెపి చేస్తోందని... బిజెపి భుజంపై తుపాకీ పెట్టి బిఆర్‌ఎస్ కాల్చే కుతంత్రం కాంగ్రెస్ చేస్తోందన్నారు. వెన్నుపోటు వారసుడిని నమ్ముకుని వెన్నుముక లేని పార్టీగా కాంగ్రెస్ మిగిలిపోయిందన్నారు. కాంగ్రెస్ ఎంత మొత్తుకున్నా బిఆర్‌ఎస్ అంటేనే భారత రైతు సమితి అని స్పష్టం చేశారు. మేం తెలంగాణ రైతులకు రిస్తేదార్... మేం తెలంగాణ ప్రజలకు వఫాదార్ అని ఈ విషయం ప్రజలకు సైతం తెలు సునన్నారు. బిఆర్‌ఎస్ ప్రతి పథకం దిల్‌దార్ అని, ప్రతి నిర్ణయం దమ్‌దార్ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇమాన్‌దార్ అని, ప్రభుత్వం పూర్తిగా... జిమ్మేదార్ అని తెలిపారు. మా తొమ్మిదేళ్ల పరిపాలన... జోర్‌దార్ అని వచ్చే ఎన్నికల ఫలితాలు ధమాకేదార్... దేశంలోనే తెలంగాణ మోడల్... అసర్‌దార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బేకార్ అని,కాంగ్రెస్ చరిత్ర అంతా భ్రష్టాచార్... కాంగ్రెస్‌ను నమ్ముకుంటే మళ్లీ అంధకారమేనని కెటిఆర్ ట్వీట్ చేశారు.

# సెప్టెంబర్ 6 నుంచి ఐసెట్ కౌన్సెలింగ్


## 8 నుంచి 12 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

## 17న సీట్ల కేటాయింపు

## సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, అగస్టు 12, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఐసెట్-2023 కౌన్సెలింగ్‌ను సెప్టెంబర్ 6 నుంచి ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 6 నుంచి 11 వరకు ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ ప్రకటించారు. సెప్టెంబర్ 8 నుంచి 12 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లను సెప్టెంబర్ 8 నుంచి 13 వరకు ఇచ్చారు. సెప్టెంబర్ 17న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 17 నుంచి 20 వరకు ఆయా కాలేజీల్లో చేరడానికి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను సెప్టెంబరన 22 నుంచి ప్రారంభిస్తారు.

23న సర్టిఫికెట్ వెరిఫికేషన్. 22 నుంచి 24 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పిస్తారు. సెప్టెంబర్ 28న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన వారు సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 29న ప్రైవేటు కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేయనున్నట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ ప్రకటనలో తెలిపారు.



## దేవుని దర్శనానికి వస్తే...

# చిరుతకు చిన్నారి బలి

## తిరుమల కాలినడకమార్గంలో విషాదం

## పోస్టుమార్టమ్ అనంతరం మృతదేహం తరలింపు

## రూ.10లక్షలు నష్టపరిహారం : టిటిడి

**తిరుమల,ఆగస్టు 12ప్రభాతవార్తప్రతినిధి:** మూడునెలల వ్యవధిలో చిరుత దాడి ఘటనలో తాజాగా ఆరేళ్ల లక్షిత బలైంది. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాళెంకు చెందిన ఆరేళ్ల లక్షిత తల్లిదండ్రులు దినేశ్, శశికళ తో కలసి అలిపిరి మెట్లమార్గంలో వేగంగా నడచుకుని రావడం....శుక్రవారం రాత్రి చీకటిపడటంతో 7.30-8గంటల ప్రాంతంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో చిరుతపులి దాడిచేసి లాక్కెళ్లి చంపి తినేయడం విషాదం కలిగించింది. పిల్లలతో కలసి నడకమార్గంలో రావాల్సిన తల్లిదండ్రులు చిన్నారిని ఒక్కదాన్నే ముందుకు నడిపించడం ఇప్పుడు పాప ప్రాణాలు బలితీసుకునేలా మారింది. రాత్రి 8గంటల సమయంలో పాప కనిపించలేదని దాదాపు రెండు గంటలపాటు మళ్లీ మెట్లమార్గంలో క్రిందకు వెళ్లడం, మోకాళ్లపర్వతం వరకు వెదికారు. అయినా తోటిభక్తులతో బాటు కూడా ఆరేళ్ల లక్షిత కనిపించకపోవడంతో వెదుకులాట మొదలుపెట్టారు. రాత్రి 11గంటల వరకు కూడా పాప ఆచూకీ లేకపోవడంతో మోకాళ్లపర్వతం నుండే పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే తిరుమల 2టౌన్ సిఐ చంద్రశేఖర్, పోలీసులు, విజిలెన్స్‌సిబ్బంది 70మంది వరకు సిసికెమేరా ఫుటేజీల ఆధారంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాల్లో గాలించారు. కనీసం ఆచూకీ లేకపోయింది. శనివారం తెల్లవారేలోపు పాప చిరుతపులికి బలై తలను తినేసిన మృతదేహం కనిపించడంతో ఆ తల్లిదండ్రుల కన్నీరుమున్నీరుతో విషాదం అలముకుంది. దేవుని దర్శనం కోసం వచ్చి ఇలా విషాదసంఘటన జరగడంతో ఆ కుటుంబం తల్లడిల్లిపోయింది. గతంలోనూ ఏడాది క్రిందట ఇదే రీతిలో కాలినడక తిరుమలకు వచ్చామని, పాప వేగంగా మెట్లపై నడిచివెళ్లిందని తల్లి బోరున విలపించింది. ఇప్పుడు విధి ఇలా మాకు ఎదురైందని కన్నీటిపర్యంతమైంది. శనివారం ఉదయం తిరుపతి రుయా ఆస్పత్రి మార్చురీలో పాప మృతదేహానికి పోస్టుమార్టమ్ నిర్వహించిన వైద్యులు అనంతరం తల్లిదండ్రులకు అప్పగించి పోతిరెడ్డిపాళెంకు తరలించారు. ఇదిలా ఉండగా తిరుమల ఘాట్‌రోడ్లు,కాలినడక మార్గాలు అటవీప్రాంతంలో ఉండటం, తరచూ చిరుతలు, ఎలుగుబంట్లు,ఏనుగుల సంచారం ఉన్నా కనీసం తగిన రక్షణచర్యలు తీసుకోకపోవడం విచారకరమని భక్తులు వాపోతున్నారు. భక్తుల భద్రతపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**రూ.10లక్షలు నష్టపరిహారం:**

అలిపిరి కాలినడక మార్గంలో తిరుమల దేవుని దర్శనానికి వస్తూ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద చిరుతదాడికి గురై మృతిచెందిన బాలిక లక్షిత కుటుంబానికి 10లక్షలరూపాయలు నష్టపరిహారం అందిస్తామని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు. మృతురాలి కుటుంబసభ్యులు, తల్లిదండ్రులను ఓదార్చారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీహోదా ఇచ్చేందుకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 12, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా దళిత క్రైస్తవులకు ఎస్సీహోదా ఇచ్చేందుకు తక్షణమే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని దళిత క్రైస్తవుల ఎస్సీరిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపకులు ఇజ్రాయిల్ పోచయ్య డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 70 సంవత్సరాలుగా దాగపడ్డ దళిత క్రైస్తవుల ఆర్థిక,విద్య,వైద్య, రాజకీయ, ఉద్యోగ, సాంఘిక సమానత్వ రిజర్వేషన్‌లు, సామాజిక, సమాన హక్కుల సాధన కోసం సమాలోచన సదస్సు జరిగింది. ఈ సదస్సుకుముఖ్యఅతిథిగా హాజరైన ఇజ్రాయిల్ పోచయ్య మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి త్వరలో ప్రతి దళిత క్రైస్తవ కుటుంబం నుంచి ఇంటికి ఒకరుగా ఢిల్లీలో రాష్ట్రపతి, ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సామాజిక న్యాయ శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్‌తో పాటు అన్ని రాజకీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులను కలిసి వివరించడం జరిగిందన్నారు.

# కూతురు తుల్జాభవానికి నోటీసులు పంపిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

## పరువుకు భంగం కలిగేలా మాట్లాడొద్దని సిటీసివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 12:** తన పరువుకు నష్టం కలిగిస్తోందని,తనపై ఆరోపణలు చేయవద్దంటూ జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కోర్టు ద్వారా తన కూతురు తుల్జాభవానిరెడ్డికి నోటీసులు ఇచ్చారు. గత కొన్ని రోజులుగా తన తండ్రిపై తుల్జాభవానిరెడ్డి తీవ్ర అవినీతి ఆరోపణలు చేస్తోన్న విషయం తెలిసిందే. అయితే తనపై ఇష్టారీతిన ఆరోపణలు చేయకుండా నిలువరించేలా కోర్టు ద్వారా ముత్తిరెడ్డి కూతురుకు నోటీసులు జారీ చేశారు. తన పరువుకు భంగం కలిగించేలా కూతురు తుల్జాభవానీరెడ్డి మీడియా ముందుకు వచ్చి మాట్లాడవద్దని, అందుకు తగిన ఆదేశాలు జారీ చేయాలని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. ముత్తిరెడ్డి విజ్ఞప్తిని పరిశీలించిన కోర్టు అనుకూలంగా తీర్పు చెప్పింది. ప్రెస్,మీడియా,వాట్సాప్ ద్వారా ప్రకటలు, యూట్యూబ్,ఇతర ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ద్వారా మౌఖికంగా లేదా రాతపూర్వకంగా ,నేరుగా లేదా పరక్షోంగా మాట్లావద్దని తుల్జాభవానిరెడ్డికి కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.



సమూహా-సెక్యులర్ రైటర్స్ ఫోరం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రముఖ సిననటుడు ప్రకాశ్‌రాజ్ తదితరులు

# మణిపూర్ మండుతుంటే ప్రధాని నిర్లక్ష్యంగా ఉండడం సిగ్గుచేటు: సినీనటుడు ప్రకాశ్‌రాజ్


**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 12, ప్రభాతవార్త:** 100 రోజులుగా మణిపూర్ మండుతుంటే మన స్టేషన్ మాస్టర్(ప్రధానమంత్రి నరేంద్ర మోదీ) ఆ ప్రాంతాన్ని రక్షించుకుందామన్న ఉద్దేశ్యం లేదని, పట్టించుకోవడం లేదని ప్రముఖ సినీ నటులు, రచయిత, సామాజిక ఉద్యమకారుడు ప్రకాశ్‌రాజ్ మండిపడ్డారు. మతం, కులం దేహానికి, దేశానికి ప్రమాదం అని వాటిని వదిలించుకుంటే మంచిదని అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సమూహా-సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆవిర్భావ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రకాశ్‌రాజ్ మాట్లాడుతూ మనం వెడుతున్న దారిలో రక్తం ఉంది, దాని గురించి రాయాలల్సిన బాధ్యత రచయితలు, కవులపై ఉందని అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో సభ్యుల మధ్య చర్చ అంశంపై పోటీ జరిగిందని, దేశంలో ప్రతి ఒక్కరు ఈ అంశాలపై చైతన్యవంతులై ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రశ్నించే సమయం వచ్చిందని చెప్పారు. రచయితలు, కవులు, ప్రతిభావంతులు కలిసి రావడం శుభపరిణామం అని అన్నారు. 100 రోజల మణిపూర్ హింసాకాండ జరుగుతుంటే 10 రోజుల్లో సమావేశాల్లో ప్రతినిధులు కూర్చుని రాజకీయం చేశారేతప్ప మణిపూర్ అంశానికి సంబంధించి ప్రశాంత వాతావరణం నెలకొనే అంశంపై చర్చించకపోగా కేంద్ర ప్రభుత్వం కూడా పెద్దగా శ్రద్ధ చూపకపోవడం దారుణమని అన్నారు. తన జీవితంలో మొట్టమొదటిసారిగా ఈ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న సమయంలో సంతోషంగా లేనని, దేశం గురించి అంతపెద్ద గొప్పగా చెప్పుకోవడానికి ఏమి ఉందని, గొప్పగా ఉన్నామా అని ఆవేదన వ్యక్తం చేశారు.

# భారీ వర్షాలకు తడిసిన సిఎంఆర్ ధాన్యం, బియ్యం

## పలు మిల్లుల్లో నెలకొన్న దుస్థితి

## ఆవేదనలో జిల్లాలోని రైస్ మిల్లర్ల అసోసియేషన్

## ప్రభుత్వం చేయూతనందించాలని కోరుతున్న మిల్లర్లు



**ములుగు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన అతిభారీ వర్షాలకు జనజీవనం అతలాకుతలం కావడంతో పాటు రైతులు నష్టపోవడమే గాక రైస్ మిల్లుల్లో సిఎంఆర్ ధాన్యం, బియ్యం తడిసిపోయాయి. దీనితో మిల్లర్లు తాము ఆర్థికంగా నష్టపోతున్నామని తీవ్ర స్థాయిలో ఆందోళన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండిపోయి అలుగు పోశాయి. వరద నీటి కారణంగా కొన్ని చొట్ల కుంటలు, చెరువుల తెగిపోయాయి. ప్రభాతవార్తకు అందిన సమాచారం మేరకు వారం రోజులు ఎడతెరిపి లెకుండా కురిసిన వర్షాలకు జిల్లాలో కొన్ని మిల్లుల్లో ధాన్యం, బియ్యం సేఫ్‌గా ఉండగా కొన్ని మిల్లుల్లో మాత్రం ఓ మోస్తారుగా నష్టం వాటిల్లింది. అయితే మూడు రైస్ మిల్లుల్లో మాత్రం భారీగా నష్టం జరిగింది. వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని దత్తాత్రేయ రైస్ మిల్లులో సుమారు రూ. 8 నుండి రూ. 10 లక్షల వరకు నష్టం జరిగినట్లు మిల్లు యజమాని వెంకటేశ్వర్ రావు తెలిపారు. వారం రోజుల పాటు కురిసిన వర్షాలలో జూలై 26 న రాత్రంతా కురిసిన కుంభవృష్టికి వెంకటాపూర్ మండలంలో తెలంగాణ రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో వర్షం కురిసింది. మండలంలో పెద్ద చెరువుల్లో ఒకటైన మారేడు గొండ చెరువు నిండి మూడు చోట్ల గండ్లు పడి తెగిపోయింది. అదే రోజు రాత్రి పాలంపేట సమీపంలోని రామప్ప చెరువులోకి 36 ఫీట్ల నీరు చేరుకొని తెల్లవారు జాము నుండే మత్తడి పోసింది. ములుగు జిల్లాలో గోదావరి ఉప్పొంగడంతో పాటు వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. ఈ క్రమంలో పాలంపేటలోని దత్తా త్రేయ రైస్ మిల్లు యాజమాన్యంకు ఖరీఫ్ 2022 సంవత్సరం లో ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 40 వేల బస్తాలు (16 వేల క్వింటాలు) రాగా అందులో నుండి 31 ఏసికెలు ధాన్యం ఆడించి బియ్యం ప్రభుత్వానికి ఇచ్చింది. మిగిలిన 9 ఏసికేలు పెండింగ్‌లో ఉండగా 5 ఏసికేల ధాన్యం, 520 బస్తాల బియ్యం పూర్తిగా తడిచిపోయాయి. రామప్ప గుట్ట పై భాగం నుండి వచ్చిన గుట్ట జాలు, పొలాలకు పడిన గండ్ల నుండి వచ్చిన వరద నీరంతా రైస్ మిల్లులో సుమారు 4 ఫీట్ల వరకు వచ్చింది. మిల్లులో ఉన్న సిఎంఆర్ బియ్యం 220 బస్తాలు నింపగా ఆ బియ్యం, పట్టిన బియ్యం రాశి 300 బస్తాల బియ్యం పూర్తిగా తడిచిపోయాయి. ఎఫ్‌సిఐ పెడుతున్న కొర్రీలు భరించలేక ఇదే మండలంలోని ఆదిత్య ఆగ్రో ఇండస్టీస్ రైస్ మిల్లులో సార్టెక్స్ చేసేందుకు ఒకటిన్నర ఏసీకేల బియ్యం పంపించగా సార్టెక్స్ చేసిన బియ్యం అక్కడ వచ్చిన వరద కాణంగా పూర్తిగా తడిచిపోయాయి. మొత్తంగా కలిసి సుమారు 10 లక్షల వరకు దత్తాత్రేయ రైస్ మిల్లు యాజమాన్యం నష్టపోయింది. అయితే వేసంగిలో తీసుకున్న తక్కువ మొత్తం ధాన్యం 7 వేల బస్తాలు మాత్రం తడువకుండా సేఫ్‌గా ఉన్నాయి. అలాగే గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో గుండ్లవాగు ప్రాజెక్టు నుండి వచ్చిన వరద నీరు భారత్ రైస్ మిల్లు యాజమాన్యం స్థానిక పీఏసీఎస్ గోదాంలో సిఎంఆర్ ధాన్యం నిలువ ఉంచగా వరద నీరు గోదాంలోకి చేరి వేలాది బస్తాల సిఎంఆర్ తడిచిపోవడమే గాక, మిల్లులో బరదాను తడిచిపోయి మొత్తం సుమారు 12 లక్షల వరకు నష్టం జరిగినట్లు తెలిసింది. అలాగే లింగాపూర్ లోని ఆదిత్య ఆగ్రో ఇండస్ట్రీల్‌లోకి వచ్చిన వరద నీటి కారణంగా వేలాది వడ్ల బస్తాలు నీట మునిగి తడిచిపోయి సుమారు రూ. 8 లక్షల వరకు నష్టం జరిగినట్లు మిల్లు యాజమాన్యం పేర్కొన్నారు. జంగాలపల్లి గ్రామంలోని శ్రీ వెంకటసాయి రైస్ మిల్లులో గోదాం రేకులు లెచిపోయి సుమారు 5 లక్షల విలువ చేసే బారదాన్ తడిచి ఖారాబైనట్లు మిల్లు యాజమాన్యం పేర్కొంది. నారాయణగిరి పల్లె రజాక్ రైస్ మిల్లులో వరద నీటి కారణంగా సుమారు 100 బస్తాల సిఎంఆర్ బియ్యం తడిచిపోయాయి రూ. 1 లక్ష 50 వేలు నష్టం జరిగినట్లు మిల్లు యజమాని రజాక్ తెలిపారు.

అలాగే నారాయణగిరి పల్లె గ్రామానికి చెందిన మహాలక్ష్మి ట్రేడర్స్ బుద్ధారం కేరాఫ్ మహాలక్ష్మి ఇండ స్ట్రీ నారాయణ గిరి పల్లెలో వర్షపు నీరు పైపు గుండా బట్టిలోకి చేరి బట్టిలో ఉన్న 3 వేల బస్తాలు తడిచిపోయి, ఎఫ్‌సిఐ క్వాలిటికి గాని, సిఎంఆర్ క్వాలిటికి గాని పనికి రాకుండా పోయాయి, బయట ఉన్న 20 వేల బర్దాను, 3 వేల బస్తాల ధాన్యం, 100 క్వింటాల తవడు తడవడంతో సుమారు 20 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు మిల్లు యజామని నల్లబెల్లి దేవెందర్ రావు తెలిపారు. అసలే ఎఫ్‌సిఐ కొర్రీల కారణంగా సిఎంఆర్ ధాన్యం రిజెక్టు అయి ఇబ్బందుల్లో ఉన్న ఈ తరుణంలో ఇటీవల కురిసిన అతిభారీ వర్షాలు వారికి తీరని నష్టాన్ని కలిగించాయి. విపత్తుల కారణంగా మిల్లర్లకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని తగిన సహాయం అందించాలని పలువురు కోరుతున్నారు.

# తపాడియా మాల్‌లో అగ్నిప్రమాదం

## 5వ అంతస్తులో వ్యాప్తించిన దట్టమైన పొగ, మంటలు

## మూడు సినిమా స్క్రీన్స్ దగ్ధం.. భారీగా ఆస్తినష్టం

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి),ఆగస్టు 12, ప్రభాతవార్త :** నగరంలో వరుస అగ్నిప్రమాదాలు కలకలం రేపుతున్నాయి. ఇటీవల హబ్సిగూడలోని ఓ బ్రాండెడ్ బట్టల దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద ఛాయలు మరువక ముందే చందానగర్‌లో శనివారం ఉదయం ఘోర అగ్నిప్రమాదం జరిగింది. జాతీయ రహదారి పక్కనే ఉన్న తపాడియాకు చెందిన మారుతిమాల్ వద్ద ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించటంతో 5వ భవనసముదాయంలోని అంతస్తులోని మల్టీప్లెక్స్ సినిమాహాలు పూర్తిగా దగ్ధమయ్యింది. మల్టిప్లెక్స్‌లోని 5 స్క్రీన్:లలో 3 పూర్తిగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, డీఆర్‌ఎఫ్ సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకున్నారు. నాలుగు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలు అదుపులోనికి తీసుకువచ్చారు. తపాడియా మాల్‌లోని 6,7 అంతస్థులకు మంటలు వ్యాపి ంచకుండా అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరుగగా, ఆ సమయంలో మాల్‌లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. తపాడియా మాల్ ఇటీవలే ప్రారంభించడబింది.




# తారక్ 'దేవర' మూవీ తాజా సమాచారం



గ్లోబల్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం భారీ చిత్రం 'దేవర' కోసం అందరికీ తెలిసిందే.. మరి దర్శకుడు కొరటాల శివ తారక్ కోసం ఓ సేన్సేషనల్ సబ్జెక్టును రెడీ చేయగా, ఇది హాలీవుడ్ లెవల్ హంగులతో భారీ లెవల్లో తెరకెక్కుతుంది.. దీంతో క్రేజీ హైప్‌ను నెలకొల్పుకున్న ఈచిత్రంపై లేటెస్ట్‌గా అయితే మేకర్స్ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ అందించారు.. ప్రస్తుతం అయితే మేకర్స్ సినిమా పాటలు వర్క్సలో బిజీగా ఉన్నట్టుగా తెలిపారు. ప్రముఖ సాహిత్య రచయిత రామజోగయ్యశాస్త్రి ఈచిత్రానికి ఇపుడు సాంగ్ వర్క్‌న్‌ను స్టార్ట్‌చేసినట్టుగా తాను తెలుపగా మేకర్స్ కూడా దీన్ని కన్ఫర్మ్‌చేశారు.. దీంతో దేవర నుంచి ఓపవర్‌ఫుల్ ఆల్బమ్‌ను సంగీత దర్శకుడు అనిరుధ్ నుంచి అయితే అంతా ఆశిస్తున్నారు.. ఇక ఈ చిత్రంలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించగా, సైఫ్ ఆలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు.. అలాగే ఎన్టీఆర్ ఆర్ట్స్ మరియు యువసుధ ఆర్ట్స్ ఈచిత్రాన్ని నిర్మాణం వహిస్తోంది.

# 'టైగర్ నాగేశ్వరరావు' మాసివ్ ట్రీట్‌కి డేట్ ఫిక్స్

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు' కోసం తెలిసిందే.. మరి సాలిడ్ హైప్ ఉన్న ఈచిత్రాన్ని దర్శకుడు వంశీ తెరకెక్కిస్తుండగా, మేకర్స్ అయితే ఓక్రేజీ అప్‌డేట్‌ను అందిస్తున్నట్టుగా కన్ఫర్మ్‌చేశారు.. మరి ఇపుడు అయితే ఈ బిగ్ అప్‌డేట్‌ను రివీల్‌చేస్తూ టైగర్ నాగేశ్వరరావు ఇన్వేషన్ అంటూ ఓ పోస్టర్‌తో ఈ ఆగస్టు 17న రిలీజ్ చేస్తున్నట్టుగా తెలిపారు. దీంతో ఈచిత్రం నుంచి మాసివ్ ట్రీట్ వచ్చే వారం నుంచి మొదలు



కానుంది అని చెప్పాలి.. ఇక ఈచిత్రానికి జీవిప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.. బాలీవుడ్ హీరోయిన్ నపూర్ సనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. అలాగే అనేక మంది అగ్ర నటులు ముఖ్యపాత్రల్లో నటిస్తుండగా, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ నిర్మాణం వహిస్తోంది.. అలాగే ఈ అక్టోబర్ 20న గ్రాండ్‌గా పాన్‌ఇండియా రిలీజ్ చేస్తున్నట్టుగా ఫిక్స్‌చేశారు.

# ఆఫ్‌లైన్ ప్రమోషన్స్ కిక్-స్టార్ట్

మాస్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తార్ రామ్ పోతినేనితోమాస్ యాక్షన్ పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ 'స్కంద'ను రూపొందిస్తున్నారు.. మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇటీవలే చిత్రయూనిట్ మొత్తం షూటింగ్ పార్ట్‌ను పూర్తిచేసింది.. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ కార్యక్రమాలు జోరుగాసాగుతున్నాయి.. టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. థమన్ స్కోర్‌చేసిన ఫస్ట్‌సింఇల్ మ్యూజిక్ చార్ట్‌ల్లో టాప్‌లో



ఉంది.. ఈలోగా మేకర్స్ ఆఫ్‌లైన్ ప్రమోషన్స్‌సను ప్రారంభించారు. ఈ ఫిల్మ్ స్టాండీలు విడుదలయ్యాయి.. అన్నిచోట్ల ఏర్పాటు చేశారు. స్టాండీ ఇమేజస్ ఒకదానిలోరామ్ యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో కన్పించారు.. మరో ఇమేజ్ రామ్, శ్రీలీల రొమాంటిక్ కెమిస్ట్రీని ప్రెజెంట్ చేసింది.. యాక్షన్ పోస్టర్ మాస్‌ను ఆకట్టుకుంది.. రొమాంటిక్ పోస్టర్ ఫ్యామిలీ ఆడియెన్స్‌ను మెప్పిస్తోంది. ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. సినిమా చూడాలనే క్యూరియాసిటీని మరింత పెంచటానికి రెగ్యులర్ అప్‌డేట్స్‌తో ముందుకు రావాలని ప్లాన్‌చేస్తున్నారు.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జీస్టూడియోస్ సౌత్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# పాపులర్ హారర్ థ్రిల్లర్ ఫ్రాంచైజీ 'పిజ్జా3' ట్రైలర్



సక్సెస్‌ఫుల్ హారర్ థ్రిల్లర్ ఫ్రాంచైజీ 'పిజ్జా'.. ఈ ఫ్రాంచైజీ నుంచి వచ్చిన రెండు చిత్రాలు తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుని, భారీ విజయాలు సాధించాయి.. ఇపుడు పిజ్జా3 తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఇటీవలే తమిళంలో విడుదలైన పిజ్జా3 బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందు కుంది. అశ్విన్ కాకుమణి, పవిత్ర మురిముత్తు ప్రధానపాత్రల్లో మోహన్ గోవింద్ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన పిజ్జా3 తమిళనాట అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుని ఘన విజయం సాధించింది.. ఈచిత్రం తెలుగు రైట్స్‌ను సొంతం చేసుకున్న కనెక్ట్‌మూవీస్ ఎల్‌ఎల్‌పి త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది.. తాజాగా మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఆద్యంతం హారర్ థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇచ్చింది.. కథ,కథనం చాలా ఎక్స్‌యిటింగ్‌గా ఉన్నాయి... విజువల్స్ హారర్‌ను ఎలివేట్ చేస్తూ టెర్రిఫిక్‌గా అన్పించాయి.. అశ్విన్ కాకుమణి, పవిత్ర మరిముత్తుల నటన మరో ఆకర్షణగా నిలిచింది.. గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని ట్రైలర్ భరోసా నిచ్చింది..

# 'ఏం చేస్తున్నావ్' టీజర్ రిలీజ్

ఎన్‌విఆర్ ప్రొడక్షన్, ఎస్‌ఐడిఎస్ క్రియేటివ్ వరల్డ్ బ్యానర్లపై నవీన్ కురవ, కిరణ్ కురవ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఏం చేస్తున్నావ్... యంగ్ డైరెక్టర్ భరత్ మిత్ర దర్శకత్వంలో విజయ్ రాజ్‌కుమార్, నేహా పఠాని హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. మెలోడీ సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ గోపీసుందర్ సంగీత సారథ్యంలో వస్తునన ఈచిత్రానికి సంబంధించిన పాటలు ఇప్పటికే విడుదలై ఆకట్టుకుంటున్నాయి. ఈనేపథ్యంలో తాజాగా మూవీ టీజర్‌ను విడుదల చేశారు. టాలీవుడ్ యంగ్ హీరో శ్రీవిష్ణు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏంచేస్తున్నావ్.. నా జీవితంలో ఎక్కువగా ఉన్న ప్రశ్న ఇదే అన్నారు. ఇందులో చాలా అర్థాలు




న్నాయన్నారు.. ఇది మంచి టైటిల్ అని టీజర్‌కూడా బాగుందన్నారు. గోపీసుందర్ సంగీతం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదన్నారు. సాంగ్స్ అన్నీ బాగున్నాయని అన్నారు. ఇండస్ట్రీలో ఎపుడు కొత్తవాళ్లు విజయం సాధించాలని, కొత్తవాళ్లు సక్సెస్ అయితే తనకు సంతోషమని అన్నారు. దర్శకుడు భరత్‌కుమంచి విజన్ ఉందన్నారు.. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఆగస్టు 25న అందరూ తప్పకుండా థియేటర్లలో చూడాలని అన్నారు. కార్యక్రమంలో నటుడు మధు, డిఓపి ప్రేమ్, అశోక్, నటి సాయి ప్రసన్న, నటుడు శ్రీధర్‌రెడ్డి, పాటల రచయిత భరద్వాజ్, మసుద ఫేం బాంధవి శ్రీధర్, చిత్ర దర్శకుడు భరత్ మిత్ర, హీరో విజయ్ రాజ్‌కుమార్ తదితరులు మాట్లాడారు.

# జేడీ చక్రవర్తి 'హూ' ట్రైలర్



జేడీ చక్రవర్తి, శుభ రక్ష, నిత్య హీరో హీరోయిన్లుగా తెరకెక్కిన చిత్రం 'హూ'. ఇటీవల ఈచిత్రం డబ్బింగ్ కార్యక్రమాలు, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకుంది.. కాగా తాజాగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో సినీ ప్రముఖుల సమక్షంలో వైభవంగా ట్రైలర్ రిలీజ్ వేడుకను నిర్వహించారు.. ప్రముఖ నిర్మాత, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ట్రెజరర్ ప్రసన్నకుమార్, నాగ మహేష్‌లు సంయుక్తంగా ట్రైలర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌ను ప్రముఖ నిర్మాత ఆచంట గోపీనాథ్, నిర్మాత శోభారాణి, ఛాంబర్ వైస్ ప్రెసిడెంట్ కొల్లి రామకృషకృష్ణ సంయుక్తంగా ఆవిష్కరించారు.. చిత్ర సంగీత దర్శ కుడు ఈశ్వర్, బలగం ఫేం సంజయ్, నిర్మాత విజయ్ డిస్ట్రిబ్యూటర్స్ మురళీకృష్ణ, రాందేవ్‌శంకర్, పిఆర్వో వీరబాబు తదితరులు పాల్గొన్నారు. చిత్రనిర్మాత రెడ్డెమ్మ కే.బాలాజీ మాట్లాడుతూ, జేడీ చక్రవర్తి స్వీయ దర్శకత్వంలో తెలుగు, కన్నడ భాషల్లో రూపు దిద్దుకుంటున్న ఎమోషనల్ థ్రిల్లర్ మూవీగా 'హూ' ఉంటుందన్నారు. సినిమా హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. త్వరలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.

# రోలర్ కోస్టర్ ఫన్‌రైడ్....

సూపర్‌హిట్ చిత్రాలతో ప్రేక్షకులకను సుపరిచితమైన పాపులర్ యాక్టర్ సంతానం హీరోగా నటించిన హిలేరియస్ యూనిక్ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'డీడీ రిటర్న్స్'. సురభి హీరోయిన్‌గా నటించిన ఈచిత్రానికి యస్.ప్రేమ్ ఆనంద్ దర్శకత్వం వహించారు. ఆర్కే ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.సి.రమేష్‌కుమార్ నిర్మించిన ఈచిత్రం జూలై 29న తమిళంలో విడుదలై బ్లాక్‌బస్టర్ అందుకుంది.. ఇపుడు ఈచిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రతిష్టాత్మక నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ సూపర్‌గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మాతల ఆర్‌బిచౌదరి, ఎన్‌వి ప్రసాద్ ఆగస్టు 18న ఈచిత్రాన్ని డీడీ రిటర్న్స్ భూతాల బంగ్లా పేరుతో తెలుగులో విడుదల చేస్తున్నారు.



ఈసందర్భంగా మీడియా సమావేశంలో యూనిట్ మాట్లాడింది.. హీరో సంతానం మాట్లాడుతూ, డీడీ రిటర్న్స్ తమిళంలో బిగ్గెస్ట్ హిట్ అయ్యిందన్నారు. సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోందన్నారు. ఇపుడు ఈచిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు. నా సినిమా తెలుగులో విడుదల చేయటం నా డ్రీం అన్నారు. మంచి ప్రాజెక్టు కోసం ఎదురుచూశానని, సినిమా విడుదలైతే అందరూ ఎంజాయ్ చేసేలా ఉండాలని అనుకున్నానని అన్నారు. ఇపుడు డీడీ రిటర్న్స్ భూతాల బంగ్లా చిత్రంతో తెలుగులోకి రావటం ఆనందంగా ఉందన్నారు. అందరూ ఎంజాయ్ చేసే చిత్రమన్నారు.. ఈచిత్రం ఒక రోలర్ కోస్టర్ ఫన్ రైడ్ అన్నారు. హారర్ కామెడీ విత్ గేమ్‌తో ఉన్న ఈచిత్రాన్ని పిల్లలుకూడ చాలా ఎంజాయ్ చేస్తారన్నారు.. చాలా యూనిక్‌గా ఉంటుందన్నారు. ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇస్తుందన్నారు. ఆగస్టు 18న ఈచిత్రం రాబోతోందని తెలుగు ప్రేక్షకులు ప్రోత్సహించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో సురభి, దర్శకుడు యస్.ప్రేమ్ ఆనంద్, రమేష్‌కుమార్, ఎన్వీప్రసాద్, వాకాడా అప్పారావు తదితరులు మాట్లాడారు.

# 'మిస్టర్ ప్రెగ్నెంట్' నుంచి 'ఉల్టా పల్టా..' సాంగ్ విడుదల

సయ్యద్ సోహైల్ రియాన్,రూపా కొడవాయుర్ జంటగా నటిస్తున్న చిత్రం మిస్టర్ ప్రెగ్నెంట్... అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల18న రిలీజ్‌కు రెడీ అవుతోంది.. ప్రముఖ పంపిణీ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈసినిమా నైజాంలో విడుదల కాబోతోంది. ఈచిత్రాన్ని మైక్ మూవీస్ పతాకంపై దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి రూపొందించారు.. తాజాగా ఈ సినిమా నుంచి ఉల్టా పల్టా సాంగ్‌ను మీడియా ప్రతినిధుల చేతులమీదుగా రిలీజ్‌చేశారు.. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి మాట్లాడుతూ, ఈ కాన్సెప్ట్ క్రియేట్ చేసేందుకు నా రియల్ లైఫ్ ఇన్సిడెంట్స్‌ను స్ఫూర్తిగా తీసుకున్నానని అన్నారు.. నా వైఫ్



ప్రెగ్నెంట్‌గా ఉన్నపుడు అన్ని దగ్గరుండి చూసుకున్నానని అన్నారు. అమ్మతనం అనే బాధ్యతలను ఒక అబ్బాయి తీసుకుంటే ఎలా ఉంటుందనే ఆలోచన నుంచి ఈ కథ రాసుకున్నా అన్నారు. ఇదొక సెన్సిటివ్ సబ్జెక్టు.. ఏమాత్రం బ్యాలెన్స్ తప్పినా వెకిలిగా , పిచ్చి కామెడీ చేశారని అంటారని అన్నారు.. అందుకే చాలా జాగ్రత్తగా , కత్తిమీద సాములా రూపొందించామని అన్నారు. ఈ సినిమాలో హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు కదిలించే ఎమోషన్ కూడ ఉంటుందన్నారు. హీరో సోహైల్, హీరోయిన్ రూపా కొడవయూర్, నిర్మాత అప్పిరెడ్డి, నిర్మాత వెంకట్ అన్నపరెడ్డి, నిర్మాత రవీందర్‌రెడ్డి సజ్జల తదితరులు మాట్లాడారు.

# వీటికి దూరంగా ఉంటే మంచిది !



**మధుమేహం ఉన్నవారితో పాటు, అధిక బరువు తగ్గాలనుకునే కొంతమంది చక్కెరకు బదులుగా కృత్రిమ తీపి పదార్థాలను తీసుకుంటుంటారు.** అయితే వీటిలో కొన్నిటిలో ఆస్పర్టేమ్‌ని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదంటోంది ప్రపంచ ఆరోగ్య సంస్థ. ఇది క్యాన్సర్ కారకమని ప్రకటించనున్నట్లుగా కూడా వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో కృత్రిమ తీపి పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని ఆహార పదార్థాల్లాగే కృత్రిమ తీపి పదార్థాలు కూడా అందరికీ పడకపోవచ్చు. కొంతమందిలో వీటిని తీసుకోవడం ద్వారా కడుపు ఉబ్బరం, జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వీలైనంత వరకు వీటికి దూరంగా ఉండడమే మంచిదంటున్నారు.



**క్యాలరీల విషయంలో....** కృత్రిమ తీపి పదార్థాల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కొన్ని పదార్థాల్లో అయితే అసలు క్యాలరీలే ఉండవు. అందుకే కొంతమంది తమ ఫిట్‌నెస్ కాపాడుకోవడానికి, బరువు తగ్గడానికి ప్రయత్నించే వారు కూడా కృత్రిమ తీపి పదార్థాలను తమ ఆహారంలో భాగం చేసుకుంటారు. అయితే ఆరోగ్యకరమైన బరువు ఉండాలంటే శరీరానికి అవసరమైన నిర్ణీత క్యాలరీల విషయంలో రాజీ పడకూదంటున్నారు నిపుణులు.

**సహజ సిద్ధమైనవే....**

కృత్రిమ తీపి పదార్థాలు సహజ సిద్ధంగా లభించే పదార్థాలను ఎప్పటికీ భర్తీ చేయలేవు. కాబట్టి తక్కువ క్యాలరీలు ఉన్న తీపి పదార్థాల కోసం సహజంగా లభించే పదార్థాలను ఉపయోగించడమే మంచిదంటున్నారు నిపుణులు. వీటిని తీసుకోవడం వల్ల కేవలం రుచి మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందే అవకాశం ఉంటుంది. 3 నిపుణులకు సంప్రదించాలి..

అలాగే మధుమేహ రోగులు కృత్రిమ తీపి పదార్థాలను వాడే విషయంలో సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

**నీటి మోతాదు తగ్గకుండా...** మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ తగినన్ని నీళ్లు తీసుకోవడం తప్పనిసరి. అయితే కొంతమంది కృత్రిమ తీపి పదార్థాలు ఉన్న పానీయాలు తీసుకున్నప్పుడు నీళ్లు తాగరు. కానీ, ఇలాంటప్పుడు కూడా నీళ్లు తాగాలంటున్నారు నిపుణులు. నీళ్లు శరీరంలోని మలినాలను తొలగించి డీహైడ్రేషన్‌కు గురి కాకుండా కాపాడతాయి. అయితే ఇంతకుముందు చెప్పుకున్నట్లు కృత్రిమ తీపి పదార్థాలు ఉండే పానీయాలు, పదార్థాలకు సాధ్యమైనంతవరకు దూరంగా ఉండడమే మంచిదంటున్నారు నిపుణులు.

# పేదలకు డబ్బు పాఠాలు చెబుతూ..

**నిరుపేదలు, వెనకబడిన వర్గాల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయి. మరి, వాటిని ఎంతమంది ఉపయోగించుకుంటున్నారు? అసలు వాటివల్ల తమకు ప్రయోజనాలేంటి? వాటికెల దరఖాస్తు చేసుకోవాలి? ఈ విషయాల గురించి అందరికీ అవగాహన ఉందా అంటే.. నిస్సందేహంగా లేదనే చెప్పాలి. ఈ అవగాహన లోపంతోనే చాలామంది వీటి ప్రయోజనాల్ని అందుకోలేకపోతున్నారని అనుభవ పూర్వకంగా తెలుసుకుంది 17 ఏళ్ల కశ్వీ జిందాల్. ఎలాగైనా సమాజంలో ఉన్న ఈ పరిస్థితిని మార్చాలనుకుంది. ఈ ఆలోచనలే ఇంత చిన్న వయసులోనే ఆమెతో ఓ సామాజిక సంస్థను నెలకొల్పేలా చేశాయి. పేదలకు డబ్బు పాఠాలు చెబుతూనే.. ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్న కశ్వి కథ నేటి యువతకు స్ఫూర్తిదాయకం !**

గురుగ్రామ్‌కు చెందిన కశ్విది వ్యాపార నేపథ్యం ఉన్న కుటుంబం. ఆమె తండ్రి గౌరవ్ జిందాల్ సొంతంగా ఓ పెట్టుబడి సంస్థను నడుపుతున్నారు. దీంతో చిన్నతనం నుంచి ఆమె కూడా ఆర్థికాంశాలపై మక్కువ చూపేది. ఖాళీగా అలా నాన్నతో ఎప్పుడూ మార్కెట్ ట్రెండ్స్, స్టాక్స్, ఎకానమీ.. వంటి విషయాల గురించే చర్చించేదాన్ని. స్కూల్లో నాకిష్టమైన సబ్జెక్ట్ కూడా అర్థశాస్త్రమే. దీనికి సంబంధించిన అంశాల్ని ఇట్టే గ్రహించి అర్థం చేసుకునేదాన్ని. నాలో ఉన్న ఈ ఆసక్తిని నాన్న గుర్తించి.. ఇటువైపుగా నన్ను ప్రోత్సహించారు. అంటూ చెప్పుకొచ్చింది కశ్వి.

**అనుభవాల్లోంచి పుట్టిన ఆలోచన....** అయితే తనలో ఉన్న ఈ ఆర్థిక నైపుణ్యాలు, నాలెడ్జ్‌ని సామాజిక సంక్షేమం కోసం వినియోగించుకోవాలనుకునేది కశ్వి. అదెలా సాధ్యమవుతుందన్న కోణంలో తనకొచ్చిన ఆలోచనల్ని తన తండ్రితో పంచుకునేది. ఇలాంటి తరుణంలో తన జీవితంలో జరిగిన రెండు సంఘటనలే తనకు మార్గనిర్దేశనం చేశాయంటోందామె.

లాక్‌డౌన్ సమయంలో క్రిప్టోకరెన్సీలపై పరిశోధన చేసి ఓ పరిశోధన పత్రం రాశా. ఈ క్రమంలోనే మన దేశంలో పేద ప్రజల కోసం అందుబాటులో ఉన్న ఎన్నో ప్రభుత్వ పథకాలు/ఆర్థిక వనరుల గురించి తెలుసుకున్నా. అంతేకాదు. చాలామందికి వీటిపై కనీస అవగాహన కూడా లేదన్న విషయం నాకు అర్థమైంది. మా ఇంటి పనిమనిషికి ప్రభుత్వ పథకాల గురించి అవగాహన లేక..ఆ సమయంలో ఎన్నో ఆర్థిక కష్టాల్ని ఎదుర్కొంది. మరో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి అప్పుల్లో కూరుకుపోవడం దగ్గర్నుంచి గమనించా. అప్పుడనిపించింది. ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే బీమా పథకాల గురించి వారికి ముందే అవగాహన ఉంటే ఈ తరహా దీన స్థితి ఎదురయ్యేది కాదని! అందుకే పేద ప్రజలకు డబ్బు పాఠాలు చెప్పాలని నిర్ణయించుకున్నా.. అంటోంది యువ ఆర్థిక నిపుణురాలు.









**వేలాది మందిలో అవగాహన....** ఇలా తన ఆలోచనకు తన తండ్రి సహకారం తోడవడంతో గతేడాది 'ఇన్వెస్ట్ ది ఛేంజ్' పేరుతో ఓ సామాజిక సంస్థను నెలకొల్పింది కశ్వి. ప్రభుత్వం అందించే బీమా, ఆరోగ్య పథకాలు, పెన్షన్ స్కీమ్స్, వంటి వాటి గురించి పేదలకు వివరిస్తూనే.. దగ్గరుండి వారితో దరఖాస్తు కూడా చేయిస్తోందామె.

ప్రస్తుతం మా సంస్థలో 15 మంది వలంటీర్లున్నారు. రోజువారీ కూలీలు, బస్ డ్రైవర్లు ఇళ్లలో పనిచేసే మహిళలు.. ఇలా ఇప్పటివరకు సుమారు 3 వేల మందికి ఆర్థిక అంశాల్లో అవగాహన కల్పించగలిగాం.. డబ్బు పొదుపు-మదుపుల గురించి వారిలో కనీస పరిజ్ఞానం నింపగలిగాం. అలాగే వారి అర్హతల్ని బట్టి.. కేంద్ర ప్రభుత్వం అందించే పలు పథకాల గురించీ వివరిస్తున్నాం. వారితో దరఖాస్తు చేయిస్తున్నాం. బ్యాంకు ఖాతాలు లేని వారితో ఖాతాలు తెరిపిస్తున్నాం. ఇందుకోసం ప్రచార కార్యక్రమాలు, ప్రత్యేక సెషన్స్, వర్క్‌షాప్స్, ప్రజెంటేషన్స్, వంటివి నిర్వహిస్తున్నాం. ఇప్పటివరకు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వేలాది మందిని చేరుకోగలిగాం.. అంటోంది కశ్వి.

# నడకకు షూ కొంటున్నారా ..



**వ్యాయామంలో భాగంగా పరుగు లేదా వాకింగ్ చేయాలనుకుంటున్నారా? అయితే సరైన షూ ఎంచుకోవడమూ తప్పనిసరే! లేదంటే ఆరోగ్యం సంగతేమో కానీ కొత్త అనారోగ్యాలు దరిచేరగలవు కాబట్టి..**

**వాకింగ్ కోసం..** నడవడానికి షూ తీసుకోవాల్సినప్పుడు భారీ, తేలికగా అనిపించే దైన్నూనా తీసుకోవచ్చు. పాదాన్ని స్థిరంగా అడుగేసేలా చేయగలగాలి. మడమ కాలర్, ఇన్‌సోల్, మిడ్‌సోల్ తగినంత మెత్తగా అనిపించాలి. వీటిని ధరించేటప్పుడు మడమను నేలపై ఉంచి పాదం వేళ్లను కొంచెం పైకెత్తి చూడాలి. షూ బాగా వంగుతుందా లేదా గుర్తించాలి. ఈ ఫ్లెక్సిబిలిటీ ఉండే వాటినే ఎంచుకోవాలి. అప్పుడే పాదం వెనుకవైపు సౌకర్యంగా ఉండి, నొప్పి, వాపు వంటివి రావు. కండరాలపై ఒత్తిడి ఉండదు. ఎక్కువ దూరం నడిచేటప్పుడు నడుం నొప్పి, పాదాల అలసట, వాపు వంటివి రావు. అనుకున్న ఫిట్‌నెస్, సాధ్యపడుతుంది. అలాగే పరుగుకు తేలికైన బూట్లను ఎంచుకోవాలి.

**ట్రెక్కింగ్ ...** ఎత్తైన ప్రాంతాలు, అసమానంగా ఉండే ఎత్తుపల్లాల మార్గాలు, రాళ్ల రహదారిలో ట్రెక్కింగ్ చేసేటప్పుడు లైట్‌వెయిట్ షూ తీసుకోవాలి. అప్పుడే పాదం తేలికగా, వేగంగా కదులుతుంది. అయితే ఇందులో యాంకిల్ సపోర్ట్ తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్తపడాలి. వాటర్‌ప్రూఫింగ్ ఉన్నదాన్ని ఎంచుకోవడం మంచిది. లేదంటే షూలోపల తడి చేరి పాదం జారుతూ, నడవడానికి అసౌకర్యం ఏర్పడుతుంది. అలాగే లోపలి చెమట ఎప్పటికప్పుడు ఆరిపోయేలా ఉండే మెటీరియల్‌తో తయారయ్యే బూట్లు ట్రెక్కింగ్‌కు సరైన ఎంపిక.

**పరిశీలించి...** వ్యాయామాల షూలను సాయంకాలం వేళల్లోనే కొనుగోలు చేయాలి. రోజంతా నడిచిన తర్వాత మాత్రమే పాదాలకు సరైన సైజు ఎంపిక చేయడం తేలికవుతుంది. కొనే ముందు వాటిని ధరించి నాలుగడుగులు వేసి పరిశీలించాలి. సౌకర్యంగా అనిపిస్తేనే ఎంచుకోవాలి. కొనే ముందే అవి మన పాదాలకు సరిపోతాయో లేదో గుర్తించకపోతే ఆ తర్వాత పాదాలపై ఒత్తిడి పడి నలువైపులా గాయాలవ్వొచ్చు. నాలుగురోజులు నడిస్తే అవే సరిపడతాయని భావించి కొనసాగిస్తే మాత్రం ఆ ప్రభావం నడుం వద్ద కండరాలపై పడే ప్రమాదం కూడా ఉంటుంది.

## చెలి చిట్కా

వర్ష కాలంలో బ్యాక్టీరియా పెచ్చురిల్లే వకాశముంది. వైరల్ ఫీవర్లు దాడి చేయకుండా ఉండాలంటే రోగనిరోధక శక్తిని పెంచే వెల్లుల్లి తినాలి.

# చింతాకు రుచులు



**మాంసం, చేపలు, రొయ్యలు.. ఇలా ఏవైనా సరే చింత చిగురు రుచి ముందు దిగదుడుపే. అందుకే ఏ కూరతో అయినా సరే ఇది జట్టు కట్టేస్తుంది. చిరు పులుపుతో నోరూరిస్తుంది. మరి మీరేం వండాలని ఆలోచిస్తున్నారా? మీ కోసమే ఇవి.**

## పులిహోర..



**కావలసినవి :** చింతచిగురు-కప్పు, పొడి అన్నం-రెండు కప్పులు, వేరుసెనగ పప్పు-మూడు పెద్ద చెంచాలు, సెనగపప్పు-రెండు పెద్ద చెంచాలు, ఆవాలు-అర టీస్పూను, మినపప్పు-పెద్ద చెంచా, పసుపు-కొద్దిగా, కరివేపాకు-నాలుగు రెబ్బలు, ఎండు మిర్చి-మూడు, నూనె-తగినంత, ఉప్పు-రుచికి సరిపడా, ఇంగువ - చిటికెడు.

**తయారీ :** అన్నం (ఉడుకుతున్నప్పుడే ఒక చెంచా నూనె, చిటికెడు ఉప్పుకలిపి) పొడిగా వండి చల్లార్చాలి. అర టీస్పూను నూనెలో చింత చిగురును పచ్చివాసన పోయేవరకు చిన్నమంటపై వేయించి పక్కనుంచాలి. అదే కడాయిలో నూనె వేసి ఎండుమిర్చి, వేరుసెనగ గింజలు, సెనగపప్పు, మినపప్పు, ఆవాలు, కరివేపాకు పసుపు, ఇంగువ ఒక్కొక్కటిగా వేగనిచ్చి తాలింపుని చిగురుతో పాటు అన్నంలో కలిపితే సరి.

## కొబ్బరి పచ్చడి...



**కావలసినవి :** చింతచిగురు-కప్పు, తాజా కొబ్బరి ముక్కలు-కప్పు, పసుపు-చిటికెడు, ఉప్పు-తగినంత, పచ్చిమిర్చి-అయిదు, ఎండు మిర్చి- ఏడు, ఆవాలు- అరచెంచా, మినపప్పు- చెంచా, మెంతులు-కొద్దిగా, ఇంగువ-చిటికెడు, నూనె-మూడు చెంచాలు. తాలింపు కోసం: ఆవాలు, జీలకర్ర, మినపప్పు-చెంచా, కరివేపాకు రెండు రెమ్మలు, ఎండు మిర్చి-ఒకటి.

**తయారీ :** బాణలిలో నూనె పోసి కాగాక చింత చిగురు, కొబ్బరి ముక్కలు, ఉప్పు, పచ్చిమిర్చి తప్ప మిగినవన్నీ వేసుకుని ఎర్రగా వేయించుకోవాలి. అవి చల్లారాక మిక్సీలో వేసి ఒసిర తిప్పాలి. ఈ మిశ్రమానికి మిగిలిన పదార్థాలు కూడా చేర్చి మెత్తగా రుబ్బుకోవాలి. దీనికి చివరగా తాలింపు వేస్తే పచ్చడి తయారవుతుంది. అన్నంలోకి ఈ పచ్చడి చాలా బాగుంటుంది.

## చిన్న చేపలతో చింతాకు కూర..



**కావలసినవి :** చిన్న చేపలు- అరకిలో, చింతచిగురు-పావుకప్పు, ఉప్పు-రుచికి సరిపడా, ధనియాపొడి-చెంచా, పసుపు-కొద్దిగా, కారం-మూడు చెంచాలు, టొమాటో-చిన్నది, ఉల్లిపాయలు-మూడు, పచ్చిమర్చి-నాలుగు, కరివేపాకు-రెండు రెబ్బలు.

**తయారీ :** ముందుగా చేపల్ని శుభ్రంగా కడిగి ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు చింతాకుని చేత్తో పొడిలా నలిపి అందులోకి వేసుకోవాలి. ఆపై సన్నగా కోసి పెట్టుకున్న ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కల్ని, ధనియాలపొడి, కారం, ఉప్పు, పసుపు అన్నీ సగం చొప్పున అందులో వేసి కలిపి మైత పెట్టి ఓ గంట పక్కనుంచాలి. ఈలోగా పొయ్యి వెలిగించి బాణలీలో ఉల్లిపాయ ముక్కలు పిచ్చమిర్చి వేయించాలి. అవి రంగు మారాక మిగిలిన ఉప్పు, పసుపు, కారం, ధనియాలపొడి వేసి మూతపెట్టేయాలి. కాస్త నూనె పైకి తేలాక కలిపి పెట్టుకున్న చేపల్ని కూడా ఏసి గరిటె పెట్టకుండా గిన్నె పైకి ఎత్తి కదపాలి. ఇలా చిన్న మటమీద కాసేపు మగ్గనిచ్చాక నీళ్లు పోసుకోవాలి. అవన్నీ ఆవిరై కూడ దగ్గర పడ్డాక కొంచెం కొత్తిమీర చల్లుఉంటే సరి.

## మటన్..



**కావలిసినవి :** చింత చిగురు-కప్పు, మటన్-అర కేజీ, ఉల్లిపాయలు-నాలుగు, పచ్చిమిర్చి-ఐదు, ఉప్పు, కారం- రుచికి తగినంత, అల్లం వెల్లుల్లి పేస్ట్-పెద్ద చెంచా, పసుపు-చిటికెడు, ధనియాల పొడి, గరం మసాలా-రెండు పెద్ద చెంచాల చొప్పున, నూనె-కొద్దిగా, జలకర్ర-చెంచా, బిర్యానీ ఆకులు-మూడు.

**తయారీ :** మటన్‌ని కడిగి పక్కన పెట్టుకోవాలి. తర్వాత చింత చిగురును శుభ్రం చేసుకుని చేతులతో నలిపి పొడి చేసుకోవాలి. ఇప్పుడు, ఉల్లి, పచ్చిమిర్చిలను సన్నగా కోసి పెట్టుకోవాలి. కుక్కర్‌లో కొద్దిగా నూనె పోసి కాగాక.. జీలకర్ర బిర్యానీ ఆకులు, ఉల్లి పచ్చిమిర్చి ముక్కలు వేసి రంగు మారే వరకూ మగ్గనివ్వాలి. ఆపై వెల్లుల్లి పేస్టుని చేర్చి పచ్చివాసన పోయే వరకూ ఉంచి, తర్వాత మటన్ వేసి మూత పెట్టాలి. ఇది మగ్గాక ఉప్పు, కారం, పసుపుతో పాటు రెండు నిమిషాలాగి ధనియాలపొడి, గరం మసాలా, కత్తిమీర తరుగు కూడా చల్లి తిప్పాలి. అప్పుడు కొన్ని నీళ్లు పోసి మూతకు విజిల్ పెట్టి ఆరు కూతలు వచ్చే వరకూ ఉడికించాలి. చల్లారాక ముక్క ఉడికిందో లేదో చూసి చింతచిగురు కలిపి మరో ఆరేడు నిమిషాలు సిమ్‌లో ఉంచి ఉడకనివ్వాలి. ఈ కూరను వేడి వేడి అన్నంలోకి తింటే భలే రుచిగా ఉంటుంది.

## చికెన్ ఫ్రై ..



**కావలసినవి :** బోన్‌లెస్ చికెన్-అరకేజీ, చింతచిగురు-ఒకటింపావు కప్పు, కొబ్బరి తురుము-రెండు చెంచాలు, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, ఉల్లిపాయలు-రెండు, పచ్చిమిర్చి-మూడు, పసుపు-పావుచెంచా, కారం-రెండు చెంచాలు, ధనియాలపొడి-చెంచా, గరంమసాలా-అరచెంచా, ఉప్పు-తగినంత, నూనె-అరకప్పు-దాల్చినచెక్క-రెండు ముక్కలు, లవంగాలు-మూడు.

**తయారీ :** చింత చిగురును శుభ్రంగా కడిగి పెట్టుకోవాలి. స్టౌమీద కడాయి పెట్టి నూనె పోయాలి. అది కాగాక దాల్చినచెక్క, లవంగాలు వేసి వేయించుకోవాలి. అందులోనే ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి తరుగు వేయాలి. అవి బాగా వేగాక అల్లం వెల్లుల్లి ముద్ద, చికెన్ ముక్కలు వేసి బాగా కలిపి మూత పెట్టేయాలి. అయిదు నిమిషాలయ్యాక పసుపు, కారం, తగినంత ఉప్పు, ధనియాలపొడి, కొబ్బరి తురుము, గరంమసాలా వేసి బాగా కలిపి మూత పెట్టాలి. చికెన్ పూర్తిగా ఉడికాక చింతచిగురు

# యేసుక్రీస్తు గొప్ప కాపరి



'యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు. పచ్చికగల చోట్లను ఆయన నన్ను పరుండజేయుచున్నాడు. శాంతికరమైన జలములయొద్ద నన్ను నడిపించుచున్నాడు' (కీర్తన 23:1,2). ఇది దావీదు అనుభవం. అవును దేవుడు మనకు మంచి కాపరి. 'నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని, మంచి కాపరి గొఱ్ఱెలకొరకు తన ప్రాణము పెట్టును' (యోహాను 10:11), 'నా గొఱ్ఱెలు నా స్వరము వినును, నేను వాటి నెరుగుదును, అవి నన్ను వెంబడించును' (యోహాను 10:27) అని యేసుప్రభువే స్వయంగా చెప్పిన మాటలు ఇవి. మనకోసం ప్రాణం పెట్టిన యేసుక్రీస్తును గురించి ఎంత చెప్పినా తక్కువే. మనమందరం గొఱ్ఱెల్లా దారితప్పిపోయిన వారమే. మనలో ఏదీ మంచిది లేదు. మన హృదయంలో ఎప్పుడూ చెడు ఆలోచనలే ఉంటాయి. ఇతరులను విమర్శించేందుకు ముందుంటాం. మనల్ని మనం ఆత్మపరిశీలన చేసుకునేందుకు ఇష్టపడం. ఎదుటివారిని త్వరపడి తీర్పులు తీరుస్తుంటాం. కానీ మనల్ని మనమే విమర్శించుకోలేం. ఒక్కమాటలో చెప్పాలంటే మన మనసు తెరచిన సమాధివంటిది. పైకి మంచివారంగా, మృదువైన వారంగా చూపించుకునేందుకు ప్రయత్నిస్తుంటాం. కానీ అంతరంగంలో చెడుతనంతో నిండివుంటుంది. ఇలాంటి మానవుల కోసం దేవుడు తన ప్రాణాల్ని ఇచ్చాడు. సరే నిజంగా మనం దేవుడి గొర్రెల్లా జీవిస్తున్నామా? ఆయనను వెంబడిస్తున్నామా? దేవుడు మనకు మంచి కాపరి. ఈ సత్యాన్ని అనుభవిస్తున్నవారు దేవుడిపై విశ్వాసాన్ని ఉంచుతారు. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చింత వుండదు. మనకు ఏది అవసరమో ప్రభువుకు తెలుసు. మన అవసరాల్ని తీర్చడమే కాదు. మనల్ని దుష్టుల నుంచి, శోధనల నుంచి కాపాడుతుంటాడు. అయితే ఒక షరతు. ప్రభువును కాపరిగా భావించి, నిత్యం ఆయననే వెంబడించాలి. గొర్రెలు ఎప్పుడూ కాపరివైపే చూస్తుంటాయి. ఆయన ఎక్కడికి వెళ్తుంటే అవి ఆయనతోపాటు వెళ్తుంటాయి. ఆ గొర్రెలకు తెలుసు, తమ కాపరి నక్కల నుంచి, పులులు, ఇతర జంతువుల నుంచి కాపాడుతాడని, పచ్చికగల చోట్లకు నడిపిస్తాడని, నీళ్లు ఉన్న చోటకు చేర్చి దాహం తీరుస్తాడని. అందుకే అవి ఎప్పుడూ కాపరివైపు ఓ కన్నేసి ఉంచుతాయి. గడ్డి,నీళ్లు లేవని చింతించవు. తమ కాపరే వాటన్నింటిని చూసుకుంటాడని ఆ గొర్రెల విశ్వాసం. ఇలాంటి విశ్వాసం మనకు కూడా ఉండాలి. అందుకే దావీదు యెహోవా నా కాపరి, నాకు లేమి లేదు అన్నాడు. మనకు దేవుడు తోడుగా ఉంటే మనకు ఏమీ కొరత అనేది ఉండదు.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# కళ తెచ్చే కాఫీ !

చర్మం నిగారింపుతో మెరిసిపోవాలంటే.. ఈ కాఫీ ప్యాక్‌లు వేసి చూడండి.

- చెంచా కాఫీపొడిలో, అరచెంచా పాలపొడి, కాస్త నిమ్మరసం, కొద్దిగా ఆలివ్‌నూనె కలిపి చిక్కటి పేస్ట్‌లా చేయండి. దీన్ని ఒంటికి రాసి నలుగులా పెట్టండి. మృతకణాలు తొలగిపోతాయి. చర్మం వన్నెలీనుతుంది.
- ముఖం మీద మచ్చలు ఇబ్బంది పెడుతున్నప్పుడు పాలల్లో కాస్త గులాబీనీరు, చెంచా కాఫీపొడి వేసి ప్యాక్ వేయండి, ఇలా తరచూ చేస్తే ఫలితం ఉంటుంది.




# మెగా మ్యాచ్‌లో మనకు సపోర్టు తక్కువే!

### భారత్, పాక్ మ్యాచ్‌పై షాదాబ్‌ఖాన్

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌లో దాయాదులమధ్య అక్టోబరు 14వ తేదీ జరిగే మ్యాచ్‌పై రెండు జట్లు బలాబలాలతో పోటీపడుతున్నాయి. సొంతగడ్డపై మ్యాచ్ జరుగుతుండటం టీమిండియాకు అదనపు బలంగా మారగా పాకిస్థాన్ ఆల్‌రౌండర్ షాదాబ్‌ఖాన్ ఈ విషయం గురించి ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఇండియాలోప్రేక్షకులనుంచి మనకు ఎలాంటి మద్దతు లభించదు. కాబట్టి పాకిస్థాన్ ఆటగాళ్లంతా మానసికంగా మరింత బలవంతులుగా మారాలి.మనం మెంటల్‌గా ఎంత స్ట్రాంగ్‌గా ఉంటే అంత తేలికగా ఫలితాలు సాధించగలమని 24 ఏళ్ల షాదాబ్‌ఖాన్ పాక్ ఆటగాళ్లనుద్దేశించి కీలకవ్యాఖ్యలుచేసారు. టీమిండియాపై విజయం సాధించడంతోపాటు ఇండియాలో ప్రపంచకప్ గెలిస్తే అంతకంటే గొప్ప విషయం ఏదీ ఉండదనిదానికి ప్రతిఒక్కరు టైటిల్ గెలవడమే లక్ష్యంగా బరిలోకి దిగుతుందని అన్నాడు. అయితేమనకు ఎలాంటి ఆదరణ లభించింది, ఎలా ముందుకు సాగుతున్నామన్న విషయమొక్కటే ఆధారపడి ఉంటుందన్నాడు. ప్రతిజట్టుతోప్రతిమ్యాచ్‌కూడా కీలకమేనని షాదాబ్‌ఖాన్ వ్యాఖ్యానించాడు. కాగా రెండేళ్ళక్రితం టి20 ప్రపంచకప్‌లోభాగంగా దుబాయ్‌లో టీమిండియాను పది వికెట్ల తేడాతో ఓడించిన జట్టులో షాదాబ్‌సభ్యుడు. ఇలా ఉంటే ప్రపంచకప్‌కంటేముందు చిరకాలప్రత్యర్థులు టీమిండియా, పాకిస్థాన్‌పెస్టెంబరురెండున శ్రీలంక వేదికగా ఆసియా వన్డేకప్‌టోర్నీల్లో తలపడుతున్నాయి. ఇందుకు సంబంధించి పాక్ ఇప్పటికే జట్టునుప్రకటించింది.

# అందుకే మేం టి20లు ఆడడంలేదు!

### -కెప్టెన్ రోహిత్‌శర్మ



**న్యూఢిల్లీ:** టీమిండియాలో సీనియర్లు పొట్టిక్రికెట్‌కు దూరంగా ఉంటున్నారు. కొందరు గాయాలతో జట్టుకు దూరం అవుతున్నారు. యువకులకు అరంగేట్రం ఆటగాళ్లతో భారత్ టి20ల్లో ఆడుతోంది. ప్రస్తుతం జరుగుతున్న వెస్టిండీస్ సిరీస్ తొలిరెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలుకావడంతో అసలు టీమిండియాకు ఏమయిందన్న అనుమానాలు పెరిగాయి. సీనియర్లు రోహిత్, కోహ్లీ, కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్, షమీ, జడేజా, బుమ్రా పొట్టిక్రికెట్‌కు రాకపోవడం తీవ్ర విమర్శలకు కూడా తావిచ్చింది. అనుమానాలను పటాపంచలుచేస్తూ వన్డే వరల్డ్‌కప్ కోసమే తాను, కోహ్లీలు టి20లు ఆడటంలేదని వెల్లడించాడు. వన్డేప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని విశ్రాంతి, గాయాలబారినపడకుండా కాపాడుకునేందుకే ప్రస్తుతం టి20లు ఆడటంలేదని అన్నాడు. 2022 టి20 ప్రపంచకప్‌కుముందు తాము వన్డేలు కూడా ఎక్కువ ఆడలేదని ఇపుడు వన్డేప్రపంచకప్ 2023 ఉన్న కారణంగా వారానికి టి20లనుంచి విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపాడు. ప్రపంచకప్‌కు ముందుప్రతిమ్యాచ్ ఆడకూడదని, సరిపడే విశ్రాంతి ఉండాలన్నాడు. రెండేళ్లనుండే తాము ప్రణాళికలు వేసుకున్నట్లు తెలిపాడు. విరాట్‌కోహ్లీ, రవీంద్రజడేజాలు కూడా టి20లు ఆడట్లేదని గుర్తుచేసాడు. ఇప్పటికే చాలామంది ఆటగాళ్లను గాయాలు ఇబ్బందులుపెడుతున్నాయని, మిగిలిన వారికి కూడా గాయాలయితే జట్టుకు ప్రమాదమని హిట్‌మాన్ అన్నాడు. అన్నింటికంటే వరల్డ్‌కప్ ముఖ్యం అయినందున గాయాల పాలుకాకుండా జాగ్రత్తలుతీసుకుంటున్నామని, పూర్తిఫిట్‌నెస్ సాధించడమే ముఖ్యమని అన్నాడు. ప్రపంచకప్ సాధించాలనేది తమ కలఅని రోహిత్ అన్నాడు. కప్పుకోసం పోరాటం ఎంతో ఆనందం ఇస్తుందని, ఆసమయంలోప్రపంచకప్‌ను తీసుకువచ్చి ఎవరూ ఇవ్వరని, చాలాకష్టపడాలని తెలిపాడు. 2011లోభారత్‌వన్డే ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఇప్పటికీ టోర్నీ గెలవలేదన్నాడు. ప్రస్తుతం టీమిండియాకు మంచి ప్లేయర్లు ఉన్నందున కప్‌పై రోహిత్‌ధీమా ప్రకటించాడు.

## సొంతూరికి దారిమరిచిన ఎంఎస్ ధోనీ!



**రాంచి:** దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఫ్యాన్స్ ఉన్న టీమిండియా మాజీకెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ తన రెస్ట్‌డేస్‌ను సొంత ఊరు రాంచీలో గడుపుతున్నాడు. చిన్ననాటిమిత్రులందరితోను సరదాగా తిరుగుతున్నాడు. ఈసందర్భంగా ధోనీ ఫన్నీ చేష్టల్లోఒకటి విడియోగా వైరల్ అవుతోంది. ధోని తన స్నేహితుడి తోకలిసి కారులో వెళుతున్నాడు. ఆయన మిత్రుడు కారునడుపుతుండగాధోనీ పక్కనే ఉన్నాడు. మార్గమధ్యంలో దారితెలీకపోవడంతో ఆదారిలో వెళుతున్న ఓబైకర్‌ను రాంచీకి ఎటువెళ్లాలి అంటూ అడిగాడు. ఒక్కసారిగాధోనీ అలా రోడ్డుపై కారులోప్రత్యక్షం కావడం, తనని అడ్రస్ అడగడంతో ఆ అభిమాని సంబరపడిపోయాడు. అలా ముందుకెఉవెళితే నాలుగురోడ్ల సర్కిల్ వస్తుంది. దాన్ని దాటిముందుకెళితే రాంచీ వస్తుందని అభిమాని చెప్పాడు. అది విగ్రహం ఉన్న సర్కిలేనా అంటూ ధోనీ మరోసారి ధృవీకరించుకున్నాడు. తర్వాత తన ఫ్యాన్స్‌తో ధోనీ సెల్ఫీ దిగి ముందుకుపోయాడు. ఈ విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. ధోనీ సింప్లిసిటీకి ఆ అభిమాని ఫిదా అయిపోయాడు. కారులో కూర్చుని ఉన్న ధోనీతో అదే స్టైల్‌లో సెల్ఫీదిగి షేక్‌హ్యాండ్ ఇచ్చాడు.

## రాహుల్ వస్తే సంజూపై వేటు తప్పదు!

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా ఏడాదిచివరిలో జరిగే వన్డేప్రపంచకప్‌కోసం పటిష్టమైన జట్టే లక్ష్యంగా టీమిండియా కసరత్తులుచేస్తోంది. అవకాశాలు అందిపుచ్చుకుంటున్న యువ ఆటగాళ్ల ముందుకువెళ్లాలంటే మెరుగైన ప్రదర్శన కావాలి. గాయాలబారినపడిజట్టుకు దూరమైన ఆటగాళ్ల తిరిగివస్తే ఏమిటన్న అంశంపై మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్‌చోప్రా స్పందించాడు.



కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్‌లు గాయాలకారణంగా గతకొంతకాలంగా ఆటకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే కెఎల్‌రాహుల్ ఫిట్‌నెస్ సాధించి జట్టులోకి వస్తే సంజూశాంసన్‌పై వేటు పడుతుందని చోప్రా అన్నాడు. ఈ ఐపిఎల్‌సీజన్‌లో లఖ్‌నవూ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన కెఎల్‌రాహుల్ ఓమ్యాచ్‌లో గాయపడి ఆటకు దూరం అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కోలుకుంటున్నాడు. కెఎల్‌రాహుల్ అందుబాటులోకి వస్తే సంజూశాంసన్‌ను ప్రపంచజట్టులో చూడలేమని, అలాగే ఆసియాకప్‌లోనూ ఆతడు కనిపిస్తాడని అనుకోనని చోప్రా తన యూట్యూబ్‌ఛానెల్‌లో పేర్కొన్నాడు. అయితే జట్టులో చోటు సుస్థిరం చేసుకునేందుకు సంజూకు చాలా సమయంఉందనిఅన్నాడు. 28 ఏళ్ల వయసని వచ్చే ఏడాదిజరిగే వెస్టిండీస్ వేదికగాజరిగే టి20 ప్రపంచకప్‌లో చోటు దక్కేఛాన్స్ ఉందన్నాడు.



## బ్యాటింగ్ కోచ్‌కు బర్త్‌డే వేడుక చేసిన రిషబ్‌పంత్!

**బెంగళూరు:** టీమిండియా స్టార్ వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ జాతీయ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న సంగతి తెలిసిందే. ఉత్తరాఖండ్‌లో జరిగిన ఘోరరోడ్డుప్రమాదంలో తీవ్రంగా ఆయపడిన పంత్ ఇపుడిపుడే కోలుకుంటున్నాడు. ఫిట్‌నెస్‌పై దృష్టిసారించి జిమ్‌లో కసరత్తులుచేస్తున్నాడు. నెట్స్ లో బ్యాటింగ్‌చేయడంప్రారంభించాడు. ఈక్రమంలో రిషబ్‌పంత్ తన ఇన్‌స్టాలో షేర్‌చేసిన విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది,ఎన్సీఎ బ్యాటింగ్‌కోచ్ సితాంశు కోటక్‌పుట్టినరోజును పురసప్కరించుకుని ఆతడితో కేక్ కట్‌చేయించాడు. ఎన్సీఏ చీఫ్ వివిఎస్ లక్ష్మణ్ సమక్షంలో సితాంశు బర్త్‌డే సెలబ్రేట్‌చేసాడు. కొంచెం బ్లర్‌గా ఉంది కానీ పుట్టినరోజు శుభాకాంక్షలు మచ్చా. గత కొన్నినెలలుగా నన్ను జాగ్రత్తగా చూసుకున్నందుకు ధన్యవాదాలు అని ఉద్వేగంగా పోస్టుపెట్టాడు. ప్రమాదంలోప్రాణాలతో బయటపడిన పంత్ సుదీర్ఘకాలంగా ఎన్సీయేలో శిక్షణ పొందుతున్నాడు. ఇప్పటికే ఐపిఎల్‌తోపాటు డబ్ల్యుటిసి ఫైనల్ 2023 వంటి మెగా మ్యాచ్‌మిస్ అయిన రిషబ్‌పంత్ వన్డే వరల్డ్‌కప్‌నాటికి అయినా అందుబాటులోకి వస్తే బాగుంటుందని అభిమానులు చెపుతున్నారు.

## ఆసియా టోర్నీ కామెంటేటర్ల ప్యానెల్‌లో గౌతమ్ గంభీర్



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ టోర్నీకోసం వ్యాఖ్యాతల ప్యానల్‌ను బిసిసిఐ ప్రకటించింది. టోర్నీ కామెంటరీ ప్యానెల్‌లో ఢిల్లీఎంపి గౌతమ్ గంభీర్‌పేరుకూడా ఉంది. కామెంటరీ ప్యానెల్‌లో ఐదుగురు భారతీయులు, నలుగురు పాకిస్థాన్ మాజీలున్నారు. ఈనెల 31వ తేదీనుంచి ఆసియాకప్ మొదలవుతున్న సంగతి తెలిసిందే. ఈటోర్నీలో నాలుగు మ్యాచ్‌లో పాకిస్థాన్‌లోను, మిగిలిన మ్యాచ్‌లన్నీ శ్రీలంక వేదికగా జరుగుతున్నాయి. భారత్‌నుంచి రవిశాస్త్రి, గౌతమ్ గంభీర్, సంజయ్‌మంజ్రేకర్, ఇర్ఫాన్‌పఠాన్, దీప్‌దాస్‌గుప్తాలున్నారు. పాకిస్థాన్‌నుంచి వసీం అక్రమ్, వకార్ యూనిస్, రమీజ్‌రజా, బాజిద్‌ఖాన్‌లున్నారు. బంగ్లాదేశ్‌నుంచి అథర్ ఆలీఖాన్, శ్రీలంకనుంచి రస్సెల్ ఆర్నాల్డ్ కామెంటరీ ప్యానెల్‌లోకి ఎంటర్ అయ్యారు. ఆఫ్ఘనిస్తాన్, నేపాల్‌లనుంచి ఎవరూ ఈ ప్యానెల్‌లో చోటు సంపాదించలేదు. న్యూజిలాండ్ మాజీ దిగ్గజం స్కాట్ స్టైరిస్‌కు ఈప్యానెల్‌లోచోటు దక్కింది. ఆతడొక్కడే ఈప్యానెల్‌లో న్యూట్రల్ వాయిస్ అని చెప్పాలి. ఈ కామెంటరీ ప్యానెల్ అంతా గత ఏడాది ఆసియాకప్ కామెంటరీ ప్యానెల్‌లో ఉన్న సభ్యులే. పాక్‌నుంచి రమీజ్‌రజానే కొత్తగా వచ్చాడు. ఇప్పటివరకూ ఆతడు పిసిబి ఛైర్మన్‌గా ఉన్నారు. వెటరన్ వికెట్‌కీపర్ దినేశ్‌కార్తీక్ కూడా కామెంటేటర్‌గా కొనసాగాడు. సీనియర్ కామెంటేటర్ ఆకాష్ చోప్రాకు కూడా ఆసియాకప్ ప్యానెల్‌లో చోటు దక్కలేదు.

# వాణిజ్యం

## ఐటి రంగంలో ఎల్‌ఐసి పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** దేశంలో అతిపెద్ద సంస్థాగత పెట్టుబడిదారుగా ఉన్న ఎల్‌ఐసి జూన్ త్రైమాసికంలో వేల కోట్ల రూపాయలను ఐటి రంగంలో పెట్టుబడులు పెట్టినట్లు వెల్లడైంది. విశ్లేషకులు జాగ్రత్తగా మారినప్పటికీ, తన దూకుడును ఏమాత్రం తగ్గించకుండా పెట్టుబడులు కొనసాగించింది. చాలా మంది కొనేందుకు డేర్ చేయని రంగాల షేర్లలో కొత్త పెట్టుబడులను పెట్టింది. ఈ క్రమంలో దేశంలోని కొన్ని అతిపెద్ద టెక్ కంపెనీల్లోకి రూ.8వేల కోట్లను పెట్టుబడులు పంజ్ చేసి ఐటి రంగంపై విశ్వాసాన్ని ప్రదర్శించింది. ప్రైమ్ డేటాబేస్ నివేదిక ప్రకారం ఇన్ఫోసిస్‌లో రూ.3,636 కోట్లు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో రూ.1,973 కోట్లు, టెక్ మహీంద్రాలో రూ.1,468 కోట్లు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌లో రూ.979 కోట్ల విలువైన షేర్లను ఎల్‌ఐసి కొనుగోలు చేసింది. వడ్డీరేట్ల పెరుగుదలతో పాటు ఇతర ఆర్థిక అస్థిరతలు అమెరికా, యూరప్ మార్కెట్లను ముట్టడించగా భారత ఐటి పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకున్న విషయం



విదితమే. అలా ఆదాయాలు, లాభాలు తగ్గుతున్న రంగంపై ఇన్సూరెన్స్ దిగ్గజం బెట్‌చేసింది. ఎల్‌ఐసి సాహసోపేతమైన పెట్టుబడినిర్ణయాలపై వెల్త్ మిల్స్ సెక్యూరిటీస్ నుంచి క్రాంతి బథిని వ్యాఖ్యానిస్తూ, ఎల్‌ఐసి తన దీర్ఘకాలిక పెట్టుబడి మంత్రంతో ముందుకు సాగుతోందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సవాళ్లు ఉన్నప్పటికీ ఆకర్షణీయమైన విలువల వద్ద పెట్టుబడి అవకాశాలను చూస్తోందని తెలిపారు. తాజా జూన్ త్రైమాసికంలో పెట్టుబడి ఆదాయం భారీగా ఉండడం కూడా దీనినే సూచిస్తోంది. జూన్ త్రైమాసికంలో తన పోర్ట్‌ఫోలియోలో అత్యధిక భాగాన్ని ఏర్పాటు చేసిన ఆర్థిక సేవల సంస్థల్లో ఎల్‌ఐసి రూ.2.88 లక్షల కోట్ల విలువైన షేర్లను కలిగి ఉంది. రూ.1.29లక్షలకోట్ల పెట్టుబడులతో ఎఫ్‌ఎంసిజి కంపెనీలు ఆతర్వాత స్థానాల్లోఉన్నాయి. ఐటికంపెనీల్లో రూ.14,671 కోట్ల పెట్టుబడులు పెట్టాయి.

## రూ.13వేల కోట్లు దాటుతున్న పిఎల్‌ఐ పథకం


**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ఉత్పత్తి అనుసంధానం ప్రోత్సాహక (పిఎల్‌ఐ) పథకం కింద ప్రయోజనాలు పొందేందుకు అర్హులైన సంస్థలకు ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.13వేల కోట్లను ప్రభుత్వం అందచేయవచ్చని అంచనా. అంతే కాకుండా ఇంకా పుంజుకోవాల్సిన రంగాల కోసం ఈ పథకాన్ని సర్దుబాటు చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం (డిపిఐఐటి) కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ అన్నారు. ఈ యేడాది నుంచి పిఎల్‌ఐ పథకం ద్వారా ప్రయోజనాలు గణనీయంగా పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2021లో టెలీకమ్యూనికేషన్స్, వైట్‌గూడ్స్, టెక్స్‌టైల్స్, మెడికల్ డివైజ్ తయారీ, ఆటో, స్పెషాలిటీ స్టీల్, ఫుడ్ ప్రొడక్ట్స్, హై-ఎఫిషియెన్సీ సోలార్ పివి మాడ్యూల్స్, అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ బ్యాటరీ, డ్రోన్లు, ఫార్మా వంటి 14 రంగాలకు పిఎల్‌ఐ పథకాన్ని ప్రకటించారు. ఈ రంగాలకు ప్రాథమికంగా రూ.1.97 లక్షల కోట్లు కేటాయించగా, వాటిలో 733 దరఖాస్తులను ఆమోదించడం జరిగింది. ఇప్పటికే రూ.78 వేల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయని రాజేష్ కుమాఇర్ తెలిపారు. దాదాపు 4 లక్షల మందికి ఉపాధి లభించింది. ముఖ్యంగా మొబైల్ రంగం




కారణంగా ఎగుమతులు ఊపందుకున్నాయి. 2022-23 నాటికి ఎగుమతులు రూ.2.65 లక్షల కోట్లకు పెరిగేందుకు ఈ రంగం కారణమైందని కూడా ఆయన పేర్కొన్నారు. పర్యావరణ అనుమతుల్లో జాప్యం, చైనా నుంచి నిపుణుల సాయం పొందేందుకు వీసా మంజూరులో సమస్యలను భాగస్వాములు ప్రస్తావించారని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆటబొమ్మలు, ఇతర రంగాలకు పిఎల్‌ఐ అభ్యర్థనలు అంతర్గత మంత్రిత్వ శాఖల పరిశీలనలో ఉన్నట్లు సింగ్ పేర్కొన్నారు. ఇటీవలే ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్లు, కంప్యూటర్ల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు అమలుచేయగా, తర్వాత అక్టోబర్ 31 వరకు వాయిదా వేయడం విదితమే. దీనిపై సింగ్ మాట్లాడుతూ, ఇది స్వేచ్ఛాయుత లైసెన్సింగ్ విధానమని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. దీని పట్ల పెద్దగా ఆందోళన అవసరం లేదన్నారు.

## ఉల్లి ధరల నియంత్రణకు కేంద్రం చర్యలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ఇటీవల దేశవ్యాప్తంగా టమాటా ధరలు భగ్గుమన్న విషయం విదితమే. ఈ వారంలోనే కొంత తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో దేశీయ వంటగదిలో విరివిగా వాడే మరో ఆహార పదార్థం ఉల్లి ధరలు పెరగకుండా కేంద్రం చ్యలు తీసుకుంటోంది. ఉల్లిధరల నియంత్రణలో భాగంగా బఫర్ స్టాక్‌ను మార్కెట్లోకి విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కోసం ఇప్పటికే 3 లక్షల మెట్రిక్ టన్నుల ఉల్లిని బఫర్ స్టాక్‌గా భద్రపరిచింది. గత ఆర్థిక సంవత్సరం 2.51 లక్షల టన్నుల ఉల్లి కంటే ఇది ఎక్కువ. సాధారణంగా ప్రతి యేడాది సరఫరా తగ్గి, ధరలు పెరిగినప్పుడు బఫర్ స్టాక్‌ను విడుదల చేయడం సహజం. ఈ క్రమంలోనే దేశంలోని పలు రాష్ట్రాలకు ఉల్లి నిల్వలను పంపిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత నెల కంటే ధరలు పెరిగిన ప్రాంతాలకు సరఫరా చేయడమే కాకుండా ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఉల్లి అమ్మకాలకు సరఫరా జరుగుతుందని ఆహార మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అలాగే రాష్ట్రాలు ప్రజా పంపిణీ చేయాలనుకుంటే తక్కువ ధరకు సరఫరా చేయనున్నట్లు పేర్కొంది. వినియోగదారులకు అనువైన ధరలకు ఉల్లిపాయలను అందుబాటులో ఉంచాలనే లక్ష్యానికి అనుగుణంగా క్రమంగా పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని ఆహార మంత్రిత్వ శాఖ పేర్కొంది. దేశంలో ఉన్న రాష్ట్రాలు ప్రజా పంపిణీ కోసం అడిగితే, తగ్గింపు ధరతో ఉల్లిపాయలను సరఫరా చేస్తామని కూడా స్పష్టంచేసింది. గతంలో ఉల్లి ధరలు అనూహ్యంగా పెరిగిన నేపథ్యంలో కేంద్రం బఫర్ యేటా స్టాక్ సేకరణను పెంచుకుంటోంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో లక్ష మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ మాత్రమే ఉండగా, ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఉల్లిపాయల బఫర్ స్టాక్ మూడు లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని పేర్కొంది. ఏప్రిల్-జూన్ మధ్యకాలంలో పండించిన రబీ ఉల్లి ఉత్పత్తి మార్కెట్లో 65శాతం వాటా ఉంటుందని స్పష్టం చేసింది. దాంతో మళ్లీ ఖరీఫ్ సీజన్‌లో పండించే ఉల్లి అందుబాటులోకి వచ్చే వరకు వినియోగదారుల వీటి అవసరాలు తీరుతాయని పేర్కొంది.




## వచ్చే యేడాది చివరికి చాట్‌జిపిటి దివాలా: సర్వే నివేదిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్ కంపెనీలు ఏఐ సాంకేతికతపై దృష్టి పెడుతున్నాయి. భవిష్యత్తు మొత్తం కూడా కృత్రిమ మేధస్సు ఆధారంగా నడిచే అవకాశాలు ఉన్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే తాజాగా ఏఐ ఆధారంగా పనిచేసే ఓపెన్‌ఏఐ చాట్‌జిపిటి యాప్ గురించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం ఈ యాప్ పట్ల ప్రజలు ఎక్కువగా ఆసక్తిచూపించడం లేదని ఒక నివేదిక పేర్కొంది. ఒక నివేదిక ప్రకారం చాట్‌జిపిటి ప్రారంభమైన మొదట్లో భారీగా ఆదరణ లభించగా, ఇటీవల కాలంలో భారీ క్షీణతను ఎదుర్కొంటుంది. ఈ నివేదిక ప్రకారం, చాట్‌జిపిటిని నవంబరు 2022లో ప్రారంభించినప్పుడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యాప్‌గా అవతరించింది. కానీ ప్రస్తుతం భారీగా క్షీణిస్తుంది. మేనెలతో పోలిస్తే జూన్,జులై నెలల్లో చాట్‌జిపిటి వెబ్‌సైట్ యూజర్ క్షీణతను చూపిందని నివేదిక పేర్కొంది. జులైనెలలో 9.6శాతం క్షీణత, జూన్‌లో 9.7శాతం క్షీణత నమోదైంది. జూన్‌లోని 1.7 బిలియన్ వినియోగదారులతో పోలిస్తే జులైలో 1.5 బిలియన్ వినియోగదారులతో క్షీణతను ఎదుర్కొంది. 2024 చివరి నాటికి కంపెనీ దివాలా తీయవచ్చని పేర్కొంది.




## విన్సిస్ ఐటి సర్వీసెస్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, ఆగస్టు 12:** చిన్న కంపెనీల ఐపిఒలు స్టాక్ మార్కెట్‌లో సంచలనాలు సృష్టిస్తున్నాయి. భారీ లాభాలతో వీటి షేర్లు లిస్టింగ్ అవుతున్నాయి. అలాంటి కంపెనీయే విన్సిస్ ఐటి సర్వీసెస్ కూడా అని నిరూపించుకుంది. మార్కెట్లో లిస్ట్ అయిన విన్సిస్ ఇష్యూ ధర కంటే 62 శాతం ప్రీమియం ధరను పొందింది. లిస్టింగ్ తర్వాత ఐటి కంపెనీ షేర్లు ఏకంగా 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరి ఇన్వెస్టర్లకు లాభాల పంట పండించింది. ఐపిఒ కోసం స్టాక్ ప్రైస్ బ్యాండ్ రూ.121-128గా కంపెనీ నిర్ణయించింది. అయితే కంపెనీ షేర్లను సబ్‌స్క్రైబర్లకు రూ.128 రేటును ఎలాట్ చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ సూపర్ ప్రీమియం ధర రూ.207.25 వద్ద మార్కెట్లో లిస్ట్ అయ్యాయి విన్సిస్ ఐటి సర్వీసెస్ షేర్లు. అంటే ఐపిఒ పెట్టుబడిదారులకు ఒక్కో షేరుపై రూ.79.2 ఆదాయం వచ్చింది. అంటే పెట్టుబడిపై 62శాతం రాబడి. అయితే ప్రస్తుతం కంపెనీ షేర్లు రూ.217.60 వద్ద 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. ఐపిఒ ఇష్యూ సమయంలో కంపెనీ షేర్లు 89 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఆగస్టు 1న ప్రారంభమైన ఐపిఒ ఆగస్టు 4న ముగిసింది. ఇదే సమయంలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 111.56 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కోటా 36.95 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 105.75 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ ఒక్కో లాట్ కింద 1000 షేర్లను విక్రయించింది.




## ఖాతాదారులకు బ్యాంకు ఛార్జీల మోత..

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ప్రస్తుతం భారత బ్యాంకింగ్ రంగం మంచి జోరు మీద ఉంది. జూన్‌తో ముగిసిన త్రైమాసికానికిగాను దాదాపు బ్యాంకులన్నీ పాజిటివ్ రిజల్ట్స్ పోస్ట్ చేశాయి. అయితే ఇందులో కొంత భాగం ఖాతాదారుల ముక్కుపిండి వసూలు చేసింది కావడం విశేషం. వివిధ రకాల ఛార్జీలు వినియోగ దారులపై బాది భారీ మొత్తాన్ని బ్యాంకులు వెనకేసుకున్నట్లు తెలుస్తోంది. దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులతోపాటు ప్రైవేట్ రంగానికి చెందిన హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐబ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐడిబిఐలు ఈ ఛార్జీల ద్వారా పెద్ద మొత్తంలో లబ్ధి పొందినట్లు సాక్షాత్తు కేంద్ర ఆర్థికశాఖే ప్రకటించింది. 2018 నుంచి 35వేల కోట్లకుపైగా వినియోగదారుల నుంచి ఛార్జీల రూపంలో వసూలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఖాతాలో మినిమం బ్యాలన్స్ మెయింటెన్ చేయనందుకు, పరిమితికి మించి ఎటిఎం ద్వారా లావాదేవీలు జరిపినందుకు, ఎస్ఎంఎస్ సేవలు అందించినందుకుగాను ఈ మొత్తాన్ని వసూలు చేసినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగత్ కరద్ వివరించారు. కనీసనిల్వ కేటగిరీ నుంచి 21వేల కోట్లు, ఎటిఎం ఛార్జీల కింద 8వేల కోట్లు, ఎస్ఎంఎస్ సేవల ద్వారా 6వేల కోట్లకుపైగా సేకరించినట్లు రాతపూర్వకంగా తెలియచేశారు. ప్రధాన మంత్రి జన్ ధన్ ఖాతాలు మినహా అన్ని రకాల సేవింగ్స్ అకౌంట్స్‌లో మినిమం బ్యాలన్స్ ఉంచాల్సి ఉంటుంది. నెలకు 5 ఎటిఎం లావాదేవీలను ఆయా బ్యాంకులు ఉచితంగా అందిస్తున్నాయి. పరిమితికి మించి డ్రా చేస్తే ట్రాన్సాక్షన్‌కు రూ.21 చొప్పున సమర్పించుకోవాల్సి వస్తుంది. ఇక బ్యాంకు ఖాతా ద్వారా జరిగే ప్రతి లావాదేవీలను ఎప్పటికప్పుడు కస్టమర్స్ మెసేజ్ రూపంలో పొందడం కోసం బ్యాంకులు ఎస్ఎంఎస్ ఛార్జీలను విధిస్తున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.